


డిసెంబర్, 2013

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 5 సంచిక: 11 పేజీలు: 68 వెల: రూ. 20/-

## మనిషికి మానవ హక్కుల కల్పనే సాధికారికతకు మార్గం



మానవ హక్కులు మనిషి మనుగడకు సోపానం

మహిళలకు స్వేచ్ఛా వీచికలు యువత భవితకు భరోసా

శ్రామికులకు సాధికారికత ప్రజాస్వామ్యానికి దీపిక

పిల్లల హక్కులు

మరణశిక్షలు

వికలాంగుల హక్కులు

విద్య

పరిశుభ్రవాతావరణం

ఆహారం

ఆరోగ్యం

గృహం

వలసవాదులు హక్కులు

దేశవాసుల హక్కులు

అంతర్జాతీయ న్యాయం

శాంతి - ఘర్షణ ప్రతిపాదనలు

మహిళల హక్కులు

కార్మికుల హక్కులు



ది. 21-11-2013 న గుంటూరు జిల్లా పిరంగి పురం మండలంలో రచ్చబండ-3 కార్యక్రమంలో
పాల్గొని ప్రసంగిస్తున్న గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రి శ్రీ డి. మాణిక్యవరప్రసాద్



ఎ.పి.ఆర్.ఐ.జి.పి ప్రాజెక్టుపై భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు ది. 23-11-2013 తేదిన అపార్డ్‌లో ప్రారంభమైన
శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని ఐ.ఏ.ఎస్.




నూతనంగా ఎంపికైన ఆర్.డబ్ల్యు.ఎస్ & ఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు ది. 21-11-2013 తేదిన అపార్డ్‌లో
ప్రారంభమైన 2వ బ్యాచ్ ఇండక్షన్ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా॥ సి. నాగరాజు

ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 5 సంచిక: 11

డిసెంబర్, 2013

ఎడిటర్
**జి.డి. ప్రియదర్శిని** ఐ.ఏ.ఎస్.
డైరెక్టర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**డా॥ సి. నాగరాజు**
**హెచ్. కూర్మారావు**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

AMR-APARD Estd. 1984

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ........ 2
గుంటూరు జిల్లా తాడికొండలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి ........ 3
ప్రభుత్వ పథకాలు - బిఎన్‌విల ప్రాముఖ్యత ........ 4
సామాజిక బాధ్యతతో గ్రామాలలో త్రాగు నీరు పారిశుద్ధ్యపు పనులను పూర్తి చేయాలి ........ 5
ప్రపంచ బ్యాంక్ తరపున పేదరిక నిర్మూలనపై అధ్యయన బృందం అపార్డు సందర్శన ........ 6
రెవిన్యూ అధికారులకు శిక్షణ ........ 6
భారతీయ మహిళా బ్యాంకు ప్రారంభం ........ 7
భారతదేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థల పనితీరు ........ 8
పాలనలో పాటించవలసిన నైతిక విలువలు - విశ్లేషణ ........ 10
వినియోగదారుడా మేలుకో ........ 12
గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై కమీషనర్ పంచాయితీ రాజ్ ఆదేశాలు ........ 15
దేవునిఎర్రవల్లి పంచాయితీలో - బిఎన్‌విల కార్యక్రమాలు ........ 16
సర్పంచ్‌తో ములాఖత్ (ఇంటర్వ్యూ) ........ 16
గ్రామ పంచాయతీలు - పది ప్రశ్నలు ........ 17
ఆంధ్రులపాలిట అన్నదాత - సర్ ఆర్థర్ కాటన్ ........ 19
నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం - మదర్ థెరిసా ........ 20
ప్రతి పంచాయతీ నాలుగు గ్రామ సభలు నిర్వహించాలి ........ 22
స్థానిక ప్రభుత్వం (లేదా) పంచాయితీ అనే పదాన్ని వాడడం సముచితం ........ 22
అడుసు ........ 23
ఉత్తర క్షేత్రం ........ 24
నూతనముగా ఎన్నిక కాబడిన సర్పంచ్‌లకు గ్రామ పంచాయితీ పరిపాలనపై అవగాహన సదస్సు ........ 25
రాజమండ్రితో అల్లూరికి గాఢానుబంధం ........ 27
మహిళల జాతీయ కమీషన్ కార్యకలాపాలు ........ 29
ప్రగతి ఫలాలను అందిస్తున్న ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. ........ 30
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ........ 32
కంప్యూటరీకరణ - పంచాయతీరాజ్ సంస్థలు - ఇ-పంచాయితీ మిషన్ మోడ్ ప్రాజెక్ట్ ...... 34
పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం ........ 38
'ఉపాధిహామీ' ద్వారా పేదల ఆర్థిక స్థితి మెరుగు ........ 39
స్థానిక పాలనలో ప్రజల భాగస్వామ్యంను పెంచాలి ........ 40
మూలాలు క్షీణిస్తున్న 'రాయలసీమ' ఫ్యాక్షనిజం ........ 41
వేద శాస్త్రాల సాక్షిగా జన్మించిన క్రీస్తు ........ 43
పంచాయితీలు - గ్రామాభివృద్ధి ........ 46
అన్నమయ్య కవిత్వంలో సమాజ శ్రేయస్సు ........ 47
డా॥ బి.ఆర్. అంబేడ్కర్ ఆలోచనలు ........ 49
గర్భస్రావం జరగడానికి కారణాలు ఏమిటి? ........ 50
టమాటాలో పోషక లోపాలు - సవరణ ........ 52
బంజరు భూముల్లో సామాజిక అడవుల ప్రాధాన్యత ........ 54
విశ్వ మానవ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాల కృషి ........ 56
ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధిలో పాల్గొనాలని పిలుపు ........ 57
పంట పండింది - ధర దక్కింది ........ 58
గిరిజనం యువజనం నవపథం ........ 59
ఇదిగో..... శ్రమసమాజం ........ 62

సంపాదకీయం...

# మనిషికి మానవ హక్కుల కల్పనే సాధికారికతకు మార్గం

ప్రతి మనిషికి జీవించే హక్కు ప్రధానం. ఆ ఆశ నుండి మనిషికి విముక్తి నిచ్చేవి హక్కులు. అందుకే మన రాజ్యాంగం ప్రతి పౌరునికి కొన్ని ప్రాథమిక హక్కులను కల్పించింది. వాటిని అమలు చేసి ప్రతి పౌరునికి అందేలా చూడడానికి రాజ్యం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తుంది. మన రాజ్యాంగంలో (తయారీ 1947-1949)లో జీవించే హక్కుతో పాటు బ్రతుకుతెరువుకు కావలసిన అన్ని హక్కులను కల్పించడానికి కృషి జరిగే కాలంలోనే 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి విశ్వమానవ హక్కుల ప్రకటన వెలువడింది. ఈ మానవ హక్కుల ప్రకటన ఆధారంగా సోషలిస్టు దేశాలు, తృతీయ ప్రపంచదేశాలు తమరాజకీయ పౌర హక్కులను విస్తృత పరచుకున్నాయి. వాటిలో ఆర్థిక సాంఘిక, సాంస్కృతిక హక్కులు, అభివృద్ధికి సంబంధించిన హక్కులైన శాంతి, సమాధానం, మరింత ఆర్థిక సాంఘిక సక్రమ స్థితిని మరియు నిలకడ స్థితిని కల్పించే అంశాలను చేర్చడం జరిగింది. అదే విధంగా పేద, బడుగు వర్గాలకు సంబంధించిన అంశాలను - రాజకీయ స్వయం నిర్ణయాధికారం (Political Self - Determination) సామాజిక, ఆర్థిక అభివృద్ధిపై నియంత్రణ (Control over socio - economic development) అంశాలపై విశ్వవ్యాప్తంగా మానవాళి బ్రతుకు భద్రతకు అంకురార్పణ జరిగింది. గ్లోబల్ స్థాయిలో మానవాళి సముదాయానికి విశ్వవ్యాప్తంగా కొన్ని ప్రామాణికాలు నిర్ణయించడం జరిగింది. దీంతో మానవమాన్యతకు సముచిత స్థానాన్నివ్వడం జరిగిందని ప్రముఖ ఆంత్రపాలజీ నిపుణులు ఎల్లెన్ మెస్సర్ అన్నారు.

తొలుత ఈ విశ్వమానవ హక్కుల ప్రకటనకు ఎన్నో ఆటంకాలు కలిగినా ఈ ప్రకటన చాలా దేశాలకు స్ఫూర్తినిచ్చింది. క్రమంగా మానవ హక్కుల విస్తరణ అన్ని దేశాలలో జరిగింది. మానవ హక్కుల పరిధి విస్తృతమైంది. మరికొన్ని అంశాలు వచ్చి హక్కులలో చేర్చబడ్డవి. విశ్వమానవ హక్కుల పరిధి చాలా పెరిగింది.

ముఖ్యంగా హక్కులు అంటే ఏమిటి? మానవుల హక్కులకు భంగం ఎట్లా జరుగుతుంది. అసలు హక్కులను నిరోధించే అంశాలు ఏవి, అనే వాటిని గుర్తించి మానవుని సముచిత జీవనస్థాయిని పెంచేందుకు ప్రపంచవ్యాప్తంగా కృషి జరిగింది. అందుకు పలువురు రచయితలు, కళాకారులు, సంస్థలు, దేశాలు ఎంతగానో కృషిసల్పాయి. ఈ హక్కుల నుండే లౌకిక భావాలు మనుషుల ఆకాంక్షలు, విశ్వవ్యాప్తమయినాయి. అందుకు తగిన న్యాయ పరమైన రక్షణలను కూడ మానవ హక్కులకు కల్పించబడ్డాయి.

అదే రీతిలో మన రాజ్యాంగంలో విశ్వమానవ హక్కులను ఆధారం చేసుకొని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు పొందుపరచబడ్డవి. భారతదేశంలో ప్రతి పౌరునికి సమన్యాయం: సాంఘిక, ఆర్థిక, రాజకీయపరంగాను, స్వేచ్ఛగా ఆలోచించెందుకు, నమ్మకం, విశ్వాసం, పెంపొందేందుకు వీలు కల్పించబడింది. సమానత్వ హక్కు క్రింద హోదా అవకాశాలు, సౌభ్రాతృత్వం, గౌరవం, ఐక్యతగా ఉండేందుకు మనిషికి హక్కులు కల్పించబడ్డాయి.

ఈ హక్కులను పరిరక్షించుకొనేందుకు 1955 & 2000 లో పౌర హక్కుల చట్టాన్ని తేవడం జరిగింది. 1976లో దానికి కొన్ని మార్పులు చేయడం జరిగింది. 1993లో మానవ హక్కుల పరిరక్షణకు జాతీయ మానవహక్కుల కమీషన్, సమాచార హక్కు పరిరక్షణకు 2000 లో సమాచార కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. వాటితో పౌరులహక్కులు పరిరక్షించేందుకు వీలుకలిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పౌరుల హక్కులు కాపాడేందుకు రాష్ట్ర మానవ హక్కుల కమీషన్, రాష్ట్ర సమాచార హక్కుల కమీషన్స్ ఏర్పాటుతో ప్రజల సాధికారికతకు కృషి విస్తృతమయింది.

(జి.డి. ప్రియదర్శిని)



# గుంటూరు జిల్లా తాడికొండలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి

రూ. 49.7 కోట్లరూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పథకాల పనులను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ డి. మాణిక్య వరప్రసాద్ గుంటూరు జిల్లా తాడికొండలో ది. 24.11.2013 న ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులలో భాగంగా కొండవీటి వాగు క్రింద పంట పొలాలు ముంపుకు గురి



కాకుండా, రైతులకు మేలు చేసే వాగు పనులకు శంకుస్థాపన చేశారు. వర్షాలు కురిసినపుడల్లా పంట పొలాలు ముంపునకు గురి కాకుండ ఈ ఆధునీకరణ పనుల వలన వీలు పడుతుందని,

రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఈ ఆధునికీ కరణ పనులకు ముఖ్యమంత్రి అనుమతితో 49.7 కోట్లను విడుదల చేయడం జరిగిందని మంత్రి మాణిక్య వరప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులకు సాంకేతిక సమస్యలు ఎదురవడంతో పనులు ముందుకు సాగలేదని, ప్రాజెక్టు పనుల ఆలస్యం కాకూడదనే మొదటి ప్యాకేజిలో నాలుగువంతెనలు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసామని మంత్రి వివరించారు. రైతులు నిర్మాణపు పనులకు సహకరిస్తే ఏడాదిలోగా ఈ కొండవీటి వాగు ప్రాజెక్టులు పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు.

అదేవిధంగా తాడికొండలో రూ. 13 కోట్లతో సంక్షేమ వసతి గృహంతో పాటు ఉపాధ్యాయ శిక్షణా సంస్థను కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటు సభ్యులు శ్రీ రాయపాటి సాంబశివరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలు - బిఎన్‌విల ప్రాముఖ్యత

**- శ్రీమతి జి.డి. ప్రియదర్శిని, అపార్డ్ డైరెక్టర్**

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాలలో ఎదుగుదలకీ రాష్ట్ర ప్రభుత్వం - ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పథకాలను ఆయా జిల్లాల్లో అమలు చేయబడుతున్నాయి. వాటిపై ఒక సర్వేని నిర్వహించడానికి సెర్ప్ - అపార్డ్ - ప్రపంచ బ్యాంకు కలసి భారత్ నిర్మాణ్ వాలంటీర్లు గ్రామాల అభివృద్ధిపై సేకరించ వలసిన అంశాలపై రెండు రోజుల శిక్షణను ఎ.ఎం.ఆర్ - అపార్డ్‌లో అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రయదర్శిని ఐఎఎస్ ప్రారంభించారు.**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "మన గ్రామాలలో ప్రభుత్వం విద్యాభివృద్ధి, నిరక్షరాస్యత నిర్మూలన, మహిళ, శిశుసంక్షేమం కోసం ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం స్వయం గాను, కేంద్ర ప్రభుత్వం నిధులను ఖర్చు చేయడం జరుగుతుంది. అవి ఎలాంటి ఫలితాలను ఇస్తున్నాయని సర్వే ద్వారా వాస్తవాలను సేకరించాలి" అని సూచించారు.

బి.ఎన్.విలు తమ గ్రామాలలో అభివృద్ధి వాస్తవాలను అందించడం ద్వారా వాటిని విశ్లేషించి మరికొన్ని కార్యక్రమాలను చేపట్టి అమలు చేసే అవకాశం ఉంటుందని జి.డి. ప్రియదర్శిని అన్నారు. అందుకు ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలను గూర్చి వాస్తవాలను ఐక్యరాజ్య సమితి మిలీనియం గోల్స్ క్రింద - ఆకలి - పేదరిక నిర్మూలనకు తీసుకొనే చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఇందులో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరిస్తే వాటిని ప్రపంచ బ్యాంకు వారు విశ్లేషిస్తారు. మరిన్ని చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఉంటుందని ప్రియదర్శిని చెప్పారు.

వాస్తవాల సేకరణ చాలా సున్నితమైన చర్య, వారి భావనలకు భంగం కలుగకుండా వివరాలు సేకరించాలని జి.డి. ప్రియదర్శిని సూచించారు.

శ్రీకాకుళం, నిజమాబాద్, ప్రకాశం, అదిలాబాద్, కర్నూలు జిల్లాల నుండి వచ్చిన బిఎన్‌విలు రెండు రోజలు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టును సెర్ప్ సహకారంతో అమలు చేస్తున్నారు. ఆ సెర్ప్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ, అభివృద్ధి పనులైన గ్రామీణ రోడ్లు నిర్మాణం, బడి సౌకర్యాలు, మరుగుదొడ్లు నిర్మాణం. మహిళా స్వయం సహాయక బృందాల సమాచారం గూర్చి వివరాలను సేకరించాలన్నారు.

మన రాష్ట్రంలో ఎస్‌హెచ్‌జి ల ద్వారా ప్రతి మహిళలకు ఐదువేల రూపాయలు వడ్డీ లేని రుణాన్ని అందచేయడం జరుగుతుందని గ్రూపుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం వలన మహిళలు తమ కుటుంబాలను ఏవిధంగా తీర్చు దిద్దుకొన్నారనే వివరాలు బి.ఎన్.విలు సేకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సహజ వనరులు మేనేజ్‌మెంటు శాఖ అధిపతి శ్రీ హెచ్ కూర్మారావు మాట్లాడుతూ, బిఎన్‌విలు గ్రామాలలో పనిచేస్తూ పేదరికం, ఆకలి నిర్మూలనాంశాలను గూర్చి సేకరించ వలసిన విషయాలను విపులంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల వారు, అపార్డ్ శిక్షణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

*- సి.ఎం.పి.*



Sthanika_Color_Dec13.indd 30 02/12/13 3:48 PM



# సామాజిక బాధ్యతతో గ్రామాలలో త్రాగు నీరు పారిశుద్ధ్యపు పనులను పూర్తి చేయాలి

గ్రామీణ ప్రజలకు సురక్షిత త్రాగు నీరును అందచేయడమే కాక, గ్రామాల పారిశుద్ధ్యానికి పనిచేయాలి, అందుకు ప్లాగ్‌షిఫ్ కార్యక్రమాలు అమలు చేయడం ద్వార సాధించ వచ్చునని ఎఎంఆర్ అపార్డ్ జాయింట్ డైరెక్టరు డా. సి. నాగరాజు అన్నారు. ఆయన 21.11.2013 న అపార్డ్‌లో నూతనంగా ఎంపికైన ఆర్‌డబ్ల్యు ఇంజనీర్లకు ఇండక్షన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఇంజనీర్లు తమ బాధ్యతలను నిర్వహించుతూ గ్రామాభివృద్ధికి పాటుబడాలని సూచించారు. ఇంజనీర్లు - అధికారులు గ్రామ ప్రజల తో కలిసి పనిచేయడం జరుగుతుంది కనుక వారు బాధ్యత తో వ్యవహరించవలసి ఉంటుందని చెప్పారు. ఇంజనీర్లు గ్రామాలలో నున్న బి.ఎన్.వి.ల సర్వీసులను ఉపయోగించుకొంటు ప్రభుత్వం నిర్ధేసించిన మిలీనీయం అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలని అన్నారు.



ఈ కార్యక్రమానికి హజరయిన ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ మాజీ చీఫ్ ఇంజనీరు శ్రీ ఉమాకాంత రావు మాట్లాడుతూ 53% ప్రజలు బహిరంగ బహిర్భూమి వెల్లుట వలన అనారోగ్యాలకు గురౌతున్నారని, పెద్దలు, పిల్లలు, ఫేగు సంబంధమైన వ్యాధుల భారిన బడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పారిశుద్ధ్యానికి, పలు కార్యక్రమాలను ప్రజలకు చేరకుండ ఆటంకం కలగుతూందని గ్రహించి, ఇంజనీర్లు వాటిని అధిగమించి, ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖకు పేరుతేచ్చే విధంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీరు పారిశుద్ధ్య శాఖ అధికారులు - అపార్డ్ అధికారులు పాల్గొన్నారు.

- సి.ఎమ్.పి.



పేదరిక నిర్మూలన పథకాలు అమలు తీరును మరియు అపార్డు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, పరిశోధన, అధ్యయనాలపై తెలుసుకునేందుకు ప్రపంచ బ్యాంక్ తరపున ముంబై నుంచి ఒక నిపుణుల బృందం నవంబర్ 15 న అపార్డును సందర్శించింది.

అపార్డును సందర్శించిన టీమ్ సభ్యులు శ్రీమతి రూకయ్ జోషి, శ్రీనివాస్ కుంటె తదితరులకు అపార్డులో పరిశోధన పరిపాలన, శిక్షణా సౌకర్యాలను గూర్చి అపార్డు డైరెక్టర్ శ్రీమతి జి.డి. ప్రియదర్శిని ఐ.ఎ.ఎస్. వివరించారు. అపార్డు శిక్షణా సంస్థ ముద్రించిన వివిధ పుస్తకాల గురించి ప్రదర్శనకు చూపిస్తూ వివరించారు.

# పేదరిక నిర్మూలనకు ప్రపంచ బ్యాంక్ తరఫున అధ్యయన బృందం అపార్డు సందర్శన

అపార్డు జాయింట్ డైరెక్టర్ బృంద సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా సంస్థలో ఇచ్చే వివిధ శిక్షణలు గూర్చి, వసతి సౌకర్యాలు, పరిశోధనలు గూర్చి వివరిస్తూ అపార్డు శిక్షణా రంగంలోనే మొదటిస్థానంలో ఉందని వీటిని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అపార్డు చిత్రీకరించిన డాక్యుమెంటరీ ఫిలింకు నంది అవార్డు బహుకరించిందని వివరించారు.

అపార్డులో వినూత్న శిక్షణా పద్ధతులననుసరించడం ద్వారా గ్రామీణాభివృద్ధిలో ఉత్తమ శిక్షణా సంస్థగా గుర్తించి దేశంలోనే అగ్రగ్రామి సంస్థగా నిలిచిందని తెలిపారు. ప్రస్తుతం అపార్డు వివిధ శిక్షణలతో పాటు ఇటివల పంచాయితీ సర్పంచ్‌లకు వార్డు మెంబర్ల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిందని, ఇందుకుగాను తగిన మెటిరీయల్‌ను కూడా తయారు చేసి 21 వేలకు పై సర్పంచులకు లక్ష మందికి పైగా వార్డు మెంబర్లకు అందిస్తుందని వివరించారు.

అపార్డ్ సి.డి.ఎస్. డైరెక్టర్ జనరల్ శ్రీ చంద్రమౌళి ఐ.ఎ.ఎస్ (రి) వివరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు అపార్డు తయారు చేసిన బి.ఎన్.వి. ల ద్వారా గ్రామాల్లో విజయవంతంగా అమలవుతున్నాయని బృంద సభ్యులకు వివరించారు. బి.ఎన్.వి. ల పాత్ర గురించి వారు చేస్తున్న కార్యక్రమాలు గురించి శ్రీ చంధ్రమౌళి విశదంగా బృంద సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో అపార్డులో వివిధ శాఖాధిపతులతో పాటు ఫ్యాకల్టి సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

- సి.ఎం.వి.

# రెవెన్యూ అధికారులకు శిక్షణ



ఎ.ఎం.ఆర్ -అపార్డ్ లోని భూ పరిపాలన కేంద్రం నవంబర్ 19 నుండి 21, 2013 వరకు డిప్యూటీ కలెక్టర్స్, డిప్యూటీ తహాసీల్దారులకు మూడు రోజుల పాటు వివిధ భూపాలనాంశాలపై శిక్షణనిచ్చింది. దీనికి కోర్సు డైరెక్టర్‌గా శ్రీ బి. వెంకటేశ్వర రావు వ్యవహరించారు.

ఈ మూడు రోజుల శిక్షణలో భూమి చట్టాల అమలులో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటులు ఏ విధంగా పని చేయాలి, భూమి సంబంధమైన పత్రాలను జారీ చేయటంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే అంశాలపై వివిధ భూపాలనా స్థాయి అధికారులు శిక్షణను అందజేశారు.

కుల ధృవీకరణ పత్రాలను జారీ చేసినపుడు ఏ ఏ మెళుకువలు పాటించాలి, కులం పత్రాలను విడుదలలో వచ్చే న్యాయ సంబంధమైన అంశాలు, తదితర విషయాలను కూలంకషంగా వివరించడం జరిగింది.

ఇనామీ భూముల రద్దును గూర్చి, ఎస్టేట్స్ రద్దు చట్టాలను గూర్చి, అందులో ఏర్పడే లిటిగేషన్లు, న్యాయ సంబంధమైన విషయాలను అధికారులకు వివరించడం జరిగింది. టెనెన్సీ చట్టం, అప్పు పొందేందుకు విడుదల చేసే ధృవ పత్రాలలో ఏ ఏ అంశాలను చేర్చి వివాదాలకు తావీయకుండా చేపట్ట వలసిన చర్యలను కూడా శిక్షణలో విశదీకరించడం జరిగింది.

అపార్డ్-సి.డి.ఎస్. డైరెక్టర్ జనరల్ శ్రీ కె. చంద్రమౌళి ఐఎఎస్ (ఆర్) పాలనలో విధులు- విలువలు అనే అంశం మీద ప్రసంగించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న అధికారులకు సర్టిఫికెట్లను అందజేశారు.

- సి.ఎం.వి.



Sthanika_Color_Dec13.indd 27 02/12/13 3:48 PM




# భారతీయ మహిళా బ్యాంకు ప్రారంభం

**మహిళలకు బ్యాంకింగ్, ఆర్థిక సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం భారతీయ మహిళా బ్యాంకు (బి.ఎం.బీ) ను ప్రారంభించింది ముంబైలో తొలిసారిగా. దీనితో పాటు ఢిల్లీ, కోల్‌కత్తా, గౌహటి, చెన్నై, అహ్మదాబాద్, ఇండోర్‌లలో మరో ఆరు శాఖలను కూడా ప్రారంభించింది.**

**ఈ బ్యాంకులు ద్వారా మహిళలకు ప్రత్యేకంగా లక్ష రూపాయలలోపు సేవింగ్స్, డిపాజిట్ ఖాతాలపై 4.5 శాతం వడ్డీ, లక్ష రూపాయలు దాటిన వాటిపై 5 శాతం వడ్డి చెల్లించనుంది. మహిళలకు కేటరింగ్ బిజినెస్, శిశు సంరక్షణ కేంద్రాలు (డి. కేర్), వంటింటి మెరుగుదల కోసం, మొదలైన వాటికి రుణ సదుపాయం కల్పించబడుతుంది.**




ఈ బ్యాంకుల ద్వారా మహిళలు ఆర్థికంగా మెరుగుపడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ బ్యాంకుల నిర్వహణ, లావాదేవీలు అన్ని మహిళలే కేంద్రంగా సాగుతాయి. మహిళలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇవి ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు, మహిళా వ్యాపారవేత్తలు, ఉద్యోగినుల సాధికారతకు తోడ్పాటు అందించి స్త్రీల జీవనోపాదికి అండగా నిలవడం లాంటి కార్యకలాపాలను ఈ ప్రతిపాదిత బ్యాంకులు నిర్వహిస్తాయి.

భారతదేశంలో బ్యాంకులు పంపిణి చేస్తున్న రుణాల్లో మహిళలు ఉపయోగించుకుంటున్న మొత్తం చాలా తక్కువుగా 7.3 శాతంగా ఉంది. అయితే ఈ మహిళా బ్యాంకుల ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న 60 లక్షల మంది మహిళా స్వయం సహాయక బృందాలు ఆర్థిక అవసరాలను ఈ బ్యాంకులు తీర్చనున్నాయి.

స్వయం సహాయక గ్రూపులతో సహ మహిళలు ఎక్కువగా ఉద్యోగాలు చేసే ప్రాంతాలలో ఈ బ్యాంకులు స్థాపించి ఈ బ్యాంకులు మహిళలు అభివృద్ధికి కృషి చేయనున్నాయి. అన్ని ప్రభుత్వ, ప్రవేటు బ్యాంకుల తరహాలోనే డిపాజిట్లు సేకరణ, రుణాల మంజూరు, డెబిట్, క్రెడిట్ కార్డుల జారీ వంటి సేవలు అందిస్తాయి. ప్రధానంగా మహిళలకు సేవలందిస్తూనే భవిష్యత్‌లో పురుషులకు కూడా డిపాజిట్లు సేవలు అందించే విధంగా పని చేస్తుంది.

వెయ్యి కోట్ల రూపాయల మూలధనంతో ఈ బ్యాంకు కార్యకలాపాలు సాగనున్నాయి. 60 వేల కోట్ల రూపాయల వ్యాపారానికి పెంచాలనే లక్ష్యంతో 2014 మార్చి నాటికి దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్ర రాజధానిలో ఒక బి.ఎం.బీ ప్రారంభించి ప్రతి ఏటా 75 శాఖలతో 2017 నాటికి 500 శాఖలు, వచ్చే ఏడేళ్ళలో 771 శాఖలకు పెంచే ఉద్దేశ్యంలో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. శాఖలన్నీ కోర్ బ్యాంకింగ్‌ను కలిగి ఉంటాయి. వీటికి సాఫ్ట్‌వేర్‌ను అమెరికాకు చెందిన ఎఫ్.ఐ.ఎస్ అందిస్తుంది.

ఈ విధమైన బ్యాంకింగ్ సేవల వల్ల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా ఇదొక చిన్న ముందడుగుతో పాటు వాటివల్ల మహిళలు సాధికారత, సామాజికాభివృద్ధి విస్తృతమౌతుంది అని చెప్పవచ్చు.

*- సి.ఎం.పి.*



Sthanika_Color_Dec13.indd 29 02/12/13 3:48 PM

# భారతదేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థల పనితీరు

భారతదేశపాలనలోని వికేంద్రీకరణ విధానం అభివృద్ధి పథంలో ప్రముఖ పాత్ర  పోషిస్తున్నది. క్రింది స్థాయి వ్యవస్థలు ప్రజల ప్రాతినిధ్యంతో నడవాలని మన మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తలంచారు. ఆ విధానాలలో భాగంగా 1956లో కమ్యూనిటీల అభివృద్ధికి కృషి ప్రారంభమైంది. అది 1959లో మూడు అంచెల పంచాయతీ వ్యవస్థగా రూపం దాల్చింది. స్థానికపాలన సౌలభ్యం కోసం గ్రామ ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో రాజస్తాన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు  పంచాయతీ వ్యవస్థలను ప్రారంభించాయి. ఆనాటి కమ్యూనిటి అభివృద్ధి శాఖా మాత్యులు శ్రీ ఎస్.కే.డే ఆధ్వర్యంలో దేశం అంతట పంచాయతీ వ్యవస్థలు స్థాపించేందుకు రాష్ట్రాలు ముందుకు వచ్చాయి. కొన్ని రాష్ట్రాలు రెండు అంచెల పద్ధతి (పంచాయతీ, జిల్లా పరిషత్‌లు)లో మరికొన్ని రాష్ట్రాలు 3 అంచెల పద్ధతిలో, ఇంకొన్ని రాష్ట్రాలు గిరిజన కౌన్సిల్స్‌ను స్థానిక పాలనా యూనిట్లుగా చేసుకొన్నాయి. 1957 బల్వంత రాయ్ మెహతా కమిటీ, 1967 అశోక్ మెహోతా కమిటీ సిఫార్సుల ననుసరించి క్రమంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ 1970 దశకం వచ్చే నాటికి పూర్తి స్థాయి స్థానిక పరిపాలనా సంస్థలుగా పరిష్టతను సాధించాయి. గ్రామాల అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితా క్రింద ఉంచటం జరిగింది. రాజ్యాంగంలోని 40 ప్రకరణను అనుసరించి స్థానిక పరిపాలన పంచాయతీ వ్యవస్థల రూపంలో ప్రజల జీవితాలలో స్థిరపడింది. వీటికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అధికారాలు కట్టబెట్టాయి. 73 రాజ్యాంగ సవరణ గ్రామపంచాయతీ వ్యవస్థకు బలం చేకూర్చింది.








2000 సంవత్సరం వచ్చే సరికి దేశ పాలనలో ఈ పంచాయితీరాజ్ వ్యవస్థ కీలకపాత్రను పోషించింది. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులు గ్రామాలకు చేరడం లేదని, రూపాయిలో కేవలం 15పైసలే గ్రామ పంచాయితీలకు చేరుతున్నాయని మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వాపోయారు. మిగతావి ఉద్యోగుల జీత భత్యాలు, పాలనా వ్యయం, అక్రమాల క్రింద మాయమవుతున్నాయన్నారు. దానితో కేంద్రం నిధులను నేరుగా పంచాయతీలకు కేటాయింపులు చేయడంతో గ్రామ పంచాయతీలు మరింత ప్రాముఖ్యత నంతరించుకున్నాయి. పర్యావరణ సమతుల్యం, విద్య, పారిశుధ్యం, మహిళాభివృద్ధి, పౌష్టికాహారం, విధులు, పౌరసరఫరా తదితర పనులను గ్రామ పంచాయతీలకు అనుసంధానం చేశారు.

అదే విధంగా 2004 నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధి గ్రామీణ ఉపాధి హామీ పథకం, త్రాగునీటి సౌకర్యాల కల్పన, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పథకాలు, విద్యా సంబంధమైన సర్వ శిక్షా అభియాన్, బాలిక విద్య, వయోజన విద్య తదితర అంశాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం, షెడ్యూల్డు కులాల అభివృద్ధి తదితర అంశాలన్ని ఆయా రాష్ట్రాలలో ఒక్కొక్క విధంగా పంచాయతీలకు కట్టబెట్టడం జరిగింది. దీనితో గ్రామపంచాయతీలు పాలనవ్యవస్థలను అత్యంత ప్రాముఖ్యత పొందాయి. కేంద్రంలోని అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు స్థానిక పంచాయతీ సంస్థలకు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు అనుసంధానం చేయడంతో గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు పని పెరిగింది. దానితో ఈ సంస్థలు రాష్ట్రపాలనలో గౌరవ ప్రదమైన స్థానాన్ని సంతరించుకొన్నాయి.

### దేశంలో పంచాయతీ వ్యవస్థలలో ఎస్.సి, ఎస్.టి, మహిళలకు కల్పించిన ప్రాతినిధ్యం

| సంస్థలు | షెడ్యూల్డు కులాలు | షెడ్యూల్డు జాతులు | మహిళలు | జనరల్ | మొత్తం సంఖ్య |
|---|---|---|---|---|---|
| గ్రామపంచాయితీలు | 5,06,385 | 3,21,464 | 9,84,273 | 18,50,334 | 26,78,183 |
| పంచాయితీ సమితులు | 32,779 | 11,510 | 58,112 | 1,13,684 | 1,57,973 |
| జిల్లా పరిషత్‌లు | 2699 | 1697 | 5763 | 11,193 | 15,583 |
| మొత్తం | 5,41,863 | 3,34,665 | 10,48,148 | 19,75,211 | 28,51,739 |

**ఆధారం :** కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ - వార్షిక నివేదిక - 2008-09

గ్రామాలలో ఏ కార్యక్రమం జరిగినా పంచాయతీ వ్యవస్థలు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో భాగం పంచుకొంటున్నాయి. ముఖ్యంగా బలహీన వర్గాల అభివృద్ధికి కూడ పంచాయతీ పాలన ప్రాముఖ్యతను పొందింది. పారదర్శకతతో ఈ సంస్థలు పాలనను కొనసాగిస్తున్నాయి.

స్థానిక స్వపరిపాలనలో స్థానికులకు భాగస్వామ్యం కల్పించి పలు పథకాలను ప్రభుత్వాలు అమలు చేసున్నాయి. 5 లక్షల మంది ఎస్.సి. ప్రజా ప్రతినిధులు వారి అభివృద్ధి కొరకు పనిచేస్తున్నారు. పంచాయతీ పాలన వ్యవస్థలో 3 లక్షల మంది గిరిజనులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొత్తం దేశంలో స్థానికపాలనకు ఉన్న ప్రాముఖ్యతను బట్టి కేంద్రంలో ఒక కేబినెట్ మంత్రినే నియమించి రూ.3 లక్షల కోట్ల పైగా బడ్జెట్‌ను ప్రతి సంవత్సరం కేటాయిస్తున్నారు. విపత్తుల నిర్వహణ దగ్గర నుండి కుటుంబ సంక్షేమ పాలన వరకు గ్రామీణ పంచాయతీ సంస్థలకు అప్పగించి సుపరిపాలనకు దోహదం చేశారు. అంతేగాక ప్రతి విషయంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచారు.

ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటి సారిగా పంచాయతీ పాలనను 1959లోనే అమలు చేసి దేశానికే తలమానికంగా ఉంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కాలంలో ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థలు బాగా పనిచేశాయని ప్రతీతి. మనరాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాలలో పంచాయతీలకు కాలం ముగిసిన రెండు సంవత్సరాలకు ఎన్నికలు జరుగాయి. దానితో పంచాయతీలకు ఎన్నికైన అధ్యక్షులుంటే, కేంద్రం నుండి నిధులు విడుదల అవుతాయి. కనుక ప్రతిరాష్ట్రం గ్రామపంచాయతీ వ్యవస్థలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలి. మన ఆంధ్రప్రదేశ్‌లో 21 అక్టోబర్ 2011లో గ్రామ పంచాయతీ వ్యవస్థల కాలపరిమితి ముగిసింది. ఆనాటి నుండి ఎన్నికలు జరుపలేదు. కాని 2013 సెప్టెంబరులో ఎన్నికలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీలు మొత్తం 21,491 వీటిలో 50% మహిళలకు, ఎస్.సి.లకు 16.5%, ఎస్‌టిలకు 7.5%, బి.సి.లకు 34% కేటాయించారు. కేంద్ర నిధులు త్వరలో అందుతాయి. తద్వారా గ్రామపాలనకు ప్రయోజనం కలుగుతుంది. ఇది మంచి అవకాశం తద్వారా గ్రామ స్వరాజ్యం బలపడి గాంధీజీ ఆశించిన కల కొంతవరకైనా నెరవేరగలదని ఆశిద్దాం.

**- ఆర్. సూర్యారావు,**
**రిటైర్డ్ ప్రిన్సిపాల్, సర్.సి.ఆర్.రెడ్డి కాలేజీ, ఏలూరు**

**భారతదేశ పాలనలో పారదర్శకత తగ్గిపోతుంది నిజాయితీ అడుగంటుతుంది. ప్రజలకు అందవలసి సౌకర్యాలు దారి మళ్ళించడం జరుగుతుందని విమర్శలు అధికమవుతున్నాయి. అయినా నిబద్ధతతో, నిజాయితీగా, సమర్ధవంతంగా, ప్రజల పట్ల దయాగుణంతో పరిపాలనా రంగంలో పని చేయుచున్నవారున్నారు. కానీ వీరు బయట పడరు. ఇచ్చిన పనిని తూ.చ. తప్పకుండా చేసుకుంటు పోతారు. ఇలా పని చేసే వారు పాలనా వ్యవస్థలో 60:40 వరకు ఉన్నారు. అందుకే ఈ రాజ్యాంగ వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయని చెప్పవచ్చు.**

ప్రభుత్వాధికారులు అంటే ఎక్కడ నుండో వచ్చిన వారు కాదు. వీరు కూడా మన సామాజిక వ్యవస్థ నుండే వచ్చారు. కనుక వీరి మీద మన సామాజిక రుగ్మతల ప్రభావం తప్పక పడుతుంది. ఆ సామాజిక ప్రభావం వలనే కొందరు అధికారులు పరిస్థితులను, కాలాన్ని అనుసరించి తమ పోకడలను ఎన్నుకొంటారు.

రాజకీయ నాయకులతో మమేకమై ప్రజలకు చెందవలసిన అవసరాలను తీర్చకుండా కాగితాలపై వ్రాతాలలో చేసినట్లు చూపించి అనైతిక కార్యక్రమాలు చేపట్టి దొరకకుండా చూసుకుంటారు. దొరికితే దోషిగా నిలబడతారు. దీనికంతకు కారణం ప్రభుత్వోద్యోగులు తమ సొంత కోర్కెలు తీర్చుకొనేందుకు చట్టాన్ని ఉపయోగించుకొనడమే.

అంతేగాక లభించిన అధికారాన్ని సొంత లాభానికి ఉపయోగించుకుంటారు. కాని కొందరు ఈ లాభాన్ని ఆశించకుండా వారి వారి పనిని చేసుకుంటూ పోతారు. ప్రజలకు పనులు, సౌకర్యాలు కల్పించి వారి హృదయాలను దోచుకుంటారు. అలాంటి పనులు చేసిన వారు ప్రజల మనస్సులకు దగ్గరగా ఉంటారు. వారు పోయినా కూడా ప్రజలు గుర్తు చేసుకుంటారు. వారి పేరున సభలు, సెమినార్లు చేసుకొని గుర్తు చేసుకొంటారు.

*ప్రభుత్వోద్యోగులుగా ఎంపిక సమయంలోనే సెలక్షన్ ఏజెన్సీలు (సర్వీసు కమీషన్‌లు) వారి లక్షణాలను పరిశీలించి ఎంపిక చేస్తుంది. వాటిలో కొన్ని లక్షణాలు :*

★ బాధ్యతలు చేపట్టే స్వభావం

# పాలనలో పాటించవలసిన నైతిక విలువలు : విశ్లేషణ

ప్రభుత్వాధికారులు రాజకీయ కార్యనిర్వహక వర్గానికి మద్దతుగా పని చేస్తూ వారు చేసిన చట్టాలను, ఆదేశాలను అమలు చేస్తుంటారు. అమలు చేసే సమయంలో ప్రభుత్వాధికారులు నిస్వార్ధంగా వ్యవహరిస్తూ పాలనను కొనసాగించాలి. కాని కొందరు నైతికత లేని రాజకీయ నాయకుల వలలో చిక్కుకొని వారు చెప్పిన పనులను నెరవేరుస్తూ తమ సొంత కార్యాలను కూడా చక్క బెట్టుకొనడం జరుగుతుంది.


**ఆధారిత పుస్తకాలు**

★ ఎథికల్ కన్ సర్న్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (న్యూఢిల్లీ, ఇగ్నో, 2011)

★ రెండవ పాలన సంస్కరణల సంఘం నివేదిక (ఢిల్లీ, జిఓఎల్, 2004)

★ ఎథిక్స్ ఇన్ గుడ్ గవర్నెన్స్

★ సిటిజన్ సెంట్రిక్ అడ్మినిస్ట్రేషన్

★ సమాచార హక్కు

★ రిపర్బిషింగ్ ఆఫ్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్

★ హారిజోన్స్ ఆప్ పబ్లిక్ ఆడ్మినిస్ట్రేషన్

★ సి.ఇ.ఎం. జోధ్, 'డెమోక్రటిక్ పాలన' ఆక్స్‌పర్డ్, 1970.


★ ఎక్కువ సమస్యలను పరిష్కరించే సామర్థ్యం

★ కార్యాచరణకు ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉండే వైఖరి

★ ఉత్తమ శ్రోత అయి ఉండడం.

★ ప్రజా సమస్యలను ఓర్పుతో తెలుసుకొని సమర్ధవంతంగా పరిష్కరించగలగడం.

★ సంస్థాగతంగా సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా స్వీయ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం.

★ ప్రభుత్వ వనరుల సమర్ధ నిర్వహణ.

★ సొంత ప్రయోజనాల కోసం అధికారాన్ని ఉపయోగించుకోకపోవడం.

★ అట్టడుగునున్న ప్రజలతో దయతో ప్రవర్తించడం.

★ బృందంలో పని చేయగలగడం.


★ చొరవ.

★ సోషలిస్టు భావాల తో సమాజశ్రేయస్సు కోసం పని చేసే గుణాన్ని కలిగి ఉండాలి.

ప్రజలకు సేవ చేసే అధికారులకు కావల్సింది నిజాయితీ, నిబద్దత, సమర్ధత, ప్రజల పట్ల దయాగుణం, పరిపాలనా రంగంలో తగిన యోగ్యత ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఈ సామర్థ్యం ఉందో లేదో పరీక్షంచడాన్ని ఎథిక్స్ అంటారు. ఎథిక్స్‌లో ముఖ్యమైన విషయాలు. నీతితత్వం, నైతిక స్వభావం, నిరర్ధకాలు, పరిణామాలు ప్రజా సంబంధాలలో నైతికత మహానాయకులు, సంస్కర్తలు, పరిపాలకుల జీవితాలు, బోధనల నుంచి మానవ విలువలు పాటించడం, నైతిక ధృక్పథం లేదా వైఖరి. ఆలోచనలో, ప్రవర్తన, అవసరమైన




Sthanika_BW_Dec13.indd 24 02/12/13 3:43 PM




అభిరుచి, ప్రాథమిక విలువలు, నిజాయితీ, న్యాయబద్ధత, నిష్పక్షపాతాన్ని పాటించడంలో ప్రభుత్వాధికారులు చూపాల్సి ఉంటుంది.

మానసిక ఉద్వేగాన్ని, వేదనన్నును ప్రజా సమస్యలు తీర్చడంలో చూపగలగడం. వత్తుడుల ను అధిగమించడం. మానసిక శారీరారోగ్యాలను బట్టి పాలనను నడిపించడం ఆధారపడి ఉంటుంది. కనుక ధృడమైన న్యాయమైన ఉద్వేగాలతో పని చేయగలగాలి. ఇందుకు గాను మన నాయకులు బుద్ధుడు, స్వామి వివేకానంద, గాంధీలు చూపిన మార్గంలో నిస్వార్థంగా పని చేయడం నేర్చుకోవాలి. పౌర సేవలను గుర్తించి, ప్రభుత్వ సేవలు ప్రజలకు అందేలా చూడడం. కార్పోరేటు పాలనలో ప్రజల ను గూర్చి పట్టించుకోకుండా లాభార్జనకు ప్రాకులాడడంపెరిగింది.

వ్యక్తిత్వ సమాజపు అలవాట్లు నేర్చుకొని అటువైపు పయనంలో ప్రభుత్వోద్యోగులు అప్రమత్తంగా ఆదేశాలు అమలులో పెట్టాలి. ప్రభుత్వోద్యోగులు ముఖ్యంగా దేశంలోనున్న 65% మంది సామాన్యుల సేవలను గూర్చి ఆలోచించుకొని నడవాలి. కాని ప్రలోభానికి లోను కాకూడదు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నించాలి.

ప్రపంచ బ్యాంకు ఆలోచనకు గురై సామాన్యుల సేవల ను అందించడంలో వెనుకంజ వేయకూడదు. దేశీయ చట్టాలకు, నిబంధనలు, నియంత్రణులు మనస్సాక్షి జవాబుదారితనం- నైతిక పాలన, పాలనలో నైతిక విలువలను పెంపొందించాలి.

సమాజంతో పాటు చూసిన విలువలు పతనం దర్శనమిస్తూనే ఉన్నాయి. అధికారంలో ఉన్నవారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. జవాబుదారితనం లేమి కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో విలువలు నైతికత పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరో అనైతిక పనులకు పాల్పడుతున్నారని వాపోకుండా, నీవు నీ నిర్దేశిత మార్గంలో నడుచుకొంటే పరిస్థితులను అధిగమించి ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నెరవేర్చవచ్చును.

ప్రభుత్వోద్యోగులు పరిపాలనలో రుజువర్తన కలిగి ఉండాలి. రెండు నాలుకల ధోరణులతో వ్యవహారించరాదు. చెప్పేది ఒకటి, చేసేది ఒకటి కూడదు. రుజువర్తనతో మరొకరికి మార్గదర్శకంగా ఉండాలే గాని, అసహ్యించుకొనులా ప్రభుత్వోద్యోగులు ప్రవర్తించరాదు.

పదవి విరమణ అనేది తప్పదు. కాని ఆ పదవిలో లభించిన ప్రభావాలను స్వప్రయోజనాలకు వాడుకోకూడదు. మనిషిగా మనం సంఘంలో ఒకరిగా ఉండేందుకు ప్రయత్నించాలే కాని అందుకు నేను అతీతుడను అనుకోవడం అనైతికత.

అందుకే పదవీ విరమణ అనంతరం ప్రభత్వం మీద దుమ్మెత్తి పోయడం ఎంతవరకు సమంజసం (మాజీ సైనికాధ్యక్షుడు, డి.జి.పి. లు కార్యదర్శులు) తమ అసంతృప్తిని వ్యక్తం చేయడం ఎంత వరకు సమంజసం ? విజ్ఞులు గ్రహించి మెలగవలసి ఉంది. ప్రభుత్వంలో ఉండి అన్ని అధికారాలు అనుభవించి ఆ ప్రభుత్వాన్నే భ్రష్టు పట్టించడం తగని పని. అందుకు మూల్యం చెల్లించక తప్పదు.

రెండు ధోరణులతో పని చేయడం వలన ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టి ప్రవర్తించడం అనైతికమే. బలవంతుడు ఎప్పుడు బలహీనునిపై పెత్తనం చెలాయిస్తుంటారు. బలహీనుల నిస్సాహాయతను ఆసరాగా చేసుకొని వారిని కాళ్ళ బేరానికి తెచ్చుకొని మానసిక వత్తుడులకు గురి చేయడం కూడా అనైతికమే. పైకి చెప్పేది ఒకటి చేసేది మరొకటి. తప్పక ఆ ఉద్యోగులకు చివరకు శిక్ష తప్పదు. అనుభవించక తప్పదు.

ప్రభుత్వోద్యోగుల్లో నియమాలు పాటించాలి. జవాబు దారితనం పెరుగుతుంది. పౌర హక్కుల చట్టం సగటు పౌరునికి సాధికారత కల్పిస్తుంది. ఇది ఉద్యోగులు బాధ్యతగా పని చేసేట్లు చూస్తుంది. ప్రభుత్వోద్యోగుల్లో సోమరితనం, ఉదాసీనత వంటి లక్షణాలు తొలగాలి. వారిలో పని సంస్కృతిని పెంపొందించాలి. ప్రజా సంక్షేమ కార్యక్రమాల పై ఏటా భారీగా వ్యయం చేస్తున్నప్పటికి సగటు భారతీయుడి పరిస్థితి మెరుగు పడకపోవడానికి కారణం నిధుల దుర్వినియోగమే. దీన్ని అరి కట్టాలి. అంటే రోజు వారి అవినితిని రూపుమాపాలి.

అందుకు నల్లధనం, ప్రభుత్వ విధానాలను, మాఫియా ప్రభావితం చేయడం, రాజకీయ వ్యవస్థ నేరపూరితం కావడం వంటి అంశాలకు దూరంగా ఉండాలి. ఈ అంశాలపై కేసు స్టడీస్ జరిపి తగిన మార్గాల ను అన్వేషించి అమలు చేసే బాధ్యత ప్రభుత్వోద్యోగులపై ఉంది. ఆచరణయోగ్యమైన పరిష్కార మార్గాలను ఎంపిక చేసుకొనేందుకు నైతిక సూత్రాలు ఎంతగానో తోడ్పడతాయి.

సివిల్ సర్వీసులలో 1. నిజాయితీ; 2. నిష్పక్షపాతం; 3. రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం (తటస్థత); 4. ప్రజా సేవకు అంకితం కావడం; 5. సమాజంలో బలహీన వర్గాల పట్ల సహనం, కనికరం, దయాగుణం ఉండడం. కార్యదక్షులై ఉండాలి.

సమస్యకు వెంటనే స్పందించి, పరిష్కారానికి ప్రయత్నించడం చేయాలి. ప్రజలతో సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకొనే వారుగా ఉండకూడదు. ఉత్తమమైన శీలం కలిగి ఉండాలి. సత్ప్రవర్తన కోసం నైతిక విలువలు పాటించాలి. అప్పుడే ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువవుతుంది. దేశ ఉద్యోగసామ్యానికి పేరు వస్తుంది.

*- సి.ఎం.పి.*



Sthanika_BW_Dec13.indd 25 02/12/13 3:43 PM



**స**మాజంలో వ్యక్తులందరు ఎక్కడో ఒక చోట ఏదో ఒక వస్తువులను కొనుగోలు చేయును. కొనుగొలు చేసిన ప్రతి వ్యక్తీ వినియోగదారుడే... వినయోగదారులు తమకు ఇష్టమైన వస్తువులను పొందగలిగేటట్టుగా మార్కెట్టులో రకరకాల వస్తువులు అందుబాటులోనికి వచ్చాయి. అదె సమయంలో పోటిపడుతున్న ఉత్పత్తి దారులు, అమ్మకం దార్ల నుంచి వినియోగదారులకు అమ్మకాలకు సంబంధించిన ఒత్తిడులు, బలవంతాలు ఎదుర్కొవలసి వచ్చింది. అ విధంగా 'వినియోగదారు' అస్తిత్వం లోనికి వచ్చాడు.

# వినియోగదారుడా మేలుకో

**సొంతవాడకం లేక వినియోగం కోసం ఏదైనా ఉత్పత్తిని మార్కెట్టు నుంచి కొనుగోలు చేసే, లేదా సేవలను వినయోగించుకునే వ్యక్తి "వినియోగదారుడు" అని అనవచ్చును.**

వినియోగదారుడు అంటె వస్తువులను, సేవలను కొనుగోలు చేసే వారు మాత్రమే వినియోగదారులు కాదు. సహజంగా దొరికే గాలీ, నీరు వంటి సహజవనరులను, ప్రజాసేవలను వినియోగించుకునే వ్యక్తి కూడా వినియోగదారుడే.

- వ్యక్తిగత అవసరాలు తీర్చుకొవడం కోసం వస్తువులనూ సేవలనూ కొనుగోలు చేసేవారు వినియోగదారులు ఉత్పత్తి అవసరాల కోసం లేదా తిరిగి అమ్మడంకోసం కొనుగోలుచేసేవారు వినియోగదారులు కాదు. వినయోగ దార్లు రకరకాల వస్తువులు కొంటారు. రవాణా, సమాచారం, బ్యాంకు లావాదేవిలు, భూమి, గృహనిర్మాణం, వైద్య చికిత్స, విద్య శిక్షణ విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా మొదలైన సేవలను వినియోగదార్లు డబ్బు చెల్లించి వినియోగించుకుంటారు.
- వ్యాపారులు తమ ఉత్పత్తులను, సేవలను ప్రచారం చేసుకొవడానికి ప్రకటనల పై భారి మొత్తాలను ఖర్చు చేస్తారు. మంచిగా జీవితం సాగించడానికి అవి తప్పని సరిగా ఉండవలసినవని ప్రచారం చేస్తారు.

వినియోగదార్లు కోర్కెలలో జీవిత అవసరాలు, విలాసాలు, సుఖాలు ఉంటాయి. వాటికి అంతం ఉండదు. కోర్కెలు తీర్చుకోవడానికి కావలసిన వనరులు నిధుల కొరత, ఎల్లప్పుడూ వుంటుంది. కాబట్టి ఆర్థిక పటిష్టత, క్రమశిక్షణ అవసరం.

### సమర్థ వినియోగాదారుడు

తనకు కావలసిన సరుకులను కనిస దరకు సమకూర్చుకొని, ఇతరులకు వాటిని లభింప చేయడానికి అనవసరంగా ధర పెరగనివ్వని వ్యక్తియే సమర్థవంతమైన వినియోగదారుడు.

వినియోగదారులు తరచుగా తమ అవసరాల విషయంలో స్పష్టత లేకుండానే మార్కెట్టుకు వస్తుంటారు. కనుక వృధావ్యయం గణనీయంగా జరుగుతుంది.

### కొనుగోలు ప్రక్రియలోని దశలు

- కొనుగొలుకు పూర్వం - సమాచార సేకరణ
- మార్కెట్టు ఎంపిక - ఉత్పత్తులను చూసి ఎంపిక చేయాలి.
- కొనుగోలు తర్వాత చర్య - కొనుగోలు చేసిన వస్తువును వినియోగిస్తూ ప్రయెజనాన్ని పెంపొందించాలి.

### బాధ్యతాయుత వినియోగ దార్ల లక్షణాలు

- రాబడి, ఖర్చుల మధ్య సమతుల్యాన్ని పాటిస్తారు.
- కొనుగొలు మార్గ దర్శకాలను సూచనలను వివేకంలో అనుసరిస్తారు.
- మంచి దుకాణదారులను / స్టొర్లలను ప్రొత్సహిస్తారు.

వినయోగదారుల రక్షణ చట్టం 1986 వినియోగదారుల రక్షణ విధానం చరిత్రలో 1962 మార్చి 15 తేది స్వర్ణక్షరాలలో లిఖించవలసిన రోజు. అమెరికా సంయుక్త రాష్ట్రాల అప్పటి అధ్యక్షులు జాన్ ఎఫ్.కెన్నడీ అమెరికా కాంగ్రెస్ సభలో వినియోగదారులందరికి హక్కులు ఉన్నాయని ప్రకటించినారు. 1985 ఎప్రిల్ 9వ తేదీ మరో గణనీయమైన రోజు వినియోగదారుల రక్షణ కొసం సాధారణ మార్గదర్శక సూత్రాలను ఆనాడు ఐక్యరాజ్య సమితి సర్వ సభ్య సభలో ఆమోదించారు. ఐక్యరాజ్య సమితి తీర్మానాన్ని పురస్కరించు కొని మన దేశ పార్లమెంటు 1986 లో వినియోగదారుల రక్షణ చట్టాన్ని ఆమోదించినది. ఈ చట్టానికి భారత రాష్ట్రపతి ఆమోద ముద్ర 1986 డిశెంబర్ 24వ తేదీన లభించినది. ఈ కారణం చేతనే ప్రతిసంవత్సరం డిశంబర్ 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నాం.

భారత ప్రభుత్వం వస్తు కొరతలు, అధిక ధరలు, కల్తీలు, తదితర అనుచిత ధోరణులను అరికట్టెటందుకు వినియోగదార్ల రక్షణార్థం వివిధ చట్టాలు చేసింది. కాగా 1986 లో చేసిన వినియోగదార్ల రక్షణ చట్టం చాలా ముఖ్యమైనది. ఒక మైలురాయి వంటిదైన ఈ చట్టం క్రింద మొదటిసారిగా వినియోగదార్ల హక్కులను చట్టబద్ధతను సక్రమింప చేయడమైనది.

వినియోగదారుకు సమంజసమైన, నాణ్యత కలిగిన సరుకులను, సేవలను నరసమైన ధరలకు లభించెటట్లు చేయడం, వారి ప్రయోజనాలకు చట్టబద్ధమైన రక్షణ చేకూర్చడం కోసం వారికి కల్పించిన వినియోగదార్ల హక్కులను వినియోగదారుల రక్షణ చట్టం వినియోగదార్లకు దిగువ తెలిపిన హక్కులను సంక్రమింప చేస్తున్నవి

- భద్రత హక్కు
- సమాచార హక్కు
- ఎంపిక చేసుకునే హక్కు
- విన్నవించుకునే హక్కు
- నష్టపరిహారం పొందే హక్కు
- వినియోగదారు విద్యను పొందేహక్కు
- ప్రాధమిక అవసరాలను పొందేహక్కు
- ఆరోగ్య కరమైన పరిసరాలను పొందేహక్కు

### వినియోగదారుల బాధ్యతలు

- మార్కెట్లో జాగరూకుడై ఉండవలెను.
- ఉచితమైన తనికీలు, కొలతలను పరిశీలించాలి.

| అనైతిక వ్యాపారులచే చేపట్టబడే కొన్ని అవాంఛనీయ పద్ధతులు |
|---|
| లోపాలతో కూడిన వస్తువుల అమ్మకం |
| మందులతో సహా నకిలీ ఉత్పత్తులు అమ్మకం |
| సేవలలో లోపాలు |
| తప్పుడు తూకాలు మరియు కొలతలు వినియోగించడం |
| ఆహారంతోసహా ఉత్పత్తులను కల్తీచేయడం |
| అవాంఛనీయ వ్యాపార పద్ధతులను అవలంభించడం |
| నియంత్రిత వ్యాపార ధోరణులను అవలంభించడం |
| అగ్‌మార్క్ మరియు ఐ.ఎస్.ఐ. వంటి నాణ్యతా గుర్తుల సర్టిఫికెట్లకు నకిలీవి వాడడం |
| అధిక ధరలు వసూలు చేయడం |
| అసంబద్ధమైన ప్రకటనలు చేయడం |
| పిల్లలను దృష్టిలో ఉంచుకొని ప్రకటనల ద్వారా వారి మనోభావాలపై విలువల రహిత ప్రభావం చూపించడం. |
| అతిశయోక్తులతో కీడు కలిగించే హోర్డింగ్ ప్రచారం |



- తయారి, ఎక్స్‌పయిరీ తేదీలను గురించి జాగ్రత్తగా ఉండాలి.
- ధర, వస్తువుల లేబులింగును పరిశీలించాలి.
- ఐ.ఎస్.ఐ., ఆగ్ మార్క్, ఎకొమార్క్ వంటి ప్రమాణపు గుర్తులను పరీక్షించాలి.
- కొనుగోలు చేసెముందు వారంటీలు, గ్యారంటీల షరతులను, నిబంధనలను చూడాలి.
- మార్కెట్టులో లావాదేవీలు జరిపెటప్పుడు, డబ్బుకు తగిన విలువను పొందటానికి వినియోగదారుల వారి హక్కుల కోసం నిలదీయాలి.
- ఎప్పుడు, ఎటువంటి సందర్భాలలో ప్రశ్నించవచ్చునో తెలుసుకోవాలి.
- ఒరిజినల్ రసీదు, బిల్లులను తప్పక తీసుకొనవలెను.

పైవన్ని పాటించి మంచి వినియోగ దారునిగా మీరు వెచ్చించిన పై కమునకు సరియగు మూల్యం ప్రకారం. లోపాలు లేని నాణ్యమైన సరుకు, వస్తువులను పొంది విజయం చేకూర్చుకొవాలి.

ఎప్పుడైన ఏలాగైన మోసపాయిన చో ఈ క్రింది విధంగా కనిపెట్టి నష్టాని కోరవచ్చును.

### పిర్యాదును వీరుచేయవచ్చును

- వినియోగదారుడు.
- ఉమ్మడి ప్రయోజనానికి సంబంధించి ఒకరు లేక ఎక్కువ వినియోగదారులు.
- ఏదైన స్వచ్ఛంద వినియోగదారుల సంఘం
- కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్రపాలిత ప్రాంతం

### పిర్యాదులో పేర్కొన వలసినవి

- వర్తకుని అనుచిత చర్యవల్ల కలిగిన నష్టం.
- పిర్యాదులో ప్రస్తావించిన సరకులకు గల ఒకటి లేక ఎక్కువ లోపాలు.
- పిర్యాదులో పేర్కొని సేవల విషయంలొ గల ఏవైన లొటుపాట్లు.
- పిర్యాదులో పేర్కొన్న వస్తువుల నిర్ణీత ధరకన్నా ఎక్కువ వెలను వర్తకుడు వసూలు చేయడం.
- వినియోగదారుడు స్వయంగా జిల్లా వినియోగదారుల పోరంలో కేసు నమోదు చేసుకుని స్వయంగా తనే వాదించుకోవచ్చును. అడ్వకేటు అవసరం లేకుండా.

# సర్టిఫికెషన్ గుర్తులు

ఉత్పత్తిపై సర్టిఫికెషన్ గుర్తు ఉన్నట్లయితే అది ఉపయోగంలో భద్రతకు హామీ ఇస్తుందని సూచించబడుతుంది. ఆ ఉత్పత్తి పరీక్షించబడిందని, సురక్షితమైనదని ప్రామాణికత రుజువుపరచబడినదని భావించవచ్చు. అనేకరకాలైన సర్టిఫికేషన్ గుర్తులు అమలులో ఉన్నాయి. వాటిలో కొన్నింటిని దిగువ వివరిస్తున్నాం.

| సర్టిఫికేషన్ గుర్తు | చిహ్నం | ఉత్పత్తులు |
|---|---|---|
| ఐ.ఎస్.ఐ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ | | ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, టెక్స్‌టైల్స్, రసాయనాలు, క్రిమిసంహారక మందులు సిమెంట్, కాంక్రిట్ ఉత్పత్తులు, ఆప్టికల్ ఎక్విప్‌మెంట్, ఆటోమొబైల్ విడిభాగాలు, ఆహార పానీయాలు మొదలైనవి. |
| ఎఫ్.పి.ఒ. పండ్ల ఉత్పత్తి ఉత్తర్వులు | | జాములు, పండ్ల రసాలు, స్క్వాష్‌లు, భద్రపరచబడిన పళ్ళు, కూరగాయలు, పచ్చళ్ళు, సూప్‌లు, శీతలీకరించబడిన కూరగాయలు. |
| అగ్‌మార్క్ | | వనస్పతి నూనె, నెయ్యి, క్రీమ్, వెన్న బియ్యం, బెల్లం, వేరుశెనగలు, పండ్లు, పప్పులు, సుగంధ ద్రవ్యాలు, అటవీ ఉత్పత్తులు. |
| ఎకోమార్క్ | | సబ్బులు, డిటర్జెంట్లు, పేపర్, (ఎకో లేబులింగ్ పథకం) మెటీరియల్, పెయింట్స్, పౌడర్, కోటింగ్ బ్యాటరీలు, కాస్మాటిక్స్, ఆహారంలో చేర్చే పదార్థాలు, కలప ప్రత్యామ్నాయాలు, టెక్స్‌టైల్స్, అగ్ని మాపక యంత్రాలు, తోలు, ప్లాస్టిక్ వస్తువులు. |
| ఎం.పి.ఒ. (మాంసాహార ఉత్పత్తుల ఉత్తర్వు) | | మాంసం, మేక మాసం, టిన్‌లలో భద్రపరచబడిన సాసేజ్‌లు, హ్యామ్ మొదలైనవి. |
| ఊల్ మార్క్ | | ఉలెన్ ఫ్యాబ్రిక్స్, గార్మెంట్స్ |
| హాల్ మార్క్ | | బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు. |
| హెచ్.ఎ.సి.సి.పి. (ప్రమాదకరమైన విశ్లేషణ, సంక్లిష్టకరమైన నియంత్రణ కేంద్రం) | | ప్రాసెస్ చేయబడిన ఆహార ఉత్పత్తులు |
| ఐ.ఎస్.ఒ. (ప్రమాణాల అమల కొరకు అంతర్జాతీయ సంస్థ) | | నాణ్యమైన యాజమాన్య నిర్వహణ పద్ధతి కొరకు ఐ.ఎస్.ఒ. 9000 క్రమం; పర్యావరణ యాజమాన్య నిర్వహణ పద్ధతి కొరకు ఐ.ఎస్.ఒ. 14000 క్రమం. |

**పిలుపు:** "రండి....! కల్తీ కాలుష్యం లేని స్వచ్ఛమైన వస్తుసేవల ప్రపంచాన్ని స్వప్నిద్దాం...!!"

- పిర్యాదులో పొందు పరచవలసిన సమాచారం.
- పిర్యాదు వారు పేరు వివరణ, చిరునామా.
- ప్రతి కక్షదారుల పేరు వివరణ, చిరునామా.
- పిర్యాదుకు సంబంధించిన నిజాలు అది ఎప్పుడు ఎక్కడ జరిగింది.
- ఆరోపణను ధృవ పర్చె పత్రాలు.
- పిర్యాదుదారు పొంద కోరుతున్న ఊరట, పరిహారం.

**పిర్యాదు చేసిన పిదప వినియోగదారునికి లభించె సహాయం**

- వస్తువుల లొపాలను సరిచేయడం.
- వస్తువులను మార్చి ఇవ్వడం.
- చెల్లించిన ధర తిరిగి ఇవ్వడం.
- కలిగిన నష్టానికి, హనికి పరిహారం చెల్లింపచేయటం.

जागो ग्राहक जागो

మేలుకో వినియోగదారుడా! మేలుకో!

డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా

**అందుకే మేలుకో**
**వినియోదారుడా మేలుకో**

- జి. రామేశ్వర్ రావు
జిల్లా శిక్షణా మేనేజరు,
రంగారెడ్డి జిల్లా.

# గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై కమీషనర్ పంచాయితీ రాజ్ ఆదేశాలు

**సర్క్యులర్ మెమో నెంబరు. 6769/సి.పి.ఆర్. అండ్ ఆర్.ఇ./డి1/2005, తేది: 29/10/2013 ద్వారా**

**వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు ప్రబలకుండ మరియు దోమల వలన వచ్చే జ్వరముల నుండి డెంగ్యూ, చికెన్ గున్యా నుండి గ్రామ ప్రజలను కాపాడటం గ్రామ పంచాయతీ చేపట్టవల్సిన ముందస్తు చర్యల గురించి గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వలన గ్రామీణ ప్రాంతాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన చర్యల గురించి ఈ క్రింది సూచనలు జారీ చేయడమైనది. రాష్ట్రంలోని జిల్లా ప్రజా పరిషత్తుల ముఖ్య కార్యనిర్వహణాధికారులు మరియు, జిల్లా పంచాయతి అధికారులందరు సదరు చర్యలు వెంటనే తీసుకొని ప్రజల ఆరోగ్యమును కాపాడవలసిందిగా ఆదేశించడమైనది.**

పారిశుధ్యలోపం మరియు కలుషిత నీరు వలన వివిధ రకాల అంటువ్యాధులైన అతిసార, మలేరియా, మెదడు వాపు, డెంగ్యూ, చికెన్ గున్యా, మరియు స్వైన్ ఫ్లూ మొదలగు వ్యాధులు ప్రబలే అవకాశం వుంటుందన్న వాస్తవం మనకందరికీ తెలిసిందే, నిరోధమే నివారణ కన్న మిన్న ఆంధ్రప్రదేశ్ పంచాయతి రాజ్ చట్టం 1994 సెక్షన్ 45 ప్రకారం గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం మరియు రక్షిత మంచినీటి సరఫరా చేయుట గ్రామ పంచాయతీల కనీస బాధ్యత.

ప్రత్యేకంగా చికెన్ గున్యా, డెంగ్యూ జబ్బులు దోమలు (ఏడిస్ ఈజిప్టి రకం) కుట్టుట వలన వచ్చే జబ్బులు వాటిని నివారించుటకు రోగల వృద్ధిని అరికట్టడమే సరియైన జవాబు.

- గ్రామాల్లలో మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి మురికి నీరు నిలువ ఉండకుండా, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలి.
- గృహ పరిసర ప్రాంతాలు, రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి చెత్త చెదారం ఊరికి దూరంగా తరలించి కాల్చి వేయలి.
- మురికి కాలువల్లలో, గుంతలయందు క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాలి.
- మంచినీటి పైపులైను లీకేజిని అరికట్టాలి.
- నీటిని బాగా కాచి చల్లార్చి త్రాగవలసిందిగా ప్రజలందరికి దండోరా ద్వారా తెలియజేయలి.
- పబ్లిక్ కుళాయిల వద్ద మరియు చేతి పంపులవద్ద అపరిశుభ్రత లేకుండా చూడాలి మరియు బట్టలు ఉతుకటం, పశువులను కడుగటం, స్నానము చేయటం మొదలగునవి అరికట్టలి.
- పందులను నివాస ప్రాంతాలకు కనీసం 5 కి.మీ, దూరంలో ఉంచుటకు చర్యలు చేపట్టాలి.
- హోటళ్లు, మాంసం మార్కెట్లు, చిరుతిండి అమ్మేబండ్లు, దుకాణాలపై నిఘా వేసి వుంచాలి. వ్యాధులు ప్రబలే అవకాశం వున్నచో తాత్కాలికంగా అలాంటి అమ్మకాలను నిషేదించాలి.
- గ్రామాలలోని కోళ్ల ఫారములు ఉన్నట్లయితే, వాటి యాజమాన్యంతో సంప్రదించి పారిశుధ్య విషయమై వారిని అప్రమత్తం చేయాలి.
- పి.డబ్ల్యు.ఎస్. పథకాలు మరియు మంచినీటి వనరులను / ట్యాంకులను క్రమం తప్పకుండ క్లోరినేషన్ చేయవలెను.

**ఈ దిగువ చూపబడిన అంశములపై స్థానికంగ ప్రచార కార్యక్రమం నిర్వహించాలి.**

- మూతలు వుంచిన ఆహార పదార్థాలనే తినాలి.
- భోజనానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులు సబ్బులతో శుభ్రంగా కడుక్కోవాలి. ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- మలవిసర్జనకు మరుగుదొడ్లనే వాడాలి.
- నీరు నిల్వ ఉంచకుండా దోమలు పెరగకుండా జాగ్రత్త వహించాలి.
- నిరుపయోగంగా వున్న వస్తువులలోనికి నీరు చేరకుండా, చూడడం, చేరితే తొలగించాలి.
- ఇంకుడు గుంటల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.
- మురుగు నీరు ప్రవహించేందుకు ఏర్పాట్లు చేయాలి.
- నీరు నిల్వ ఉంచే పాత్రలు తొట్టెలు ట్యాంకులు, డ్రమ్ములు, బకెట్లపై సరైన రీతిలో మూతలు వుంచాలి.
- కట్టడాలకు సంబంధించిన నీటిని నిల్వ ఉంచకుండా చూడాలి.
- వారంలో ఒక రోజు నీరు నిల్వ ఉంచే పాత్రలను ఖాళీ చేసి, కడిగి అరబెట్టాలి.
- వీలైతే ఇండ్లకు తెరలు, జాలీలు అమర్చుకోవాలి.
- ఇండ్లలో దోమల నియంత్రణకు మందు చల్లించాలి.
- దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు, దోమలను పారద్రోలు పరికరలను ఉపయోగించాలి.
- వ్యక్తిగత శుభ్రత పరిసరాల పారిశుధ్యం పాటించాలి.
- వ్యాధి లక్షణాలను గుర్తించి సకాలంలో వైద్యుని సంప్రదించాలి.

ఎక్కడైనా విరేచనాల సంఘటన దృష్టికి వస్తే, వెంటనే ఆ గ్రామానికి వెళ్లి మొదట కారణాలేంటో విచారించి తగు నివారణ చర్యలను చేపట్టాలి. వెనువెంటనే గ్రామలన్నింటికీ ఒ.ఆర్.ఎస్. ద్రావణం గురించి, ఓ గ్లాసు కాచి చల్లార్చిన నీటిలో పిడికెడు పంచదార, చిటికెడు ఉప్పు కలిపిన ద్రావణం వాడే విధానాన్ని తెలియజేయాలి. అలా వాడేటట్లు అందరిలో అవగాహన తీసుకురావాలి.

ఇట్టి విషయమై ముందస్తు చర్యలు గైకొనుటకు సమస్త గ్రామపంచాయతి కార్యదర్శులకు, గ్రామీణ ఆరోగ్య విషన్ సభ్యులకు, ఇ.ఓ.(పి.ఆర్. అండ్ ఆర్.డి.) లకు, మండల ప్రజా పరిషత్ అధికారులకు, డివిజనల్ పంచాయితి అధికారులకు తగు సూచనలు జారి చేయవలసిందిగా కోరనైనది.

పరిసరాల పారిశుధ్యం గురించి ఉద్యమ రూపంలో విస్తృత ప్రచారంగావించుటకు జిల్లా వైద్యాధికారి మరిము వారి గ్రామ మండల స్థాయి సిబ్బందిని కలుపుకొని సమిష్టిగా వ్యాధి నిరోధక చర్యలపై అవగాహన కల్పించుటకు గ్రామ స్థాయి మండల స్థాయి మరియు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించవలసిందిగా కోరనైనది.

**డి. వరప్రసాద్, ఐ.ఎ.ఎస్., కమీషనరు, పంచాయతీరాజ్**

# దేవుని ఎర్రవల్లి పంచాయతీలో బిఎన్‌విల కార్యక్రమాలు

**దేవుని ఎర్రవల్లి పంచాయతీ పరిధిలో భారత నిర్మాణ వాలంటీర్లు నూతనంగా ఎన్నుకొనబడిన సర్పంచి శ్రీ కె. శ్యామలయ్యతో కలిసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో భాగం పంచుకొంటున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో శ్రీమతి సింధూ బిఎన్‌వి ఉపసర్పంచుగా ఎన్నికయ్యారు. సర్పంచి వెనుకబడిన తరగతులు వారు. ఉపసర్పంచ్ షెడ్యూల్డు కులాలకు చెందినవారు. ఈ దేవుని ఎర్రవల్లి గ్రామంలో సేకరించిన 2011 కులాల గణాంక లెక్కలలో మొత్తం జనాభా 2,500 ఇందులో ఓ.సి.లు 350 బిసి 1250, ఎస్.సి., 875 ఎస్.టి.లు 25 గా నమోదయ్యారు.**

వీరిలో అక్షరాస్యులు 98% భూమిలేని వారు 15 కుటుంబాల వారున్నారు. ప్రతివారికి 1 ఎకరం నుండి 2.1/2 ఎకరాల వరకు ఉన్నవారు 75% మంది ఉన్నారు. ఎక్కువ మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులున్నాయి. ఆధార్ కార్డులు 70 మంది వరకు వచ్చాయి. వీరిలో ఇద్దరు అనాధలుగా ఉన్న వారికి ఉచితంగా రేషన్ ఇవ్వడం జరుగుతుందని పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీనివాసరెడ్డి చెప్పారు.

ఈ గ్రామాభివృద్ధికై బిఎన్‌విలు చురుకుగా పాల్గొని పలుచోట్ల రోడ్లు నిర్మాణం, మరుగుదొడ్లు దాదాపు 40% పూర్తయ్యాయి. యింకా నిర్మాణంలో కొన్ని ఉన్నాయి. చేతి వృత్తులు, పాలు అమ్మకం, తదితర వృత్తులు వారికి బిఎన్‌విలు తమ సహాయ సహకారాలను అందిస్తున్నారు.

*- సి.ఎం.పి*



## సర్పంచ్ తో ములాఖత్ (ఇంటార్వ్యూ)

శ్రీ కె. శ్యామలయ్య దేవుని ఎర్రవల్లి గ్రామ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. అపార్డ్ నుండి శిక్షణ పొంది బిఎన్‌విగా కూడా ఉన్నారు.

➾ *మీరు గ్రామ పంచాయతీ సర్పంచుగా ఎన్నికయ్యాక ఏ విధంగా ఫీలవుతున్నారు?*

☆ గ్రామ సర్పంచ్ అయిన తరువాత చాలా సంతోషంగా ఉంది. గ్రామానికి సేవ చేసే భాగ్యం కలిగింది. ఇంతకుముందు గ్రామానికి సేవ చేయాలని ఉన్నా ఆటంకాలుండేవి. ఈ పదవి లభించడంతో గ్రామానికి ఇతోదికంగా సేవ చేసే అవకాశం కల్గింది.

➾ *ఏ ఏ పనులకు ప్రాధాన్యతనివ్వాలని అనుకుంటున్నారు ?*

☆ ముఖ్యంగా విద్య, వైద్య, ఆరోగ్య, వ్యవసాయం, త్రాగునీరు పారి శుద్ధ్యం ప్రధానంగా చేపట్టే పనులు.

➾ *ప్లాగ్‌షిప్ కార్యక్రమమైన ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.ఎ. ను మీ గ్రామాలో ఏ విధంగా అమలు చేస్తున్నారు ? ఇంతవరకు ఎన్నిదినాలు పని కల్పించారు.*

☆ 100 రోజులు చేయించే వాళ్లం. ఈ సారి 150 రోజులకు పెంచి రైతులకు, వ్యవసాయానికి అనుబంధ పనులను చేపట్టే వీలు కల్పించి బాగా చేయించగల్గుతున్నాం.

➾ *మీ ఊరులో పెన్షన్‌లు ఎన్ని ఉన్నాయి. సమయానికి వెల్లిస్తున్నారా?*

☆ ......... ప్రతి నెల మొదటి వారంలో సమయానికి అందిస్తున్నాం.

➾ *మహిళా సంఘాలు పనిచేస్తుంటే వాటి గూర్చి తెలపండి.*

☆ 28, వి.ఓ.హెచ్.జి. లు పనిచేయటం ప్రారంభమైనప్పటి నుండి ఐక్యమత్యం పెరిగి పొదుపు చేసి బ్యాంకులో జమ చేసి బ్యాంకు అప్పు పొంది రివాల్వింగ్ చేసుకుంటు వ్యవసాయ అనుబంధంతో పాడి, కోళ్ళ, కూరగాయలు అమ్మకం, ఇతర ఆదాయ వృత్తి పనులు సామర్థ్యంతో చేనుకుంటూ, ప్రధానంగా మద్యపాన నిషేదం కోసం అధికంగా పనిచేస్తున్నారు.

➾ *మీ పంచాయితీ బడ్జెట్ ఎంత ?*

☆ సుమారు 12 లక్షలు

➾ *ఏ విషయానికి ప్రాముఖ్యతనిస్తున్నారో వివరిస్తారా?*

☆ గుట్కా, పొగ పీల్చడం మద్యపాన నిషేధం వాడకం నిషేధించడం సేంద్రీయ వ్యవసాయంపై ఆసక్తి పెంచి, అమలు పర్చడం.

➾ *మీ భవిష్యత్తు కార్యక్రమాలు ఏమిటి ?*

☆ సంపూర్ణ గ్రామ అభివృద్ధి సాధించి, నిర్మల్ పురస్కార అందుకోవడం, ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయటానికి సిద్ధంగా ఉన్నాను.

*- జి. రామేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా*



Sthanika_BW_Dec13.indd 23 02/12/13 3:43 PM

# గ్రామ పంచాయతీలు - పది ప్రశ్నలు

**1. సర్పంచ్ యొక్క అధికార బాధ్యతలను గురించి తెలియజేయండి?**

- క్రమంతప్పకుండా గ్రామపంచాయితీ సమావేశాలు నిర్వహించడం.
- గ్రామ పంచాయితీ తీర్మానాలు అమలు చేయడం.
- గ్రామపంచాయితీ సిబ్బంది మీద నియంత్రణతో ప్రజలకు సౌకర్యాలు కల్పించడం.
- చట్టరీత్యా, నియమావళి మేరకు సంక్రమించిన అధికార బాధ్యతలు నిర్వహించడం.
- సంవత్సరానికి కనీసం రెండు సార్లు గ్రామసభ జరపడం.
- గ్రామ పంచాయితీ పరిధిలో పనిచేసే అధికారుల వద్ద నుండి పరిపాలనా సంబంధమైన సమాచారం తెప్పించడం.
- పంచాయితీ విద్యా కమిటి, స్వయం సహాయక సంఘాల సమావేశాలకి హాజరయి తగు సూచనలివ్వడం.
- గ్రామపంచాయితీలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం.
- ప్రభుత్వం నిర్వహించే శిక్షణా కార్యక్రమాలకి హాజరవడం.

**2. గ్రామ పంచాయితీ వార్డు సభ్యుల అధికార బాధ్యతలను గురించి తెలియజేయండి?**

- గ్రామ పంచాయితీ వార్డు సభ్యుల యొక్క అధికార బాధ్యతలు చట్టరీత్యా 28వ సెక్షనులో విశదీకరించబడ్డాయి.
- గ్రామ పంచాయితీ అంటే సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అనే స్ఫురణతో వ్యవహరించాలి.
- గ్రామ పంచాయితీ నిర్వహించే ప్రతి సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలి. తన వార్డులోని ప్రజల అవసరాలను గురించి అవగాహన కలిగి ఉండాలి.
- పంచాయితీ సమావేశంలో తన వార్డు సమస్యలను గుర్తించి చర్చించాలి.
- సమిష్టిగా గ్రామాభివృద్ధికి చెందిన నిర్ణయాలలో భాగస్వామికావాలి.
- గ్రామ పంచాయితీకి చెందిన ఏదైనా సమాచారం పొందవచ్చు. రికార్డులు పరిశీలించవచ్చు.



- అవసరమైనప్పుడు సహచర సభ్యులతో అభ్యర్థన సమావేశాన్ని ప్రతిపాదించవచ్చును.
- వార్డు సభ్యుల కోసం నిర్వహించబడే అన్ని శిక్షణా కార్యక్రమాలకు హాజరు కావాలి.

**3. గ్రామ పంచాయితీ తప్పనిసరిగా నిర్వహించవలసిన విధులేమిటి?**

గ్రామపంచాయితీ ముఖ్యంగా పారిశుద్ధ్యం, లైటింగ్, అంటువ్యాధుల నివారణ, త్రాగు నీటి సరఫరా వంటి సేవలు అందించాలి. అంతేకాక ఈ క్రింది విధులు కూడ నిర్వహించాలి.

- పంచాయితీ ఆధీనంలో వున్న భవనాలు, రోడ్లు, కాలువల నిర్మాణం, నిర్వహణ.
- పబ్లిక్ రోడ్లలోను, ప్రదేశాలో లైట్లు ఏర్పాటు.
- మురుగునీటి కాలువల నిర్మాణం వాటి నిర్వహణ.
- వీధులను శుభ్రం చేయించడం, పంచాయితీ పరిధిలో ప్రజారోగ్యానికి భంగం కలుగకుండా పారిశుద్ధ్య నిర్వహణ.
- దహన వాటికలు, శ్మశాన ఏర్పాటు, నిర్వహణ, అనాధ ప్రేత సంస్కారం.
- అంటు వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం.
- బందెల దొడ్లు స్థాపన, నిర్వహణ.
- జనన మరణాలు తప్పనిసరిగా నమోదు చేయడం.
- వివాహాలు రిజిస్ట్రేషన్ చేయడం.

**4. గ్రామపంచాయితీ ఐచ్ఛికముగా నిర్వహించవలసిన విధులేమిటి?**

గ్రామపంచాయితీ ఆర్థిక స్థోమతకు లోబడి 46వ సెక్షను ప్రకారం 26 రకాలైన విధులు నిర్వహించవచ్చును. వాటిలో ముఖ్యమైనవి.

- పూర్వ ప్రాథమిక, వయోజన విద్యను ప్రోత్సహించడం.
- కుటీర పరిశ్రమలు, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం.
- కరువు, విపత్తుల సమయాల్లో పునరావాస కేంద్రాల ఏర్పాటు.
- గ్రంథాలయాల స్థాపన, నిర్వహణ.
- స్థానిక ఉత్సవాల నిర్వహణ, నియంత్రణ.
- శ్రమదానం కోసం స్వచ్ఛంద శ్రామికులను ప్రోత్సహించడం.
- ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, మేలురకం వంగడాలను ప్రవేశపెట్టడం.
- అస్పృశ్యతను నివారించి సామాజిక చైతన్యం సాధించడం, ప్రజల ఆరోగ్యానికి హేతువులైన మత్తుపానీయాలను నియంత్రించడం.
- ప్రజల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన ఇతర కార్యక్రమాల నిర్వహణలో తోడ్పాటు.

**5. గ్రామ పంచాయతీ వ్యవస్థలో గ్రామ సభ ప్రాముఖ్యతను తెలపండి?**

- పంచాయితీరాజ్ చట్టంలోని 6వ సెక్షన్ గ్రామ సభ గురించి

తెలియజేస్తుంది. 'గ్రామ సభ' అనేది ఒక సమావేశం కాదు. అది కూడా గ్రామపంచాయితీ, మండల ప్రజాపరిషత్‌ల వలె గ్రామ పంచాయితీలోని ఓటర్లు అందరూ సభ్యులుగా ఉండే ఒక సంస్థ. చట్ట ప్రకారం గ్రామసభకు స్పష్టమైన అధికారాలు, విధులు ఇవ్వబడినాయి.

గ్రామ పంచాయితీతోపాటు 'గ్రామ సభ' ఆవిర్భావమవుతుంది.

**6. గ్రామ సభ సమావేశాలలో గ్రామ పంచాయితీ ప్రవేశ పెట్టవలసిన అంశాలేమిటి?**

గ్రామ సభ గ్రామశాసన సభవంటిది. గ్రామ సభ సమావేశాలలో ప్రవేశపెట్టవలసిన అంశాలు:

- గ్రామపంచాయితీ సాంవత్సరిక లెక్కలు, ఆడిట్ నివేదిక.
- గత సంవత్సరపు పరిపాలనా నివేదిక.
- చేపట్టబోయే పనుల వివరాలు.
- కొత్త పన్నులు వేయడానికి లేక ప్రస్తుతం పన్నులు పెంచేప్రతిపాదనలు.
- లబ్ధిదారుల ఎంపిక, పథకాల నిర్మాణాలు చేపట్టే ప్రదేశం ఎంపిక చేసే ప్రతిపాదనలు.
- పంచాయితీ వ్యవసాయోత్పత్తుల ప్రణాళిక.
- పంచాయితీకి దాఖలు పడిన సామూహిక భూములు, పోరంబోకు భూముల వివరాలు
- ఆడిట్ నివేదిక నకలు, బడ్జెట్‌నకలు
- పన్నుల బకాయిదారుల జాబితా

**7. గ్రామ పంచాయితీ సమావేశాలకి సంబంధించి. ఏ ఏ రిజిష్టర్లు నిర్వహించాలి. అవి ఎవరి ఆధీనంలో ఉండాలి?**

గ్రామ పంచాయితీ సమావేశాల నిర్వహణ కోసం మూడు రిజిష్టర్లు నిర్వహించాలి.

1. అజెండా పుస్తకం
2. సభ్యుల హాజరు రిజిష్టరు
3. తీర్మానాల రిజిష్టరు

ఇవి పంచాయితీ కార్యకలాపాలకి అద్దం పట్టే ముఖ్యమైన రిజిష్టర్లు. ఇవి పంచాయితీ కార్యదర్శి ఆధీనంలో భద్రపరచాలి.



**8. గ్రామ పంచాయితీ నిధి అంటే ఏమిటి?**

వివిధ ఆదాయ వనరుల ద్వారా గ్రామ పంచాయితీ ఖాతాకు జమకూడిన మొత్తాన్ని గ్రామ పంచాయితీ నిధి అంటారు. ఈ నిధిని నియమనిబంధనలకులోబడి గ్రామ పంచాయితీ కార్యకలాపాల నిర్వహించడానికి సర్పంచ్ డ్రాచేస్తారు. ఈ నిధిని ఈ క్రింది విధంగా ఖర్చు చేయాలి.

| | | |
|---|---|---|
| సిబ్బంది జీతభత్యాలు | : | 30% |
| పారిశుద్ధ్యం | : | 15% |
| వీధి దీపాలకి | : | 15% |
| నీటి సరఫరా | : | 15% |
| రోడ్లు డ్రైన్లు | : | 20% |
| ఇతర అంశాలకి | : | 5% |
| | | 100% |

**9. గ్రామపంచాయితీ బడ్జెట్ విధి విధానాలు తెలియజేయండి?**

గ్రామ పంచాయితీ (కార్యదర్శి) ప్రతిసంవత్సరం రాబోయే సంవత్సరంలో పంచాయితీకి రాగల ఆదాయము, ఖర్చులు వివరాలతో నిర్ణీత నమూనాలో బడ్జెట్ తయారు చెయ్యాలి. ఆ బడ్జెట్‌ని గ్రామ పంచాయితీ పరిశీలనకి ప్రవేశపెట్టాలి. గ్రామ పంచాయితీ ఆ బడ్జెట్‌ను ఒక నెలలోపు తగు మార్పులు, చేర్పులతో ఆమోదించాలి.

ఒకవేళ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను గడవులోపల పంచాయితీ ఆమోదించకపోతే, బడ్జెట్‌ను సంబంధిత డివిజనల్ పంచాయితీ ఆఫీసర్‌కు పంపాలి.

డివిజనల్ పంచాయితీ అధికారి ఒక నెలలోపు తగు మార్పులతో బడ్జెట్‌ను ఆమోదించి గ్రామపంచాయితీకి పంపాలి.

బడ్జెట్ ఆమోదం లేకుండా పంచాయితీ నిధి నుండి ఎటువంటి ఖర్చు చేయడానికి అవకాశం లేదు.

సంవత్సరం మధ్యలో ఆమోదించబడిన కేటాయింపులు మార్చాల్సి వచ్చినట్లయితే, తగు ప్రతిపాదనలతో డివిజనల్ పంచాయితీ అధికారి ఆమోదం పొందాలి.

**10. పారిశుద్ధ్య నిర్వహణకోసం గ్రామపంచాయితీ చేపట్టవల్సిన కార్యక్రమాలేమిటి?**


- వీధులలోని చెత్త చెదారాలు ఊడ్పించడం.
- మురుగు కాలువలు శుభ్రంచేయడం.
- గ్రామంలో మురికి నీటి గుంటలను పూడ్పించటం, పెద్ద గుంటలైతే దోమలు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకోవడం.
- మంచినీటి వనరుల దగ్గర శుభ్రంగా ఉంచడం.
- గ్రామంలో చెత్తా చెదారాలు వ్యర్థపదార్థాలని డంపింగ్ యార్డ్‌కి తరలించడం మార్కెట్లు, బస్టాండుల దగ్గర పారిశుద్ధ్య నిర్వహణ కోసం సున్నం బ్లీచింగ్ చల్లించడం.
- పంచాయితీ పరిధిలో ప్రజారోగ్యానికి హానికలిగించే తుప్పలు, పొదలు తొలగించడం.
- ప్రజలతో స్థానిక పాఠశాలలో పారిశుద్ధ్యం గురించి విస్తృతమైన ప్రచారం ద్వారా చైతన్యం కలిగించడం.
- నిధుల లభ్యతను బట్టి దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం. ■

# ఆంధ్రులపాలిట అన్నదాత – సర్ ఆర్థర్ కాటన్

**పరవళ్లు తొక్కుతూ విలయ విధ్వంసనం కావిస్తున్న గోదావరికి ఆనకట్ట కట్టించి ఆ నీటిని కాలువల ద్వారా మళ్లించి లక్షలాది ఎకరాల బీడుభూములను పచ్చని పంట పొలాలుగా తీర్చి తెలుగు ప్రజల మన్నన లందుకొన్న అన్నదాత సర్ ఆర్థర్ కాటన్.**

ఆనకట్ట, కాలువల నిర్మాణం అంతా పూర్తి అయింది. పొలాలకు పుష్కలంగా నీరు అందుతోంది. పచ్చని పైర్లతో పొలాలు కళకళలాడు తున్నాయి. సస్యశ్యామలమైన ఆ ప్రాంతాన్ని కళ్ళారా చూడాలన్న ఆకాంక్షతో కాటన్ దొర పడవ ద్వారా కొన్నాళ్ల ప్రయాణం చేశాడు ధాన్యలక్ష్మి తాండవించిన ఆ పొలాలను చూచి, తన జన్మ సార్థకమైందని ఆనందించాడు ఆర్థర్ కాటన్.

ధవళేశ్వరం నుండి తాళ్లరేవు దాకా కాలువకు చేరువగా వున్న గ్రామం కపిలేశ్వరపురం, అదొక జమీందారి గ్రామం. చేరువలో అరవై ఇళ్ల అగ్రహారంగా కూడా వుంది... అక్కడ వేద విద్యాపారంగతులు, సోమయాజులు, వైదికాచార సంపన్నులు ఉండేవారు.



వేకువనే లేచి గోదావరి కాలువలో స్నానం చేస్తూ, 'కాటన్ దొరస్నాన మహం కరిష్యే' అంటూ బిగ్గరగా సంకల్పించి చెప్పుకొంటూ స్నానం చేస్తున్నారు. ఆ సమయానికి సరిగా కాటన్ దొర పడవ ఆ రేవు సమీపంలో చేరింది. 'కాటన్ దొర' అని తన పేరును విన్న కాటన్ ఆశ్చర్యంతో, ఆ పండితులు ఏమంటున్నారు కనుగొని రావలసిందిగా తన నౌకరును బ్రాహ్మణుల వద్దకు పంపాడు.

నౌకరు వాళ్ల వద్దకు వెళ్లి ప్రశ్నించగా. "అయ్యా, కాటన్ దొర గొప్ప ఇంజనీర్. ఆ మహానుభావుడు కాలువలు త్రవ్వించినందు వల్లనే, పొలాలకు, స్నాన పానాదులకు ఎంతో సౌకర్యం ఏర్పడింది. రోజా స్నానం చేసేటపుడు, ఆ మహానుభావుని తలచు కొనే సంకల్పం చెప్పుకొంటాం అన్నారు. నౌకరు ద్వారా అసలు సంగతి తెలుసుకొన్న కాటన్ దొర సంతోషంతో రేవుదగ్గరికి వెళ్లి ఒక్కొక్కరికి పది రూపాయల సంభావన ఇచ్చి వారికి కృతజ్ఞతలు తెలిపాడు దొర.

కాటన్ దొర పట్ల ప్రజలలో గౌరవభావం పెరిగింది. సమర్థుడైన అధికారిగానే కాక, నిరుపేదల ఆశాకరణమైనాడాయన. ఎందరో బీదల ఇళ్లకు వెళ్లి వారి పిల్లలకు ఆట బొమ్మలు మిఠాయి పొట్లాలు, ఇచ్చి వారి ముఖాలలో సంతోషాన్ని చూచి ఆనందించేవాడు.

కాటన్ దొర బంగళాలో, వంట పనికి, బట్టలు ఉతికేవారికి తోట పని చేయడానికి, బంగాళా శుభ్రంగా వుంచడానికి పని మనుషులు ఉండేవారు. వాళ్లు ఒకరి పని మరొకరు చేయనిచ్చేవారు కారు. బంగళా శుభ్రం చేసే పనులన్నింటికీ ఒకే పనిమనిషి వుండేది.

ఒకనాడు లచ్చి కాటన్ దొర భార్య ఎలిజబెత్‌ను అర్ధ రూపాయ ఇవ్వమని అడిగింది. ఎందుకు అని దొర సాని అడిగింది. కారణం చెప్పకుండా, దొరసాని కాళ్లపై పడి బ్రతిమాలింది..

దొరసాని, "లచ్చి, నీ నెల జీతం 3 రూపాయలే కదా, మరి ఇట్లా అడ్వాన్సులు తీసుకొంటే, నెలాఖరుకు నీకేం మిగులుతుంది. నీవేం చేసినా ఇవ్వను పో" అంది దొరసాని. కాని లచ్చి మరీ, మరీ బ్రతిమాలు కొంది. ఎలిజబెత్ విసుగెత్తి లచ్చికి అర్ధ రూపాయి ఇచ్చింది. లచ్చి రాజమండ్రి వెళ్లి అర్ధరూపాయి ఇచ్చి చిన్న పాపను తెచ్చుకొంది.

మరుసటి రోజు, పాపతో పాటు, దొరసాని వద్దకు వెళ్లి "అమ్మగారూ, మీరిచ్చిన అర్ధ రూపాయతో ఈ పాపను కొన్నాను" అన్నది. దొరసాని ఆశ్చర్యపడింది. డబ్బు కోసం కన్న బిడ్డలను అమ్ముకొనే. ఆ కాలం దుస్థితి చూసి ఎలిజబెత్ ఎంతో బాధపడింది.

**కాటన్ దొరను గురించిన మరి కొన్ని ముఖ్యాంశాలు :**

ఆర్థర్ కాటన్ 1803 మే 15న ఇంగ్లాండులో కాంబర్ మీర్ అబి అన్న ఊళ్లో పుట్టాడు. తండ్రి పేరు హెన్రీ కాల్వలీ కాటన్... ఆర్థర్ ఆ కుటుంబంలో పదవ కుమారుడుగా పుట్టాడు. చిన్నప్పటి నుండి, వాన వచ్చినపుడు కాగితంతో పడవలు చేసి, వాననీటిలో వదలుతుండే వాడు. పెద్ద వాడై ఇంజనీరింగ్ చదివాడు. ఈస్టిండియా కంపెనీలో ఉద్యోగిగా మద్రాసు వచ్చాడు. మద్రాసు రాష్ట్రంలో కోయంబత్తూరు, తిరునల్వేలి తంజావూరు పట్టణాల్లో ఎనిమిదేళ్లు పనిచేసి చెరువుల నిర్వహణ మరమ్మతులు చేశాడు. నీటి పారుదల పథకాల శాఖ ప్రత్యేక అధికారిగా పనిచేశాడు. తంజావూరు జిల్లాను వరదల బాధ లేకుండా అక్కడక్కడ కాలువలు త్రవ్వించి నీటిని పొలాలకు మళ్ళించాడు.

గోదావరిపై ఆనకట్టని నిర్మించిన విషయం ఇదివరకే చెప్పాను.

తర్వాత కృష్ణానదిపై నీటికి విజయవాడ వద్ద ఆనకట్ట కట్టించాడు. ఆనాడు చిన్న ఊరుగా వుండిన బెజవాడ (విజయవాడ), సాగు నీటి సౌకర్యాలలో సంసిద్ధత కావటానికి కారకుడు కాటన్ దొర.

కాటన్ నిరంతరం పరిశోధనలు చేసేవారు. 84 ఏళ్ల వయసులో కూడా వ్యవసాయంలో పరిశోధనలు సాగించాడు. జాతి మత విభేదాలకు అతీతంగా ప్రజాసేవ చేశాడు. భారత దేశంలో ఏటా మే, 15 తేదీన భారత ఇంజనీర్ల సంస్థ ఆయన జన్మదినోత్సవాన్ని జరుపుకొంటారు. జీవితాంతం ప్రజల మేలు కొరకు సేవలందించిన మానవోత్తముడు సర్ ఆర్థర్ కాటన్ 1899 జులై 24వ తేదీన శ్వాస వదిలాడు.

- జానమద్ది హనుమచ్ఛాస్త్రి
*విశ్రాంత అధ్యాపకులు*



Sthanika_BW_Dec13.indd 29 02/12/13 3:43 PM

# నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం - మదర్ థెరిసా

**మదర్‌థెరిసా 26.08.1910 యుగోస్లావియోలోని స్కోపీలో జన్మించారు. పేరు ఆగ్నేస్ గోన్‌జా బోయాజీవు ఆల్‌బేనియన్ భాషలో గులాబి మొగ్గ లేదా చిన్న పువ్వు అని ఈ పేరుకి అర్థం. తండ్రి భవన నిర్మాణ కాంట్రాక్టరు. తండ్రి అకాల మరణంతో, చాలా సహన పరురాలయిన తల్లి డోనా ఫైత్ బెర్నెమ్ చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ కుటుంబాన్ని నడిపేవారు.**

కుటుంబంలో అందరి కంటే చిన్నది గోన్‌జా-చిన్నప్పుడు ఎర్రగా బొద్దుగా అందంగా వుండేవారు. పరిశుభ్రంగా, శుభ్రంగా వుండేవారట. అంటే పువ్వు పుట్టగానే పరిమళించినట్లు ఎవరికి, ఏ సాయం చేయడానికైనా సిద్ధంగా వుండేవారట. మదర్‌కు పుట్టుకతోనే సాయం చేసే గుణం అబ్బింది.

*'ప్రార్థించే చేతులకన్నా సేవించే చేతులు మిన్న'* అనే మాటకు మారు రూపం - మదర్



12 సంవత్సరాల వయస్సులోనే 'నన్'గా వుండడానికి నిశ్చయించుకున్నారు. 1928 సెప్టెంబరు 28న కుటుంబాన్ని వదలి బెంగాల్‌కు బయలుదేరారు. ఏడు వారాలు ఓడలో ప్రయాణించి కలకత్తా చేరారు. 18 సంవత్సరాల వయసులోనే ఇల్లు వదలి కలకత్తా చేరి 'సిస్టర్స్ ఆర్ట్ లొరెటో'లో మిషనరీగా చేరారు. భారతదేశానికి వచ్చి హిమాలయాలలోని డార్జిలింగ్‌లో మతకన్యగా శిక్షణ పొంది జీవితాన్ని ప్రారంభించారు. ఆగ్నేస్ బెంగాలీ, హిందీ, ఇంగ్లీషు భాషలను నేర్చుకున్నారు.

పేదరికం, పవిత్రత, విధేయత అనే మూడు నియమాల సమూహమే మదర్.

వినయ సంపన్నత ఈవిడ సొత్తు. ఆవిడకు ఏది తనది అన్నట్లుగా వుండదు. త్యాగబుద్ధిలో ఆమెకు ఎవరు సాటి రారు. దాతృత్వం నిండిన మహిళ. ఎప్పుడూ చాలా నిబ్బరంగా వుండే వినయ సౌశీల్యం ఈమె సొత్తు. సర్వదా నిరాడంబరంగా వుండే గొప్ప స్వభావం.

1928లో ఐర్లాండ్‌లో ఇంగ్లీషులో శిక్షణ పూర్తి చేసుకొని కలకత్తా శివారు సెంటర్లోని మేరి స్కూల్లో టీచర్‌గా పనిచేశారు. ఈ పాఠశాల లొరెట్ కాన్వెంట్‌లో ఓ భాగం. మొదట్లో టీచర్‌గా, తర్వాత 1944 నుంచి ప్రిన్సిపాల్‌గా పనిచేశారు.

1942-43లో యుద్ధమూ, తర్వాత మహా కరువు సంభవించాయి. యుద్ధ సైన్యం రవాణా వ్యవస్థను తన చేతుల్లోకి తీసుకుంది. జపాన్ దాడి వల్ల బర్మా నుంచి వచ్చే ధాన్యం రాక పోవడంతో, ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. రైతులు భూములు అమ్ముకోవడం మొదలు పెట్టారు. లక్షల సంఖ్యలో ఆకలి చావులు మిన్నుముట్టాయి.

ఈ సమయంలోనే - స్వాతంత్ర్యం కోసం గాంధీజీ సారధ్యంలో ఉద్యమాలు తీవ్రరూపం దాల్చాయి. 1946 ఆగస్టు 16న కలకత్తా మైదానంలో ముస్లిం లీగ్ పెద్ద బహిరంగసభ నిర్వహించింది. హిందువులకు, ముస్లింలకు మధ్య రక్తసిక్తమైన ఘర్షణలు చెలరేగాయి. తరువాత స్వాతంత్ర్యం వచ్చింది. ముస్లింలకు ప్రత్యేక రాజ్యం ఏర్పడింది. విపరీతమైన వలసలు ప్రారంభమయ్యాయి. తూర్పు పాకిస్థాన్ నుండి బెంగాల్‌కు తరలి వచ్చే వారి సంఖ్య ప్రతిరోజూ లక్షలలో మారుతూ వచ్చింది.

మత విద్వేషాలు, వలసలు, లక్షలాది మంది శరణార్థులతో కలకత్తా నగరం కాలుమోపను వీలుగానంతంగా నిండిపోయింది. ఎటువైపు చూచినా, పూరిపాకలతో కూడిన మురికి వాడలు నిండిపోయాయి. కలకత్తా నగరం ఆకలి కేకలతో మురికి కూపాల నిలయంగా, భయంకరంగా తయారైంది.

మదర్ పాఠశాల నుంచి చూస్తే కనపడే మోతీ ఘాట్ క్షణాల మీద దుర్భలంగా మారిపోయింది.

'లొరెట్ నన్'గా గాక ప్రజలలోకి వెళ్ళి వారికి సేవ చేయాలని, వీధుల్లో అంత మంది కూడు, గుడ్డ లేకుండా పడి వున్నారని బాధపడుతూ, సామాన్యమైన వ్యక్తిగా సాంఘిక సేవకురాలిగా మురికి వాడల్లోని ప్రజలకు సేవ చేయడానికి ఆమె బయటకు వచ్చేశారు.

1948 నుండి పూర్తిగా నిరుపేదల కోసం సేవచేసే కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రారంభించే ముందు తన 'నన్' బట్టలు విసర్జించి తెల్లచీర ధరించారు. అది కూడా నీలం అంచు తెల్ల చీరలు, వాటి మీద శిలువ, జపమాల, తనవెంటవున్న సేవా కార్యకర్తలకు కూడా మూడు చీరలే, చిరిగితే వాటినే తను స్వయంగా కుట్టుకొని, కట్టుకునే వారు.

మురికి వాడల్లో ప్రత్యేకంగా తిరిగేవారు - పిల్లల కొరకు భిక్షాటన చేసి అనాథ పిల్లలకు పెట్టేవారు. భిక్షాటనలో మదర్‌ని ఛీ కొట్టి, నీచంగా తిట్టిన సందర్భాలు చాలా వున్నాయి. తిట్టినా కూడా సహనంగా వుండి, వారి వద్ద భిక్ష స్వీకరించి పిల్లల ఆకలి కడుపులు నింపేవారు. ఒంటరి స్త్రీలు, అనాథలను అక్కున చేర్చుకున్నారు. అందరూ ఛీకొట్టి, తరిమివేసే కుష్ఠు వ్యాధిగ్రస్తులను కూడా చేరదీసి, వారి పుండ్లు శుభ్రపరచి, మందులు వేసి, పరామర్శించి ప్రేమతో చూసుకొనేవారు. తన అనుచర మహిళలు కూడా వీరి పట్ల దయగా వ్యవహరించే విధంగా వారిని మార్చేవారు. సదా చిరునవ్వుతో అందరిని పలుకరించే గొప్ప ఆదర్శ మహిళ మదర్ థెరిసా.

'ప్రపంచంలో టి.బి, లెప్రసీలు కాదు జబ్బులు. ఇవి బాహ్యంగా కనిపించేవి. ప్రేమించలేక పోవడం, కష్టాలలో వున్న వారిని జాగ్రత్తగా చూడకపోవడం, జబ్బుతో వున్న వారిని వదిలి వెళ్ళిపోవడమే కనిపించని నిజమైన జబ్బులు' అనేది వీరి భావన. ఈ మానసిక రుగ్మతలు మాపడం చాలా సహనంతో కూడుకున్న పని అని చెప్పేవారు. "చాలా మంది ఆకలితో, ఆహారం లేక మరణిస్తున్నారు. ఇంకా కొంత మంది ప్రేమ రాహిత్యమనే ఆకలితో అలమటిస్తున్నారు. ఈ అభాగ్యులను ప్రేమించే



Sthanika_BW_Dec13.indd 30 02/12/13 3:43 PM



వారు లేరు. కొద్దిపాటి ప్రేమను కూడా నోచుకోలేక మరణిస్తున్నారు. దీనిని రూపుమాపాలంటే ఈ అభాగ్యుల్ని ప్రేమించాలి'' అనేవారు.

ఎక్కడ మురికి వాడలుంటే అక్కడికి వెళ్ళిపోయేవారు. యుద్ధాలు జరిగినా నష్టాలు సంభవించి, అనాథలు అయిన వారి స్థలాలకెళ్ళి సేవ చేసేవారు.

''నా రక్తం అల్బేనియన్‌ది, నా పౌరసత్వం హిందూ దేశం'' అనేవారు.

విస్తృతమైన వీరి సేవలను బెంగాల్ మాత్రమే గాక దేశమంతా గుర్తించసాగింది. ప్రపంచమంతా మదర్‌వైపు చూపులు తిప్పి - ప్రశంసలు కురిపించసాగింది.

1990 నాటికి నూటికి పైగా దేశాల్లో 456 కేంద్రాల్ని స్థాపించారు. 124 పాఠశాలల్లో 20 వేల మంది మురికివాడల పిల్లలకు చదువు చెప్పారు. 90 వేల కుష్ఠు రోగులకు చికిత్స చేశారు. 17048 మంది వికలాంగులకు సేవలందించారు. 6 ఎయిడ్స్ కేంద్రాల్లో 661 మంది చేరారు.

మదర్ ఎక్కడికెళ్ళినా ప్రపంచాధిపతులు, దేశాధిపతులు సాదరంగా ఆహ్వానించి, తమ సహకారం అందించేవారు. ఉదాహరణకు :

1. ఫ్రాన్స్ అధ్యక్షుడు - మిట్టరాన్
2. బ్రిటిష్ ప్రధానమంత్రి - మార్గరెట్ థాచర్
3. బెల్జియం రాజు
4. స్పెయిన్ రాజు
5. అమెరికా అధ్యక్షుడు జార్జీ బుష్
6. పాకిస్థాన్‌లో జనరల్ జియా ఉల్ హుక్

బంగ్లాదేశ్‌లో తీరప్రాంతంలో పెను తుపాన్ అల్లకల్లోలం సృష్టించటంతో దాదాపు 3,00,000 మంది జనం చనిపోయినట్లు తెలిసి, అక్కడ సేవ చేయటానికి గుండెజబ్బుతో బాధపడుతూ కూడా మదర్ వెళ్లారు. ఆమె అక్కడ సేవలు అందిస్తున్నన్ని రోజులు బంగ్లాదేశ్ ప్రధానమంత్రి బేగం ఖలీదజియా మదర్ వెంటవున్నారు.

కాథలిక్ మతాధిపతి జాన్ పాల్‌తో సుహృద్భావ - సంబంధాలు కల్గి వుండేవారు. పోప్‌కు ఆవిడంటే గొప్ప గౌరవం.

ఎప్పుడు కావాలంటే అప్పుడు స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీని, వారి పుత్రుడు రాజీవ్‌గాంధీని కలుసుకునేవారు.

''ఆవిడ్ని కలుసుకోవడంతో ఎంతో వినయంగా వున్న భావన కలుగుతుంది. మార్దవం, ప్రేమశక్తి ఎంత ఘనమైనవోనన్న అనుభూతి కలుగుతుంది'' అని ఇందిరాగాంధీ అనేవారు.

మదర్‌కు ఏ యూనివర్సిటీ చదువులు లేకున్ననూ వివిధ యూనివర్సిటీలు డాక్టరేట్‌లతో సత్కరించాయి.

| | |
|---|---|
| 1. కేంబ్రిడ్జి యూనివర్సిటీ | - డివినిటీ గౌరవ డిగ్రీ |
| 2. శాన్‌డియాగో యూనివర్సిటీ | - హ్యూమెన్ లెటర్ |
| 3. హార్వర్డ్ యూనివర్సిటీ | - గౌరవ డాక్టరేట్ ఆఫ్ లా |
| 4. మద్రాసు యూనివర్సిటీ | - గౌరవ డాక్టరేట్ ఆఫ్ లా |

5 శాంతి కేతన్ విశ్వ భారత యూనివర్సిటీ- గౌరవ డాక్టరేట్

అసంఖ్యాక పత్రికలు తమ వార్షిక ఎంపికల్లో 'మేటి మహిళ'గా ఎన్నుకున్నాయి.

'గుడ్‌హౌస్ కీపింగ్' అన్న పత్రిక మూడు సంవత్సరాలు వరుసగా 'మోస్ట్ అడ్మైర్డ్ వుమెన్'గా ప్రకటించింది.

భారతదేశం, స్వీడన్‌లు ఆవిడ బొమ్మతో తపాలా బిళ్ళ విడుదల చేశాయి.

అమెరికా ప్రెసిడెంట్ రీగన్ ద్వారా 'మెడల్ ఆఫ్ ఫ్రీడంను' అందుకున్నారు.

"If you judge the people, you have no time to love them" అనేవారు. ప్రపంచ వ్యాప్తంగా మదర్‌కు 4,00,000 సహకర్తలు వుండేవారు.

**అవార్డులు**

1. 1962 జనవరి 26న భారత ప్రభుత్వం గౌరవ పురస్కారంగా పద్మశ్రీ అవార్డు నిచ్చింది.
2. తర్వాత రామన్ మెగసేసె అవార్డు నందుకున్నారు.
3. జోసఫ్, కెన్నడీ ఫౌండేషన్ అవార్డు (మానసిక వ్యాధుల గురించి పరిశోధన చేయడం ఈ ఫౌండేషన్ పని)
4. 1983న బ్రిటీష్ రాణి ఇచ్చిన- 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'
5. 1977లో ప్రిన్స్ ఫిలిప్- కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయము తరపున గౌరవ డాక్టరేట్ ఆఫ్ డివినిటి ప్రదానం చేసారు.
6. 1979లో డిసెంబరు 10న నోబెల్ శాంతి బహుమతి పొందారు.
7. భారత ప్రభుత్వం 'భారత రత్న' అవార్డు ప్రకటించింది.

*''మౌనానికి ఫలితం ప్రార్థన*
*ప్రార్థనకు ఫలితం విశ్వాసం*
*విశ్వాసానికి ఫలితం ప్రేమ*
*ప్రేమకు ఫలితం సేవ - సేవకు ఫలితం శాంతి''*

**- మదర్‌థెరిసా**

ఇవి మదర్‌థెరిసా విజిటింగ్ కార్డు మీద ముద్రించబడి వుండే వాక్యాలు.

భారతదేశానికి వచ్చి భారతీయులకు మదర్ చేసిన సేవ అనంతం. అపూర్వమైన వారి సేవలకు ప్రపంచ దేశాలన్నీ వారి సరసన నిలిచాయి. మదర్ శ్రమ పూరిత జీవితానికి నిదర్శంగా వారి వేళ్ళు చివికి వంకరపోయినట్లుగా వుండేవి. సాదా కాటన్ చీరలో ఆవిడ అతి సాధారణంగా ఉండేవారు. ప్రజలకు అసాధారణ సేవలందించిన పూజ్యురాలు. గొప్ప మానవతావాది. బెంగాల్ ప్రజలు 'బెంగాల్ మాత' అని సంబోధించడం ఆవిడ దయా హృదయానికి ఒక తార్కాణం.

*- ఎన్. రాజేశ్వరమ్మ, యం.పి.డి.ఓ*
*విజయపురంమండలం, చిత్తూరు జిల్లా*



Sthanika_BW_Dec13.indd 31 02/12/13 3:43 PM

# ప్రతి పంచాయతీ నాలుగు గ్రామ సభలు నిర్వహించాలి

**పంచాయతీ స్థాయిలో ప్రతీ ఏడాది నాలుగు గ్రామ సభలు విధిగా నిర్వహించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా విభాగం (జి.ఎ.డి.) ద్వారా నవంబర్ 7వ తేదీన ఉత్తర్వులు (జీ.వో. ఎం.ఎస్. నం.791) జారీ చేస్తూ రాజ్యాంగంలోని (సవరించిన 73వ) పంచాయతీరాజ్ సంస్థల చట్టం ప్రకారం ఈ గ్రామసభల్లో చర్చించాల్సిన 29 అంశాలను కూడా వివరించారు.**

ప్రతి ఏడాది మొదటి గ్రామ సభను ఏప్రిల్ 14వ తేదీన నిర్వహించాలి. ఈ సభలో గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన కార్యక్రమాల గురించి, సామాజిక తనిఖీల నిర్వహణ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెటు వివరాలు, కార్యాచరణ గురించి చర్చించాలని జీవోలో పేర్కొన్నారు.

రెండవ గ్రామసభను జూలై ఒకటో తేదీన నిర్వహించాలి. ఈ సభలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల కింద గుర్తించిన లబ్ధిదారుల గురించీ, చేపట్టిన పనులు, చేపట్టనున్న పనుల గురించీ, ఆర్థిక ప్రగతి గురించి సమీక్షలు జరపాలని జీవోలో సూచించారు.

మూడవ గ్రామసభను ప్రతి సంవత్సరం అక్టోబర్ మూడవ తేదీన నిర్వహించాలి. ఇందులో లబ్ధిదారుల కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల పైన, ప్రజా పనులు, లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం కలిగించే కార్యక్రమాల పైన సమీక్షలు నిర్వహించాలని జీవోలో పేర్కొంది.

నాలుగో గ్రామ సభను ప్రతి సంవత్సరం జనవరి 2వ తేదీన నిర్వహించాలి. ఇందులో గ్రామంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాల పనితీరుతో పాటు, వివిధ శాఖల నిర్వహణ సామర్థ్యంపై సమీక్షలు జరగాలని జీవోలో నిర్దేశించింది.

గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించేందుకు, గ్రామీణుల్లో అవగాహన, చైతన్యం కలిగించేందుకు సమన్వయ కర్తలను నియమించ నున్నట్లు జీవోలో తెలిపింది. స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి పదవీ విరమణ పొందిన వారి నుంచి, ఆసక్తి గల యువకుల నుంచి దరఖాస్తులు వస్తే పరిశీలించి నియమించాలని జీవోలో అధికారుల ను ఆదేశించింది. ఉద్యోగులు తమ పరిధిలోని అంశాల వివరాల



నూ, గ్రామీణులు కోరిన సమాచారాన్ని గ్రామ సభకు అందించాల్సి ఉంటుందని జీవోలో సూచించింది. ప్రతీ గ్రామ సభనూ విధిగా వీడియో, ఫొటోలు తీయించి ప్రభుత్వానికి పంపాలనీ, ఆ వివరాలన్నీ వెబ్‌సైట్‌లో కూడా పెట్టాలనీ జీవోలో అధికారులను ఆదేశించింది. ◆

# స్థానిక ప్రభుత్వం (లేదా) పంచాయితీ అనే పదాన్ని వాడడం సముచితం

**హిందువులకు, క్రైస్తవులకు, మహమ్మదీయులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ షరీఫ్‌ల లాగా భారతీయులందరికి భారత రాజ్యాంగం అతి పవిత్ర ప్రామాణిక గ్రంథం. భారతీయుల నిత్య జీవనానికి, సామాజిక జీవనానికి, ఆర్థిక మేదస్సు పురోభివృద్ధికి దశా దిశ నిర్దేశం రాజ్యాంగ లక్ష్యం.**

రాజ్యాంగంలో ఆర్టికల్ 40 లో గ్రామ పంచాయితీలు నిర్మాణం చేసి, అవసరమైన సామర్థ్యం, అధికారాలు ఇచ్చి స్వయం ప్రభుత్వంగా పనిచేయటానికి అవకాశాలు కలుగ చేయాలని స్పష్టంగా చెప్పబడింది. అయినా అది తెర మరుగున పడింది.

బల్వంతరాయ్ మెహతా సిపార్సులననుసరించి జవహర్ లాల్ నెహ్రూ గారి ఆదేశానుసారం 1959లో దాదాపు అన్ని రాష్ట్రాలలో పంచాయితీ వ్యవస్థ ఏర్పడింది. అయినా అవి ప్రభుత్వ ఆధీన సంస్థలుగా పనిచేశాయి. కాని రాజ్యాంగం ప్రకారం స్వయం ప్రభుత్వాలుగా చెలామణి కాలేక పోయాయి. పంచాయితీల దీనావస్థ, సామర్ధ్య రాహిత్యం, అధికార రాహిత్యం, ఆర్థిక బలహీనత అన్నీ గమనించి రాజీవ్ గాంధీ గారి ఆలోచనలతో పంచాయితీ వ్యవస్థకు మరింత స్పష్టత, నిర్దిష్టత సంక్రమింప చేస్తూ రాజ్యాంగానికి భారత పార్లమెంటు 73, 74 సవరణలు ఏకగ్రీవంగా ఆమోదించినది.

ఆర్టిక్ 243 (డి) ప్రకారం (సవరణ అమల్లోకి వచ్చిన తేదీ 24-4-1993) పంచాయితీలు ఎక్కడ, ఏ పేరుతో పిలువబడినా అవి ప్రభుత్వాలని నిర్దిష్టంగా చెప్పబడినది. అదే విధంగా ఆర్టికల్ 243 పి (ఇ) ని అనుసరించి మున్సిపాలిటీలు కూడా స్వయం ప్రభుత్వాలే.

రాజ్యాంగ సవరణ అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు దాటినా ఇప్పటికీ పంచాయితీలను మున్సిపాలీటీలను స్థానిక ప్రభుత్వాలుగా పరిగణించకుండా స్థానిక సంస్థలు (Local Bodies) గానీ పరిగణించటం చాలా విచారకరం. రాజ్యాంగ వ్యతిరేకమైన పదజాలమని తెలిసికూడా రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాధికారులు. స్థానిక సంస్థలు Local bodies పదజాలం వాడడం చాలా బాధాకరం.

ఇక ముందైనా ప్రతి ఒక్కరు స్థాని సంస్థలు Local bodies అనే పదజాలం పూర్తిగా మరిచిపోయి స్థానిక ప్రభుత్వం లేదా పంచాయితీ అనే పదజాలం వాడటం సముచితం, రాజ్యంగ బద్ధం.

*- సోలిపేట రామచంద్రా రెడ్డి*

*మాజీ పార్లమెంట్ సభ్యులు - 9849325176*



Sthanika_BW_Dec13.indd 32 02/12/13 3:43 PM

# అడుసు

**మొ**త్తం 13 టన్నుల బత్తాయి పండించాడు నారాయణప్ప.

అప్పా... ఈ దెబ్బతో నీ కరువు తీరింది పో అప్పా అనుకున్నాడు తనకు తానే సంతోషంగా.

నారాయణప్పకు మొత్తం నాలుగెకరాల పొలం ఉంది. కాని, ఈ కూలిపోయిన అనంతపురం జిల్లాలో ఉన్న భూమి అంతా పంట పెట్టే భాగ్యం ఎవరికుంది? అన్ని నీళ్లు ఎవరికున్నాయి? అంత వర్షం ఎక్కడుంది. అందుకే రెండు ఎకరాల్లో బత్తాయి తోట పెట్టాడు, మరో రెండు ఎకరాల్లో వరి, వేరుశనగ పండించుకుంటే వేణ్ణీళ్లకు చన్నీళ్లగా ఉపయోగపడతాయి. కాని బత్తాయికి నీళ్లు ఎక్కువ కావాలి గనుక ఉన్న నీళ్ళన్నీ దానికే సరిపోతాయి గనుక బత్తాయిని వేసి మిగిలిన భూమిని అలాగే వదిలేశాడు.

మొదటి నాలుగేళ్లు బత్తాయి మీద ఏమీ రాదు, మొక్కలు పెరగాలి. తలలు ఎత్తాలి. రోగం రొష్టు తట్టుకొని నిలబడాలి. చీడను వదలగొట్టుకోవాలి. అందుకు పెట్టుబడి తెచ్చి ఎప్పటికప్పుడు పెడుతూనే ఉండాలి. ఎరువులు, పురుగుమందులు... ఇరవైనాలుగ్గంటలూ నీళ్ళూ... ఇవన్నీగాక రేయింబవళ్లు మొక్కల్ని పసిబిడ్డలతో సమానంగా చూసుకోవాలి. అప్పుడు మొదటి పంట చేతికొస్తుంది. అలా మొదటి పంట చేతికొస్తే నారాయణప్పకు పెద్దగా ఏమీ రాలేదు. రెండో పంట కట్టు ఒప్పందానికి అమ్మితే ఎనిమిది వేలు వచ్చాయి. మూడో పంట నీళ్లు చాలక, ఫలితంగా కాయ సైజు చాలక అనంతపురం మండీలోనే అమ్మితే అక్కడి దళారులు తిమ్మిని బమ్మిని చేసి పదివేలు చేతిలో పెట్టారు. మొక్కలు నాటిన ఎనిమిదేళ్లకు ఇప్పుడు నాలుగో పంట. ఎరువులకు, మందులకూ భారీగా పెడితే పంట బాగా వచ్చింది. ఎంతలేదన్నా 13 టన్నులు! నాగపూర్ మార్కెట్టుకు తీసుకెళితే మంచి ఆదాయం, నారాయణప్ప కనుక్కున్నాడు. టన్ను నాలుగువేలు పలుకుతోందట. ఇంకేమి? మరో నెలలో పెట్టుకున్న బిడ్డ పెళ్లి సౌకర్యంగా చేసుకోవచ్చు. ముప్పయి వేలు కట్నం, పది తులాల బంగారం.... పంట డబ్బు వస్తే పెద్ద కష్టం కాదు.

నారాయణప్ప తన బావమరిదిని తీసుకొని లారీ మాట్లాడుకొని నాగపూర్ బయలుదేరాడు. శనివారం సాయంత్రం బయలుదేరితే సోమవారం దిగాడు. దారిలో ఖర్చులన్నీ నారాయణప్పవే. అవి అవకుండా ఎలా ఉంటాయి?

నాగపూర్ మండి! సర్పయాగం చేసే మహాస్థలి లాగుందా చోటు. వ్యాపారులు, దళారులూ, గుమస్తాలు, కూలీలు... ఒక మహా గుండాన్ని తవ్వి అందులోకి బలి కోసం - వచ్చిన రైతును వచ్చినట్టుగా పట్టుకొని పడేస్తున్నట్టుగా అనిపించింది నారాయణప్పకు. మొదటి మోసం తూకంలో 13 టన్నులు 11 టన్నులుగా తేలింది! అందులో టన్నుకు క్వింటాలు లెక్కన 'నూట్' పేరుతో మండి వాళ్లు తూకం మినహాయిస్తారట. కనుక నికరలెక్క 9.9 టన్నులు! ఆ తర్వాత వేలం మొదలయ్యింది. దళారులు దొంగలు. ముందే ఒక మాట అనుకుంటారు. వాళ్లు అనుకున్నదానికంటే ఎవరూ ఎక్కువ పాట పాడ్డానికి లేదు. వ్యాపారులు వచ్చారు. నారాయణప్ప తెచ్చిన కాయను పరికించి చూశారు. ఒక వ్యాపారి కాయ సైజు సరిగా లేదన్నాడు. ఇంకొకడు కాయ మీద మచ్చ ఉంది అన్నాడు. వేరొకడు వచ్చి కాయని ఎగరేసి... తూకం వేస్తున్నట్టుగా చూసి.... జ్యూస్ పెద్దగా వచ్చేట్టు లేదు అన్నాడు. నారాయణప్ప ఎవైనా అంచనాలు పెట్టుకొని ఉంటే ఈ మాటలతో ఫైసల్, పాట 18 వందల నుంచి మొదలైంది. తర్వాత రెండు వేలయ్యింది.

ఆ తర్వాత అతి కష్టం మీద రెండు వేల నాలుగొందలకు వచ్చి టక్కున ఆగిపోయింది. అంతకు మించి ఇక పెరగదు... పాట ఖాయమైంది అన్నట్టుగా వ్యాపారులు వెళ్లిపోయారు. నాలుగు వేలన్నా పలకాల్సిన కాయ! అందులో సగం కూడా పలక లేదు. దీని మీద ఎవరూ మాట్లాడ్డానికి లేదు. ఎవరూ నోరెత్తడానికి లేదు. ఎవరూ ఎవరి చొక్కా పట్టుకోవడానికి లేదు. రైతు - నోరు మూసుకొని పండించాలి. పంటకు ఇంత అని చెప్తే నోరు మూసుకొని తీసుకోవాలి తప్ప ఇదేం అన్యాయం అని అడగకూడదు.

జండూబామ్ తయారు చేసేవాడు నా రేటు ఇంత అంటాడు. కోల్గేట్ తయారు చేసేవారు నా రేటు ఇంత అంటాడు, రిన్ సోప్ తయారు చేసేవాడు నా రేటు ఇంత అంటాడు. కాని, ఈ దేశంలో ఒక్క రైతు మాత్రం, ఒకే ఒక్క రైతు మాత్రం, నేను పండించిన పంట రేటు ఇంత అనడానికి లేదు. తాను కోరుకున్న రేటులో అమ్ముకోవడానికి లేదు.

ఆఖరుకు నారాయణప్ప చేతికి వచ్చింది 23760 రూపాయలు. ఇందులో మళ్లీ మండీ వాళ్ల కమీషను, లారీ బాడుగ, డ్రైవర్ మామూలు, లోడింగ్ అన్‌లోడింగ్ చార్జీలు, కాటా ఖర్చులు, అనంతపురంలో ఎరువులు కోసం చేసిన అప్పు, దాని మీద నూటికి రెండు రూపాయల వడ్డీ... ఇవన్నీ పోను తన చేతికి మిగిలేదెంత? తన బిడ్డ పెళ్లిలో పుస్తెకు మిగిలేదెంత?

అందుకే నారాయణప్పకు కోపం వచ్చింది. తీవ్రమైన కోపం వచ్చింది. రావాల్సినంత కోపం వచ్చింది. వస్తే? కత్తి తీసుకొని ఈ పాలకులను నరకగలడా? ఈ వ్యవస్థలోని విషపురుగులను నలపగలడా? లేదు. తన బిడ్డల్నే నరుక్కోగలడు. అందుకే నారాయణప్ప ఊరికి రావడంతోటే గొడ్డలి అందుకున్నాడు. ఈ పంట నాకు వద్దు- ఇలాంటి దరిద్రమైన వ్యవసాయం నాకు వద్దు అని పంటను నరకడం మొదలుపెట్టాడు. అతడి ప్రతి గొడ్డలి వేటు పడుతున్నది పచ్చగా కళకళలాడుతున్న బత్తాయి చెట్టు మీద కాదు, ఈ దేశంలోని ప్రతి రైతు మీద, నోటికి ఇంత పండించి పెడుతున్న నిరుపేద సేద్యగాడి మీద.

*- శింగమనేని నారాయణ*

# ఉత్తర క్షేత్రం

ఏమీ ఉబుసుపోని పాఠకుడు పుల్లయ్య, ఏమీ ఉబుసుపోనివాడి లాగా ఉండకుండా, ఏమీ ఉబుసుపోని రచనలుండే వీక్లీ ఒకటి కొన్నాడు. అందులోని కథ చదివాడు. వెంటనే ఒక కార్డుముక్క రాసి పడేశాడు, అది ఇలా వుంది.

ఎడిటర్ మహాశయునికి. అయ్యా! మీ (మా) పత్రికలో 'బస్సు ప్రయాణం' అనే కథ చదివాను. చాలా బాగుంది. అయితే చిన్న కరెక్షను. అందులో హీరో బస్సు దిగి ఎస్. రామాపురంలోకి వెళ్లాడని ఉంది. నాకు తెలిసి ఎస్. రామాపురంకు ఆర్టీసీ బస్సు లేదు. కనుక రచయిత తన అవగాహన లేమితో పాఠకులను తప్పుదోవ పట్టించే విధంగా ఈ కథ రాశాడని గమనించగలరు.

- ఇట్లు పాఠకుడు పుల్లయ్య

ఈ ఉత్తరం అచ్చయ్యింది. తిరుగుటపాలో మరో ఉత్తరం కూడా అచ్చయ్యింది.

ఎడిటర్‌గారూ, 'బస్సు ప్రయాణం' కథ మీద పాఠకుడు పుల్లయ్య రాసిన లేఖ చూశాను. పుల్లయ్యగారి అభిప్రాయం తప్పు అని నా అభిప్రాయం. ఎందుకంటే ఎస్. రామాపురానికి ఆర్టీసీ బస్సులేని మాట వాస్తవమే. కాని ఆ ఊరికి ఒక ప్రయివేటు బస్సు ఉన్నట్టుగా నాకు గుర్తు. కనుక హీరో బస్సు దిగి ఎస్. రామాపురంలోకి వెళ్లడం కరెక్టే. గమనించగలరు.

- ఇట్లు పాఠకుడు పుల్లారావు.

ఈ ఉత్తరం కూడా అచ్చయ్యింది.

వెంటనే మరో ఉత్తరం వచ్చింది.

ఎడిటర్‌జీ. 'బస్సు ప్రయాణం' కథ మీద నాకు తెలిసింది నేను చెప్పకపోతే క్షంతవ్యుణ్ణి కాదని ఈ లేఖ రాస్తున్నాను, ఎస్. రామాపురంకు ఆర్టీసీ బస్సుగానీ, ప్రయివేటు బస్సుగానీ లేవు. ఉన్నదల్లా ఒక సెవెన్ సీటర్ ఆటో. అది ఉదయం తొమ్మిది నుంచి పన్నెండులోపల మూడు ట్రిప్పులు, మధ్యాహ్నం రెండు నుంచి ఆరులోపల మూడు ట్రిప్పులు తిరుగుతుంది. ఇంత కచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నానంటే ఆ సెవెన్‌సీటర్ ఆటో నాదే. దాని డ్రైవర్‌ని కూడా నేనే. కావున గమనించగలరు.

-ఇట్లు పాఠకుడు పుల్లానంద్.

మూడు ఉత్తరాలు చూసిన తర్వాత ఆవేదనతో మరో ఉత్తరం వచ్చింది.

ఎడిటర్‌గారూ. నమస్కారం. ఈ లేఖను బస్సు ప్రయాణం' పాఠకుడు పుల్లానంద్ కోసం రాస్తున్నాను. నాకు తెలుసు, ఆయన మైక్రోఫైనాన్స్ ద్వారా లోను తీసుకొని సెవెన్ సీటర్ ఆటో కొని ఉంటారు. ఆ లోను కట్టలేక, ఆటో. నడపలేక, ఆత్మహత్య చేసుకోలేక ఆయన ఎన్ని బాధలు పడుతున్నారో ఊహించగలను. ఒక్క పుల్లానంద్ గారనే కాదు రాష్ట్రం మొత్తమే మైక్రోఫైనాన్స్ చేతులో ఉంది. ఇందుకు ప్రభుత్వానిదే బాధ్యత, ముఖ్యమంత్రి రాజీనామా చేయడం కనీస మర్యాద.

- ఇట్లు పాఠకుడు పుల్లనిరశన్.

ఇదచ్చయ్యాక చాలా ఉత్తరాలు వచ్చాయి. వాటిలో ఒకటి.

ఎడిటర్‌గారు, 'బస్సు ప్రయాణం' చదివి పుల్లనిరశన్‌గారు వ్యక్తం చేసిన భావాలు పరిమితస్థాయికి మించలేదని నాకు అనిపించింది. అసలు మన కేంద్రప్రభుత్వం పాకిస్తాన్‌తో మెతక వైఖరి అవలంబించడం వల్లే మనం, మన దేశం ఈ దుర్గతిలో ఉన్నాం. ఆ మాటకొస్తే మన విదేశీ వ్యవహారాలు అంత సజావుగా ఉన్నట్టుగా నాకు అనిపించడం లేదు. మనం శ్రీలంకతో స్నేహంగా, చైనాతో వ్యూహాత్మకంగా, రష్యాతో ఆలోచనా పూరితంగా, నేపాల్‌తో సాలోచనాభరితంగా, కొరియాతో అంటీ ముట్టనట్టుగా, రువాండాతో చూసీ చూడనట్టుగా, నైజీరియాతో లెక్కలేనట్టుగా, క్యూబాతో అంత పోయేదేం లేనట్లుగా, బల్గేరియాతో కలిసికట్టుగా, కతార్‌తో తీసికట్టుగా, సౌదీ అరేబియాతో జతకట్టుగా, జపాన్‌తో కనికట్టుగా, అమెరికాతో తాకట్టు వ్యవహరించినంతకాలం మనకు ఈ బాధలు తప్పవు. దీనికి బాధ్యులైనవారందరూ రాజీనామా చేయడమే కాదు అసలు దేశమే విడిచిపెట్టి పోవాల్సిందిగా నా మాటగా నేను చెప్తున్నాను. హెచ్చరిస్తున్నాను.

- ఇట్లు పుల్లనరసింహ.

అయితే ఆ వెంటనే ఒక స్త్రీ పక్షపాత రచయిత్రి నుంచి కొరియర్ వచ్చింది.

మిస్టర్ ఎడిటర్. హాయ్. 'బస్సు ప్రయాణం' మీద జరుగుతున్న గొడవ చూస్తున్నాను. 'కలకంఠి కంట కన్నీరొలికిన వేళ'..... అన్నారు. ఎక్కడ స్త్రీ కన్నీరు కారుస్తుందో అక్కడ ఇలాంటి సమస్యలే తాండవిస్తాయి. అసలు 'బస్సు ప్రయాణం' కథలోనే ఎంతో పురుషాహంకారం ఉంది. హీరో బస్సు దిగి ఎస్. రామాపురం లోకి వెళ్లినట్టు రచయిత రాశారు. ఏం? హీరోయిన్ బస్సు దిగి పి. సీతాపురంలోకి వెళ్లినట్లు రాస్తే ఆయన సొమ్మేం పోయేది? జె.లావణ్యాపురం, కె. పద్మాపురం. ఎన్. మల్లీశ్వరిపురం... ఎన్ని లేవు? ఇటువంటి సంకుచిత దృష్టి, దుర్బుద్ధి మగవారిలో నశించాలని కోరుకుంటున్నాను. ఇందుకు వీలైతే శాంతా బయోటెక్స్‌వారుగాని, రెడ్డి ల్యాబ్స్‌వారుగాని అల్లోపతిలో వీలుగాకపోతే చరక్, డాబర్, చింతలూరు ఆయిర్వేద నిలయంవారుగాని సైడ్ ఎఫెక్ట్స్‌లేని మందులు కనిపెట్టి మగవారి అహంకారాన్ని అణిచివేయవలసిందిగా కోరుతున్నాను.

- ఇట్లు పాఠకురాలు, రచయిత్రి డా. పుల్ల కుసుమిత.

ఈ ఉత్తరం కూడా అచ్చేసి, ఆఖరున బస్సుప్రయాణం కథ రాసిన రచయిత స్పందన వేశారు.

పాఠకులకు నమస్తే. అయ్యా. ఏదో ఒక కథ రాస్తే దానిని మీరంతా చదివి హాయిగా కాలక్షేపం చేస్తారనుకున్నాను. కాని, నా యొక్క ఈ కథ వల్ల ఫైనాన్స్ సమస్యలు చెలరేగి, జెండర్ రాజకీయాలు పేట్రేగి, విదేశీ సమస్యలు పెచ్చరిల్లే పరిస్థితి వస్తుందనుకోలేదు. ఇక మీదట నేను కథలు రాయను, రాసినా పత్రికలకు పంపను. సెలవు.

- ఇట్లు రచయిత, పుల్లభద్రం.

**- ప్రసన్న కుమార్ సర్రాజు**




# నూతనముగా ఎన్నిక కాబడిన సర్పంచ్‌లకు గ్రామ పంచాయితీ పరిపాలనపై అవగాహన సదస్సు

ప్రజా స్వామ్యం ఒక జీవన విధానం. గ్రామ ప్రజలకు అతి దగ్గరలో ఉన్న ప్రజా స్వామిక పాలనా వ్యవస్థ గ్రామ పంచాయితీ, ప్రజా సంబంధాలను మెరుగు పరచడంలోను శాంతి భద్రతలను పటిష్ఠ పరచడంలోను ప్రజా స్వామిక ఆచరణ కీలకమైనది. గ్రామాభివృద్ధిలో గ్రామ పంచాయితీ కీలక పాత్ర వహిస్తుంది. 73వ భారత రాజ్యాంగ సవరణ తరువాత 4వ సాధారణ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పంచాయితీ రాజ్‌స్థానిక సంస్థలకు 2013 సంవత్సరం జూలై నెలలో నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని మరోసారి నిరూపించడమైనది. ప్రజలకు ప్రభుత్వానికి గ్రామ పంచాయితీ వారధిగా పని చేస్తుంది. ప్రజల అవసరాలను గుర్తించి వారి మౌలిక వసతులను సమకూర్చడంలో అత్యంత ప్రధాన భూమిక గ్రామ సంచాయితీ. అందుకే గ్రామ పంచాయితీలను స్థానిక ప్రభుత్వాలుగా పేర్కొన్నారు.

స్థానిక ప్రభుత్వాలైన గ్రామ పంచాయితీల్లో నూతన పాలకులు కొలువు దీరారు. బోసి బోయిున గ్రామ వంచాయితీలు కళకళలాడుతున్నాయి. తమను నమ్మకంతో ఎన్నుకున్న ప్రజలకు మంచి సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన సర్పంచులు తమ భాద్యతలను స్వీకరించారు. ఇట్టి తరుణంలోనే సరియైన దిశా నిర్ధేశం చేస్తే గ్రామాల్లో మెరుగైన సేవలుతో పాటు వారి లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని నూతన సర్పంచులకు పంచాయితీ పాలన పై అవగాహన సదస్సులు నిర్వహించారు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ సిద్ధార్థ జైన్ జిల్లా పరిషత్ ముఖ్యకార్యదర్శి నిర్వహణాదికారి శ్రీ వి. నాగార్జున సాగర్ జిల్లా పంచాయితీ అధికారి శ్రీ అల్లూరి నాగరాజు వర్మలతో చర్చించి ఎన్నికైన నూతన సర్పంచుల శక్తి సామర్థ్యాలను పెంపొందించుటకు. పంచాయితీ పాలనపై నమగ్రమైన అవగాహన కల్పించుటకు ఆగష్టు 2013 నుండీ శ్రీకారం చుట్టారు.

ఈ నేపథ్యంలో 2013 అక్టోబరు, నవంబరు నెలల్లో నియోజక వర్గాల వారీగా సర్పంచ్‌లకు పంచాయితీ రాజ్ వ్యావస్థపై గ్రామ పరిపాలనపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీ సిద్ధార్థజైన్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలు అభివృద్ధి సాధించాలంటే చిత్త శుద్ధితో పాటు ఆత్మస్థైర్యం ముఖ్యమని ఉద్ఘాటించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కల్పించిన ఈ చక్కని

నదావకాశాన్ని ప్రతీ ఒక్క నర్పంచ్ నమర్ధవంతంగా వినయోగించు కోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అధికారాలను బాధ్యాతా యుతంగా నెరవేర్చాలని ప్రజలు కోరుకునే మౌళిక అవసరాలను తీర్చుటకు తగిన ఆర్థిక వనరులను సమకూర్చు కోవటానికి శ్రద్ధచూపాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోనం ప్రభుత్వం అమలు చేన్తున్న వివిధ నంక్షేమ



పథకాలు వివరాలను తెలునుకోవటంతో పాటు వాటిని వినియోగించుకునేటట్లు ప్రజలను ప్రోత్సహించాలని కోరారు. గ్రామాలలొ పారిశుధ్యం, త్రాగు నిరు, వీది దిపాలు, ప్రజా ఆరోగ్యం వంటి మౌళిక అంశాలపై నిరంతరం శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

జిల్లా పరిషత్ సి.ఇ.వో శ్రీ వి. నాగార్జున సాగర్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయితీ ఆమోదించిన తీర్మాణాలను అమలు చేయటంలో పారధర్శకత ఉండాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొనుటతోపాటు నక్రమంగా వినియోగించుకొను విధముగా గ్రామ ప్రజలందరకు తగిన అవగాహన కల్పించ వలసిన బాధ్యత సర్పంచులదేనని స్పష్టం చేశారు. గ్రామాల్లో పని చేస్తున్న ప్రభుత్వ శాఖల పనితీరును మెరుగు పరచుటకు పంచాయితీ పర్యవేక్షణ తప్పకుండా ఉండాలన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం భాగస్వామ్యం ఎంతో అవసరమని అందుకు తగిన చొరవ కలుపుగోలుతనంతో అభివృద్ధివైపు పయనించాలని సి.ఇ.వో. కోరారు.

జిల్లా పంచాయితీ అధికారి శ్రీ అల్లూరి నాగరాజు వర్మ మాట్లాడుతూ, సర్పంచ్ చేయవలసిన పనులు విధులు వంటి అంశాలను. వివరిస్తూ గ్రామ పంచాయితీ ప్రధాన బాధ్యతలను తెలియజేసారు. గ్రామాభివృద్ధి అనేది ఒక్క రోజుల జరిగేవి కాదని ప్రజల మౌళిక అవసరాలతో ముడిపడివున్న వ్యవస్థని అభివృద్ధి కొరకు కృషి చేస్తూ చేసిన అభివృద్ధిని కాపడుకోవటంలో తగిన శ్రద్ధ చూపాలని హితవు పలికారు. పంచాయితీ ఆదాయాలను మెరుగు పరచుకొని ప్రణాళిక బద్ధంగా పనిచేయటానికి స్పష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉన్నప్పుడు అభివృద్ధి స్పష్టంగా కన్పిస్తుందన్నారు.

సర్పంచుగా ఎన్నికైనప్పటి నుండి పదవి కాలము ముగిసినంత వరకు దశల వారీగా వివిధ శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎప్పటికప్పుడు సమయోచిత పరుస్తుందని తెలిపారు. సర్పంచులు ప్రతి రోజు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి విషయాలలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు కృషి చేయాలని జిల్లా పంచాయితీ అధికారి శ్రీ నాగరాజు వర్మ కోరారు.

జిల్లాలోని 884 గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు క్లష్టర్ స్థాయిలో అవగాహన సదస్సులు ది. 7.11.2013 నుండి 10.11.2013 వరకు జరిగాయి. ఈ నర్పంచుల అవగాహన సదస్సులకు డివిజనల్ పంచాయితీ అధికారుల అధ్యక్షతన జరిగాయి.

ఈ కార్యక్రమాలతో డ్వామా పి.డి శ్రీ ఎస్. రామచంద్ర రెడ్డి ఆర్. డబ్ల్యు.ఎస్.ఎస్.ఇ. శ్రీ రమణలు, డివిజనల్ పంచాయితీ అధికారులు శ్రీమతి జి. రాజలక్ష్మి (ఏలూరు), శ్రీ ఆర్. విక్టర్ (కొవ్వూరు), కె. సాయిబాబా (జంగారెడ్డిగూడెం), శ్రీ. ఎస్. సత్యనారాయణ రాజు. 46 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇ.వో.పి.ఆర్. & ఆర్.డి.లు జిల్లా పరిషత్ శిక్షణ విభాగం జిల్లా శిక్షణ మేనేజర్లు శ్రీ జి. ప్రసంగిరాజు శ్రీ.బి. ప్రభాకర్ రావులు. పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**- జిల్లా ట్రైనింగ్ మేనేజరు, జిల్లా పరిషత్, పశ్చిమ గోదావరి జిల్లా**



# రాజమండ్రితో అల్లూరికి గాఢానుబంధం

**అల్లూరి జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి. హేవ్‌లాక్ బ్రిడ్జికి అల్లూరి పేరు పెట్టాలి. ఇవన్నీ గోదావరితీరంలో ప్రముఖంగా వినపడుతున్న డిమాండ్‌లు. 'విప్లవజ్యోతి' అల్లూరి సీతా రామరాజు చరిత్రలో ఎన్నో వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. రాజమండ్రి నగర చరిత్రతో కూడా అల్లూరి చరిత్రకు విడదీయరాని అనుబంధం వుంది. ఆయన 4 జూలై, 1897 విశాఖజిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో అమ్మమ్మగారి ఇంట జన్మించిన తరువాత తల్లిదండ్రులు సూర్యనారాయణమ్మ, వెంకటరామరాజులు పసిబిడ్డగావున్న శ్రీరామరాజును తీసుకొని రాజమండ్రికి మకాం మార్చేశారు. వెంకట రామరాజు రాజమండ్రి డీలక్స్ సెంటర్‌లో ఫోటోస్టూడియో నిర్వహించేవారు.**

గోదావరి గట్టు పరిసర ప్రాంతాలైన ఇప్పుడు 4-5 డివిజన్లుగా ఉన్న టి.నగర్ ఉల్లితోట ప్రాంతాలలో నివాసమున్నారు. 1902లో శ్రీరామరాజును రాజమండ్రి మున్సిపల్ ఉల్లితోట బంగారయ్య ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చారు. అక్కడే అయన 5వ తరగతి వరకు చదువుకున్నారు. ఆ సమయంలో గోదావరి గట్టుమీద తండ్రి కొడుకులు నడయాడినట్లు, శ్రీరామరాజుకు తండ్రి వెంకటరామరాజు దేశభక్తిని నూరిపోసినట్లు చరిత్రలో తేట తెల్లమవుతుంది. ప్రతిరోజు ఉదయం సూర్యోదయం ముందు సాయంత్రం సూర్యాస్తమయం సమయంలో వెంకట రామరాజు శ్రీరామరాజును తీసుకుని గోదావరి గట్టున నడుస్తూ శ్రీరామరాజుకు స్వాతంత్ర్య పోరాటయోధుల గాథలు చెబుతుండేవారు.

ఈ సందర్భంలోనే ఒకసారి ఒక తెల్లదొర గుర్రంపై వెళుతూ వారికి తారసపడడం జరిగింది. ఆ తెల్లదొరని చూసి శ్రీరామరాజు సెల్యూట్ చేస్తే తండ్రి వెంకట రామరాజు చాచి చెంపమీద కొట్టారట. ఈ సంఘటనే శ్రీరామరాజులో మార్పును తీసుకొచ్చి ఆయనలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఊపిరిపోసుకున్నాయి. తండ్రి చెంపమీద కొట్టిన తరువాత శ్రీరామరాజు నిశ్చేష్టుడై నిలబడి ఉండగా, తండ్రి వెంకట రామరాజు మన భారతస్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న యోధుల్ని గురించి, మన దేశాన్ని ఆక్రమించుకొని మన సంపదను కొల్లగొడుతున్న బ్రిటీషు సామ్రాజ్యవాదుల గురించి సవివరంగా శ్రీరామరాజుకు అర్థం అయ్యేటట్లు చెప్పారట. ఈ సంఘటనతో శ్రీరామరాజు బాల్యంలోనే

చైతన్య పూరితమై, ఆయన మదిలో స్వాతంత్ర్య పోరాట బీజాలు నాటుకున్నాయి. భారతమాత దాస్యశృంఖాలను తెంచాలనే కాంక్ష శ్రీరామరాజులో ఊపిరిపోసుకున్నది రాజమండ్రిలోనే.

ఆ తర్వాత శ్రీరామరాజును రాజమండ్రి పుష్కరాల రేవు పక్కనే గతంలో ఉండే మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1908లో 6వ తరగతిలో చేర్చారు. అయితే తండ్రి వెంకటరామరాజు అనారోగ్యానికి గురికావడంతో శ్రీరామరాజు చదువు సరిగా సాగలేదు. పరీక్ష తప్పడం కూడా జరిగింది. తండ్రి వెంకట రామరాజు చనిపోయారు. అయనను ఇక్కడే ఖననం చేశారు. వెంకట రామరాజు మరణించిన తర్వాత నర్సాపురంలో తాశీల్దార్‌గా పని చేస్తున్న శ్రీరామరాజు పినతండ్రి రామకృష్ణంరాజు రాజమండ్రి వచ్చి వదిన నారాయణమ్మను, శ్రీరామరాజును, ఆయన చెల్లెలు సీత, తమ్ముడు సత్యనారాయణ రాజులను తీసుకొని వెళ్ళాడు. అక్కడ శ్రీరామరాజును టైలర్ హైస్కూల్‌లో తిరిగి 6వ తరగతిలో చేర్చాడు. అప్పటికే శ్రీరామరాజులో స్వాతంత్ర్య జ్వాల చోటు చేసుకోవడంతో పినతండ్రి రామకృష్ణరాజు అశ్రయంలో కూడా ఆయన ఉండడానికి ఇష్టపడలేదు. "మనం మరల రాజమండ్రికి వెళ్లిపోదాం" అంటూ తల్లి సూర్యనారాయణమ్మపై శ్రీరామరాజు చేసిన ఒత్తిడికి అమె తలొగ్గింది. శ్రీరామరాజును మళ్లీ గతంలో చదివిన మున్సి పల్ హైస్కుల్‌లోనే 6వ తరగతిలో చేర్చారు. 1910 లో 6వ తరగతి ఇక్కడే శ్రీరామరాజు ఉత్తీర్ణుడయ్యాడు. అలాగే శ్రీరామరాజు ప్రధాన అనుచరుడైన మల్లుదొర కూడా అప్పట్లో పలుమార్లు రాజమండ్రికి వచ్చారు. రాజమండ్రి దేవీచౌక్‌లో ప్రస్తుతం సీతారామరాజు విగ్రహం ఉన్న సెంటర్ వద్ద మల్లుదొరకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆ సెంటర్‌కు అల్లూరిసీతారామరాజు జంక్షన్‌గా నామకరణం చేశారు. ఇలా రాజమండ్రి చరిత్రలో సీతారామరాజు చరిత్ర ముడిపడి ఉంది.

స్వాతంత్ర్య సమర సంగ్రామంలో మూడు సంవత్సరాలు ప్రత్యక్ష సాయుధ పోరాటం సాగించి బ్రిటీషు సామ్రాజ్యవాదులను గడగడలాడించిన శ్రీరామరాజు రాజమండ్రిలో 12 సంవత్సరాలు నివాసం ఉండి, నడయాడారు. ఆయన 1924లో బ్రిటీషువారితో జరిగిన తుదిపోరులో విశాఖజిల్లా కొయ్యూరు మండలం మంప వద్ద పట్టుబడి రాజేంద్రపాలెం బ్రిటీషువారి తుపాకీగుళ్ళకు బలై మే 7న వీరమరణం పొందాడు. అయన మరణించిన నాటికి అయన వయస్సు 27 సంవత్సరాలు. ఆయన జీవించినకాలంలో సగం జీవితం రాజమండ్రిలోనే గడిపారు. అటువంటి మహనీయుని నిలువెత్తు కాంస్యవిగ్రహాన్ని గోదావరిగట్టుపై ఏర్పాటు చేయాలని రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం మున్సిపల్ కార్పొరేషన్‌ను 14.05.2009లో కోరడం జరగింది. అందుకు మున్సిపల్ కౌన్సిల్ 11.06.2009లో ఆమోదం తెలుపుతూ తీర్మానం చేశారు. అలాగే అల్లూరిని నిత్యం స్మరించుకొనే విధంగా రాజమండ్రిలో ఒక శాశ్వత నిర్మాణానికి అయన పేరు పెట్టాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. శ్రీరామరాజు జన్మించిన 1897లోనే రాజమండ్రి పాతరైలు బ్రిడ్జి (హీవలాక్) ప్రారంభమైంది. ఆయన బ్రిడ్జి ప్రాంతంలో వున్న పుష్కరాలరేవులో ప్రతిరోజు స్నానం చేసి సంధ్యా వందనాలు అచరించడమేకాకుండా ఆయన జీవించినకాలంలో సగం జీవితం ఆ ప్రాంతంలో గడపడంవల్ల, ఆ బ్రిడ్జిని ద్విచక్రవాహనాలకు, పాదచారులకు అనువుగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి అల్లూరి పేరుతో స్మారక చిహ్నంగా ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**- సి.ఎం.పి.**

## అమ్మ చేసిన మేలు మరువలేనూ - నే మరువలేనూ!

పుట్టిన గంటలోపు పాలిచ్చేను – నాకు ముర్రు పాలిచ్చేను
ముర్రుపాలతో నాకు శక్తి వచ్చే – బోలేడు శక్తి వచ్చే,
రోగ కారక క్రిములతో పోరాడాను – నే పోరాడాను
రోగాలు ఏవీ దరిరాలేదు – నాదరికి చేరలేదు
**అమ్మ చేసిన మేలు మరువలేను నే మరువలేను**
ఆరు మాసాల పాటు రెప్పలా సాకే నన్ను కంటికి రెప్పలా సాకే
కేవలం తల్లిపాలే వరమయ్యేను – నా పాలిట వరమయ్యేను
పౌష్టిక విలువలు సమకూరేను – నాకు సమకూరేను
అమ్మతో బంధం బలపడేను – బాగా బలపడేను
**అమ్మ చేసిన మేలు మరువలేను నే మరువలేను**
ఆరు నెలలు నిండాకా బువ్వ పెట్టింది – నాకు బువ్వ పెట్టింది
రెండు ఏళ్ళ వరకు పాలిచ్చేను – నాకు పాలిచ్చేను
వయసుకు తగిన బరువు, పొడవు సొంతమాయ్యేను –
నా సొంతమాయేను
అందరూ నన్ను ముద్దు చేశారు, అల్లారు ముద్దు చేశారు
**అమ్మ చేసిన మేలు మరువలేను నే మరువలేను**

**- పిన్నింటి మాధురి**

# మహిళల జాతీయ కమీషన్ కార్యకలాపాలు

**మహిళల కోసం జాతీయ కమిషన్‌ను 1990 సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం రాజ్యాంగం ద్వారా, ఇతర చట్టాల ద్వారా మహిళల రక్షణ కోసం తీసుకున్న, తీసుకోవలసిన చర్యలను, వారికి సంబంధించిన ఇతర విషయాలను సమీక్షించి విచారణ జరిపి వారి రక్షణకు, వారి స్థితిగతులను మెరుగు పరచడానికి సిఫారసులు చేయడం.**



కమీషన్ ఛైర్మన్ శ్రీమతి శర్మ

ఈ కమిషన్ ఫిర్యాదులను కూడా స్వీకరించి, స్త్రీల హక్కులు హరించిన కేసులను పరిశీలించి నిస్సహాయులైన స్త్రీలకు న్యాయ సంబంధమైన లేదా ఇతరమైన సహాయాన్ని అందించడానికి ప్రయత్నించాలి. అలాగే స్త్రీల రక్షణకోసం ఉద్దేశించిన చట్టాలు అమలు జరపకపోవడానికి సంబంధించిన పరిస్థితులను, వాటికి గల కారణాలను పరిశీలించి అవి అమలు జరిగేటట్లు చూడడం, సమానత్వాన్ని, ప్రగతిని సాధించడం దాని కర్తవ్యం. స్త్రీల కష్టాలను తొలగించడానికి ప్రభుత్వం చేపట్టిన విధానాలు, నియమాలు సరిగా అమలు జరిగేటట్లు చూడడం, వారికి తగిన సహాయం అందించి వారి సంక్షేమాన్ని కాపాడేటట్లు చూడటం. వారి కష్టాలను తగిన అధికారుల దగ్గర నివేదించడం ఈ కమిషన్ పనిచేస్తుంది.

ఏదైనా ప్రత్యేక సమస్యల విషయంలో అధ్యయనాలను, విచారణలను జరిపి ఆ సమస్యలు తీర్చడం, స్త్రీలపైన అత్యాచారాలు, స్త్రీల పట్ల విచక్షణ చూపడంవంటి విషయాలలో వాటిని అరికట్టడానికి తగిన సూచనలను సిఫారసు చేయడం ఈ కమిషన్ పని. స్త్రీలను నిర్బంధించి ఉంచే జైలు, రిమాండ్ హోమ్, మహిళా సంస్థలు ఇతర స్థలాలను తనిఖీ చేసి, అవసరమైనప్పుడు పరిష్కార చర్యలు చేపట్టడం, అందుకు సంబంధించిన అధికారులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొనేటట్లు చేయడం ఈ కమిషన్ చేస్తుంది.

ఏవైనా మహిళల మూకుమ్మడి సమస్యలకు న్యాయపరమైన పరిష్కారం కోసం నిధులను సమకూరుస్తుంది. స్త్రీల ఉన్నతి కోసం విద్యాసంబంధమైన విషయంలోను పరిశోధనలు జరిపి అన్ని రంగాలలో స్త్రీల ప్రాతినిధ్యం ఉండడానికీ, స్త్రీల ప్రగతికి అడ్డంకులుగా ఉన్న అంశాలను గుర్తించి వాటిని తొలగించడానికి చర్యలను సూచించడం జరుగుతుంది.

National Commission for Women, India

స్త్రీలకు గృహవసతి సౌకర్యాలు లేకపోవడం, మౌలిక సౌకర్యాలు లేకపోవడం తగినన్ని సహాయక కార్యక్రమాలు లేకపోవడం, ప్రగతి సాధకమైన సాంకేతిక సౌకర్యాలు లేకపోవడం, వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన సమస్యల విషయంలో పరిశీలన జరిపి వాటిని తొలగించి దేశాభివృద్ధిపరంగా వారి శక్తిని పెంపొందించే విషయంలో కృషి చేయడం కూడా వీరి బాధ్యత.

ఈ కమిషన్ ఎప్పటికప్పుడు రాజ్యాంగ బద్ధమైన అంశాలను, ఇతర చట్టాలను పరిశీలించి వాటిలో ఏవైనా లొసుగులున్నట్లయితే వాటిని తొలగించడానికి శాసనపరమైన చర్యలను సూచించి తగిన సవరణలు ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. ఏ కమిషనైనా ప్రజా ప్రతినిధుల సభకు, ప్రజా ప్రతినిధులకు జవాబుదారిగా ఉంటుంది. అదే విధంగా ఈ కమిషన్ కూడా ప్రతి ఆర్థిక సంవత్సరాంతంలో తన వార్షిక నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి, పార్లమెంట్ ముందు ఉంచడానికి పంపుతుంది.

ఈ నివేదికతో పాటు వాటి సిఫారసులపై తీసుకున్న చర్యలను వాటి సిఫారసులు ఏవైనా అంగీకరించక పోయినట్లయితే దానికి గల కారణాలను కూడా ప్రభుత్వం జతపరచడం జరుగుతుంది. కొంతకాలం క్రితం పార్లమెంటు ఇరు సభల సంయుక్త కమిటీని ఒక దానిని నియమించడం జరిగింది. ఈ కమిటీ పార్లమెంటుకు సమర్పించిన కమిషన్ నివేదికలను పరిశీలించి, స్త్రీలకు సంబంధించిన ఇతర విషయాలను పరిశీలించి, నివేదిక సమర్పించుతుంది. ఈ విధంగా కమిషన్ సమర్పించిన నివేదికలపై కూలంకషమైన పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకుంటుంది.

*- సి.ఎం.పి.*



Sthanika_Color_Dec13.indd 28 02/12/13 3:48 PM



రాష్ట్ర గ్రామీణాభివృద్ధి రంగంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కీలక భూమిక పోషిస్తోంది. కూలీలకు ఉపాధి, వలసల నివారణ, మౌలిక వసతుల కల్పన, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఈ పథకం ఊతమిస్తోంది. గ్రామాల స్వరూపాన్నే మార్చేస్తుంది. గ్రామీణ పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచేసింది. సహజ వనరులను వృద్ధి పర్చడంలో పథకం ఎంతగానో దోహదపడుతుంది. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా

# ప్రగతి ఫలాలను అందిస్తున్న ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్.

అమలవుతున్న అన్ని పథకాల్లో ఎన్ఆర్ఈజీఎ తలమానికంగా నిలిచింది. పథకం అమలులో పారదర్శకత, జవాబుదారీ తనం తేవడం కోసం అమలు పరుస్తున్న విధానాలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కూలీల జీవితాలకు ఆర్థిక భరోసా ఇవ్వడంతో వలసలను నివారించగలిగారు. బడికి వెళ్లే పేద కుటుంబాలకు చెందిన పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది. బీడుభూముల సాగు, పర్యావరణ పరిరక్షణలో కూడా పథకం లక్ష్యాలను చేరుకుంటుంది. గత కొన్నేళ్లుగా పథకం అమలులో రాష్ట్రం సమర్థవంతమైన ప్రగతిని సాధిస్తూ దేశంలోని అందరి మన్ననలను పొందుతుంది. గ్రామీణ పేద కూలీల బతుకులకు ఆర్థిక వనరులను సమకూర్చడంతో పాటు సహజ వనరులను సంరక్షించడమనే మహోన్నత ఆశయంతో పథకం అమలవుతుంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని భారత ప్రభుత్వం 2005 సెప్టెంబర్ 7న నోటిఫై చేసింది. 2006 ఫిబ్రవరి 2వ తేదీన వెనుకబడిన 200 జిల్లాల్లో చట్టం అమలులోకి వచ్చింది. గ్రామీణ పేద కుటుంబాలను ఆకలి నుండి రక్షించే విధంగా అదనపు వేతన రాబడిని కల్పించడం, అదనపు ఉపాధిని కల్పించడం ద్వారా పేదరికాన్ని అధిగమించడం, పర్యావరణ, వాన నీటి పరిరక్షణ, భూసార కోత



నియంత్రణకు వీలుగా స్థిరమైన ఆస్తుల కల్పనకు అవకాశం కల్పించడం, సాంఘిక ఆర్థికంగా అణగారిన వర్గాలకు చెందిన చిన్న సన్నకారు రైతులు తమ భూములను అభివృద్ధి చేసుకునేందుకు, గ్రామీణ అనుసంధానాన్ని మెరుగు పర్చడం ద్వారా మార్కెట్ చేరికను పెంపొందించడంలో సహాయపడటం, - పథకం అమలులో అన్ని దశలలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి సమాజానికి సాధికారత కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లోనే పని కల్పించి గ్రామీణ - పట్టణాల వలసలను తగ్గించడం. హామీయైన ఉపాధి వల్ల గ్రామీణ సమాజంలో కాల క్రమేణ అధికార సమీకరణలో మార్పు వచ్చే అవకాశం కల్పించడం, సమతుల్యమైన సామాజిక వ్యవస్థ ఏర్పాటుకు దోహదం కలిగించడం పథకం లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం సూచించింది.

రాష్ట్రంలో పథకం అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు రూ. 22,512 కోట్లు వ్యయం చేశారు. గ్రామాల్లోని 93 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చారు. గ్రామీణ కూలీలకు 179 కోట్ల పని దినాలను కల్పించారు. కనీస కూలీని రూ. 93 గా నిర్ణయించి రూ. 16,793 కోట్లు పంపిణీ చేశారు. దవల వారిగా కూలీని పెంచడం జరిగింది. సమగ్ర భూ అభివృద్ధి పథకం కింద ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు చెందిన 34 లక్షల ఎకరాల భూములను సాగులోకి తేవడానికి చర్యలు చేపట్టారు. పథకం అమలులో 5.7 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలను, 37,700 ఎకరాల్లో కాఫీ పంటలను వేయడం జరిగింది. రాష్ట్రంలోని 18161 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను వినియోగంలోకి తేవడం ద్వారా 8.5 లక్షల ఆయకట్టును స్థిరీకరించగలిగారు. గత సంవత్సర కాలంలో పథకం కింద రాష్ట్రంలో రూ. 3375 కోట్లు ఖర్చు చేశారు. దాదాపు 53.9 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించారు. ప్రతి కుటుంబానికి సగటున 49.62 రోజుల పని దినాలను కల్పించారు. మొత్తంగా సంవత్సర కాలంలో 26.7 లక్షల పని దినాలను కల్పించారు. వంద రోజుల పని దినాలు పొందిన కూలీల సంఖ్య 6 లక్షలకు చేరింది.

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిధిలో 7.4 లక్షల శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ సంఘాల్లో కోటి 30

లక్షల మంది గ్రామీణ కూలీలు సభ్యులుగా చేరారు. ప్రతి గ్రూపుకు సంవత్సరంలో 100 రోజుల పని దినాలను కల్పిస్తున్నారు. పని తీరును కూడా మెరుగు పరుస్తున్నారు. ప్రతి లబ్ధిదారునికి గ్రామ స్థాయిలోనే బయోమెట్రిక్ స్మార్ట్ కార్డును జారీ చేశారు. కూలీల వేతనాలను వారి బ్యాంకు ఖాతాలు జమ చేస్తున్నారు. మధ్య వర్తుల ప్రమేయం లేకుండా ఐటి పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. రాష్ట్రంలోని 21,861 గ్రామ పంచాయితీలకు గాను బయోమెట్రిక్ స్మార్ట్ కార్డు ద్వారా 16,486 గ్రామాల్లోని కూలీలకు వేతనాలను అందచేస్తున్నారు. తపాలా కార్యాలయాల ద్వారా మరో 2322 గ్రామాల్లో వేతనాలను సక్రమంగా, సకాలంలో, పారదర్శకంగా చెల్లించే విధానం అమలులోకి తెచ్చారు. పథకం అమలులో కూలీలకు పని కల్పించడంతో పాటుగా 34 ఎకరాల బీడు భూములను సాగులోకి తెచ్చారు. 18131 మైనర్ టాంకులను పునరుద్ధరించారు. 25,048 గ్రామీణ రోడ్లను మెరుగుపరిచారు. ఫీల్డ్ ఫీడర్ ఛానల్స్‌ర్ 1.55 లక్షల కిలోమీటర్ల మేరకు అభివృద్ధి పరిచారు. దాదాపు 1.2 లక్షల చెరువులు, కుంటలు అభివృద్ధి పరిచారు. ఈ పనులు పూర్తి చేయడం ద్వారా సంవత్సర కాలంలోనే 26.5 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందారు. దాదాపు 8.56 లక్షల ఎకరాల భూములను సాగునీటిని అందించగలిగారు. రాష్ట్రంలోని 17,388 గ్రామాలు ప్రయోజనం పొందాయి. 460 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిల్వ చేయగలిగారు. కాలువల కింద 5.2 లక్షల ఎకరాలకు సాగు నీటిని సమకూర్చారు.

పేదరికంపై అధ్యయనం, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజల మదింపు చేయడంలో ఉపాధి హామీ పథకం దేశానికే తలమాణికంగా ముందుకు సాగుతుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన, వనరుల కల్పన, జీవన ప్రమాణాల పెంపులో పథకం ద్విగిణీకృతమైన సానుకూల ఫలితాలను ఇస్తుంది. గ్రామీణ కూలీలు పని దొరకదని బాదపడే రోజులను మరిపించింది. వలసలను పూర్తిగా నివారించింది. తమ పిల్లలను బడికి పంపించడానికి, ఆర్థికంగా ఎదిగేందుకు, జీవన ప్రమాణాలను పెంచేందుకు స్థిరమైన భరోసాను ఇవ్వగలుగుతుంది. భారత ప్రభుత్వం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 21 శాతం మంది పేదలు ఉన్నారు. ఈ పేదరికాన్ని మరో ఐదేళ్లలు 12 శాతానికి కుదించాలని భావిస్తోంది. గ్రామీణ పేదరికంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది.



వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న కూలీల స్థితిగతులు మార్చడానికి అనేక ఇతర పథకాల అమలును కూడా వేగవంతం చేసింది. రవాణా, విద్య, వైద్య సదుపాయాలను మెరుగు పరుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని అత్యధిక గ్రామాలకు రవాణా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సదుపాయం కల్పించింది. బడీడు పిల్లలు బడిలోనే ఉండే విధంగా పేద కుటుంబాలకు ప్రోత్సాహకాలను అందుబాటులోకి తెచ్చింది. మధ్యాహ్నం భోజన పథకం, పౌష్ఠికాహారం చిన్నారులకు చేరువ కావడంతో గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల సంఖ్య నానాటికి పెరిగిపోతుంది.

ప్రస్తుత రాష్ట్ర జనాభా 8.45 కోట్లు. అందులో గ్రామీణ జనాభా 5.63 కోట్లు. ఎస్టీలు 17.8, ఎస్సీలు 19.8, అక్షరాస్యత 67 శాతం వరకు నమోదయింది. గ్రామీణుల్లో 67 శాతం పేదరికంలోనే ఉన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంవత్సరాలుగా వివిధ పథకాలను అమలు పరుస్తున్నప్పటికీ వాటి ప్రయోజనాలు అర్హులకు చేర్చడంలో జరుగుతున్న పొరపాట్ల కారణంగానే పేదరికం నియంత్రణలోకి రావడం లేదని ప్రభుత్వాలు ఇప్పటికే గుర్తించాయి. ఇక మీదట పథకాల అమలులో లక్ష్యాలు, పారదర్శకత అత్యంత ప్రధానం అనే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. వేల కోట్లు వ్యయం చేస్తున్నప్పటికీ లక్షల సంఖ్యలో కూడా పేద కుటుంబాల జీవితాలు మెరుగు పడక పోవడానికి గల కారణాలను గుర్తించి కరవు కోరల్లో కూరుకుపోతున్న రైతులను ఆదుకొనేందుకు, దారిద్ర్యంలో మగ్గుతున్న గ్రామీణ నిరుపేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధి హామీ లాంటి మహోత్తర పథకాలను మరింత మెరుగుగా అమలు పర్చాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రమీణాభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల పెంపు, సాగునీటి వనరుల వృద్ధి, పారిశ్రామిక ప్రగతి, వనరుల కల్పన పై దృష్టి కేంద్రీకరించింది. విద్య, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక పథకాలను అమలు జరుపుతుంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం, రైతులకు ఆధునిక సేద్యం పై అవగాహన కల్పించడం, గ్రామీణ కూలీలను గుర్తించి వారి జీవనోపాధిని మెరుగు పర్చడం లాంటి చర్యలను వేగవంతం చేసింది. పేదల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులను అందిస్తోంది. విద్యార్థులకు ఉపకార వేతనాలను, బోదనా ఫీజులను వర్తింప చేస్తుంది. అర్హత కలిగిన ప్రతి విద్యార్థి ప్రభుత్వం నుండి ప్రయోజనం పొందే విధంగా పారదర్శక విధానం అమలు పరుస్తుంది. పారిశ్రామిక ప్రగతికి అన్ని ప్రాంతాలకు విస్తరింప చేస్తుంది. గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించడం, మార్కెటింగ్ సదుపాయం కల్పించడం, మౌలిక వనరులను వృద్ధి పర్చడం, ఉపాధి అవకాశాలను మెరుగు పర్చడం పై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది.

**- పంతంగి శంకర్, సీనియర్ జర్నలిస్టు, హైదరాబాద్.**



పాఠశాల పిల్లలకు కంప్యూటర్‌పై అవగాహన కల్గిస్తున్న తూర్పుగోదావరి జిల్లా గంగవరం మండలం ఆముదాలబంద భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.



వై.యస్.ఆర్. కడప జిల్లా కొప్పోలు గ్రామంలో అంగన్‌వాడి కేంద్రం వద్దనున్న గుంతలను ఇసుకతో పూడ్చుతున్న భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.



ఒరిస్సా నుండి విచ్చేసిన గ్రామీణాభివృద్ధి అధికారులతో సమావేశమైన రంగారెడ్డి జిల్లా బాకారం గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల



భారత్ నిర్మాణ్- పౌర సమాచార ఉత్సవంలో భాగంగా ప్రభుత్వ పథకాల పై ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించి, అనంతరం గురుకుల పాఠశాల ఆవరణలో పథకాలపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన ప్రదర్శనా స్థలంలో పాలు పంచుకున్న ఘట్‌కేసరి భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.







ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా స్లేట్ స్వచ్ఛంద సంస్థతో కలిసి ర్యాలీ నిర్వహించిన విజయనగరం జిల్లా బొండపల్లి మండల ముద్దూరు గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

Stha_Decpread.indd 2 02/12/13 3:41 PM





రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి రోడ్లపై ఉన్న గుంతల్ని మట్టితో నింపుతున్న పశ్చిమ గోదావరి జిల్లా , జంగారెడ్డి గూడెం మండలం , పంగిడి గూడెం గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.




బాలలదినోత్సవం సందర్భంగా పాఠశాల పిల్లలకు కాంపిటేషన్స్ నిర్వహించి బహుమతులు అందచేస్తున్న చిత్తూరు జిల్లా, నగరి మండలం, బగ్గఅగ్రహాం భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

# అపూర్వ విజయాలు





మూతబడిన బావిని శుభ్ర పరచి బ్లీచింగ్ పౌడరు మిశ్రమం చేస్తున్న నెల్లూరు జిల్లా , కావలి మండలం, గౌరవం గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.



గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి అపార్డు అధికారులతో చర్చిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం మండలం కొత్త లంక గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

Stha_Decpread.indd 3 02/12/13 3:41 PM




# కంప్యూటరీకరణ – పంచాయతీరాజ్ సంస్థలు – ఇ–పంచాయితీ మిషన్ మోడ్ ప్రాజెక్ట్

ప్రస్తుతం సమాచార వ్యవస్థను శాసిస్తున్న కంప్యూటర్ ఇంటర్నెట్ అనే సాంకేతిక సమాచార విప్లవాన్ని వినియోగించుకొని పంచాయితీరాజ్ సంస్థలను మరింత శక్తివంతంగా తయారు చేయడానికీ, సదరు సంస్థలలో పారదర్శకతనూ జవాబు దారీ తనాన్ని పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్‌లో 2005-06 సం॥రంలో ఇ - పంచాయత్స్ అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఇంటర్నెట్ ఆధారంగా గ్రామపంచాయతీలు ప్రజలకు అందిస్తున్న కొన్ని రకాల సేవలను కంప్యూటరీకరించుట కొరకు ఈ కార్యక్రమం నిర్దేశించబడినది. అందుకు గాను ముందుగా 475 గ్రామపంచాయతీలను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం క్రింద జనన, మరణాల నమోదు, యింటి పన్ను, లైసెన్సు ఫీజుల వసూళ్ళను ప్రాథమికంగా చేపట్టారు.

2008-09 సం॥రంలో ఈ కార్యక్రమాన్ని జాతీయ సాంకేతిక సమాచార సంస్థ (NIC), హైదరాబాద్ వారి సహాయంతో మరింతగా అభివృద్ధి పరచి 3 అంచెల్లోనూ వినియోగించే విధంగా క్రింది అంశాలను చేరుస్తూ తయారు చేసారు.

- పనుల పర్యవేక్షణ
- సమావేశము
- ఎన్నికైన ప్రజా ప్రతినిధుల సమాచారం
- ఉద్యోగుల వ్యక్తిగత వివరాలు
- వేలం పాటలు
- కోర్టు కేసులు, తనిఖీలు, సమాచార హక్కు చట్టం, దుర్వినియోగం కేసులు ఆడిట్ మరియు ఫిర్యాదుల పర్యవేక్షణకు సంబంధించిన MIS రిపోర్టులు.

• పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక లావాదేవీలకు సంబంధిచిన రిపోర్టులు

• ప్రావిడెంట్ ఫండ్

ఈ అంశాలన్నింటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏపి ఇన్ఫరేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ యొక్క పర్యవేక్షణ క్రింద అమలు చేస్తూ వచ్చింది. తదుపరి జనన, మరణ ధృవపత్రాల జారీని మీ సేవ కేంద్రాల ద్వారా అమలు చేస్తోంది. రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన మరిన్ని అప్లికేషన్‌లను కూడా మీ - సేవ కేంద్రాల ద్వారా నిర్వహించటానికి అవసరమైన చర్యలు చేపట్టబడుతున్నాయి.

దేశంలోని పంచాయతీరాజ్ సంస్థలలో ఇ. గవర్నెన్స్‌ను బలోపేతం చేయ్యాలనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ఇ. పంచాయత్ మిషన్ మోడ్ ప్రాజెక్టు (E-Panchayat MMP) ను పరిచయం చేసింది. ఈ ప్రాజెక్టు క్రింద 11 ముఖ్యమైన అప్లికేషన్‌లతో కూడిన పంచాయత్ ఎంటర్‌ప్రైజ్ సూట్ (PES) ను అభివృద్ధి చేసింది.

**11 ముఖ్యమైన అప్లికేషన్‌లు :**

1. లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ (LGD)
2. ఏరియా ప్రొఫైలర్
3. నేషనల్ పంచాయత్ పోర్టల్ (NPP)
4. ప్రియా సాఫ్ట్
5. ప్లాన్‌ప్లస్
6. యాక్షన్ సాఫ్ట్
7. నేషనల్ అసెట్ డైరెక్టరీ (NAD)
8. జియో గ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (GIS)
9. సర్వీస్ ప్లస్
10. సోషల్ ఆడిట్



11. ట్రైనింగ్ మాడ్యూల్

ఈ అప్లికేషన్‌లను మరింత సమర్థవంతంగా అమలు చేయటానికి రాష్ట్ర,జిల్లా స్థాయ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్లను ఏర్పాటు చేసారు.

రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజిమెంట్ యూనిట్‌లో ఈ దిగువ తెల్పిన 5 గురు సభ్యులుంటారు.

1. స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్
2. టెక్నాలజీ కన్సల్టెంట్
3. GIS ఎక్స్‌పర్ట్
4. అక్కౌంట్స్ ఎక్స్‌పర్ట్
5. ఆఫీస్ అసిస్టెంట్

ప్రతి జిల్లాలోను ఈ ప్రాజెక్టు అమలుకు పర్యవేక్షించడానికి డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మరియు అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్‌లలో కూడిన జిల్లా ప్రాజెక్ట్ మేనేజిమెంట్ యూనిట్ ఏర్పాటు చేయబడినది.

## ప్లాన్‌ప్లస్

**(http:planning online.gov.in)**

పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ మార్గ నిర్దేశంతో (NIC) అభివృద్ధి పరచిన సాఫ్ట్‌వేర్ ప్లాన్‌ప్లస్. వికేంద్రీకృత ప్రణాళిక రచనను సక్రమంగా మరింత సమర్థవంతంగా అమలు చేయుటకుగాను ఈ సాఫ్ట్‌వేర్ తయారు చేయబడినది. అవసరాల గుర్తింపు నుండి జిల్లా ప్రణాళికా కమిటీ నుండి తుది ఆమోదం పొందే వరకు గల మొత్తం కార్యక్రమం అంతా ఈ వెబ్ ఆధారిత సాఫ్ట్‌వేర్ గ్రహించి రిపోర్టులను అందిస్తుంది. అంతేకాకుండా వివిధ శాఖల ప్రణాళికలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్థాయిలలో గ్రహించి జాతీయ ప్రణాళికను రూపొందించడానికి కూడా ఉపయోగపడుతుంది.

**ముఖ్యాంశాలు :**

• వాడుక భాషలో వికేంద్రీకృత ప్రణాళికా రూపకల్పనను సులభతరం చేస్తుంది.

• ప్రణాళిక రూపకల్పన విధానాన్ని గ్రహిస్తుంది.

• వివిధ మూలాల నుండి అందుబాటులోనున్న నిధుల వివరాలను గ్రహించి ఒక చోట చేరుస్తుంది.

• జిల్లా సమీకృత ప్రణాళిక తయారీకి కావలసిన గ్రామీణ, పట్టణ ప్రణాళికలను ఒకచోట చేరుస్తుంది.

• ప్రణాళికామోదం పొందే క్రమంలో పూర్తి పారదర్శకతను తీసుకువస్తుంది.

- స్థాయి ఆధారిత అధికారాన్ని, ధృవీకరణ అధికారాన్ని కలుగజేస్తుంది.
- GIC మరియు గ్రాఫ్స్ తయారీకి సహాయపడే నిర్ణయాలను తీసుకోవడానికి ఉపయోగపడే ఒక పరికరంగా పనిచేస్తుంది.

### యాక్షన్ సాఫ్ట్

**(http : llreporting online.gov.in)**

ఇ-పంచాయతీ మిషన్ మోడ్ ప్రాజెక్టులో భాగంగా తయారు చేయబడిన పంచాయత్ ఎంటర్‌ప్రైజ్ సూట్ నందలి మాడ్యూల్సులో యాక్షన్ సాఫ్ట్ మాడ్యూల్ ఒకటి. జిల్లా ప్రణాళికా కమిటీ తుది ఆమోదం పొంది ప్లాన్‌ప్లన్ నందు పొందుపరచబడిన గ్రామీణ, పట్టణ ప్రణాళికలలో తెలుపబడిన పనుల తాలూకు ప్రగతిని పర్యవేక్షించుటకు, రికార్డు నిర్వహించుటకు ఈవెబ్ ఆధారిత సాఫ్ట్‌వేర్ నిర్దేశించబడినది. పనుల తాలూకు ఆర్థిక, భౌతిక ప్రగతిని సక్రమంగా నిర్వహించుటలో తోడ్పాటు నందిస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల క్రింద చేపడుతున్న పనుల కొరకు చేయబడుతున్న నిధుల ఖర్చును పర్యవేక్షించుటకు సహాయపడే ఒక పరికరంలా ఇది పనిచేస్తుంది.

**ముఖ్యాంశాలు**

- ప్లాన్‌ప్లస్‌తో కలిసి పనిచేస్తుంది.
- పనుల అమలు విధానాన్ని గ్రహిస్తుంది.
- పనుల అమలు తాలూకు ప్రగతిని వికేంద్రీకృత విధానంలో రిపోర్టు చేయుటకు తోడ్పాటు నందిస్తుంది.
- పనుల అమలు కాలంలో వివిధ ఆధారాల నుండి లభించిన నిధుల వివరాలను, ఖర్చును పరిశీలించటంతో పాటు, నిదులను ఒక చోట చేరుస్తుంది.
- పనుల ఆర్థిక, భౌతిక ప్రగతిని రిపోర్టు చేయుటకు గ్రామీణ, పట్టణ ప్రణాళికా యూనిట్లను ఒక చోట చేరుస్తుంది.



### ప్రియాసాఫ్ట్ (Priya Soft) -

Panchayat Raj Institutions Accounts software

http ://accountingonline.gov.in

పంచాయతీరాజ్ సంస్థలలో ఆర్థిక వ్యవహారాల నిర్వహణను సక్రమంగా నిర్వహించుటకు నిర్దేశించబడిన వెబ్ ఆధారిత సాఫ్ట్‌వేర్ ఈ అప్లికేషన్ పంచాయతీ రాజ్ సంస్థలను బలోపేతం చేయుటకు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించుటకు తద్వారా పంచాయతీరాజ్ సంస్థలపై విశ్వసనీయతను పెంపొందించటం కూడా ఈ అప్లికేషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఈ సాఫ్ట్‌వేర్‌పై పంచాయతీరాజ్ సంస్థల ఉద్యోగులకు శిక్షణ నిర్వహించడంతోపాటు ఈ అప్లికేషన్‌ను అమలు చేయుటకు చర్యలు కూడా తీసుకొనబడినవి.

### లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ

**(http://lgdirectory.gov.in) (LGD)**

ప్రస్తుతం భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ పాలన క్రింద 28 రాష్ట్ర ప్రభుత్వాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు మరియు 24500 స్థానిక ప్రభుత్వాలు వున్నాయి. స్థానిక సంస్థల అవసరాలను తీర్చటానికి చాలా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లను అభివృద్ధి చేసి విజయవంతంగా అమలు చేస్తున్నప్పటికీ, స్థానిక సంస్థల యొక్క అప్ టు డేట్ సమాచారాన్ని అందించటానికి కావలసిన సవివరమైన వెబ్‌సైట్ కాని, అప్లికేషన్ కాని లేదు స్థానిక సంస్థల అప్ టు డేట్ సమాచారాన్ని అందించటానికి నిర్దేశించబడినదే ఈ లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ అప్లికేషన్. క్రొత్త రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, జిల్లాలు, డివిజన్‌లు, గ్రామాలు, స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటు చేయుటకు, పేర్లు పెట్టుటకు బాధ్యత కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీని ఉపయోగిస్తాయి.

### నేషనల్ పంచాయత్ పోర్టల్ (NPP)

**(http://Panchayat Portals. gov.in)**

దేశంలోని ప్రతి పంచాయతీరాజ్ సంస్థకు విలక్షణమైన వెబ్ గుర్తింపును ఇస్తుంది. ఈ అప్లికేషన్ దేశంలోని జిల్లా పంచాయతీలు, మధ్యస్థాయి పంచాయతీలు, గ్రామ పంచాయతీలు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖల సంబంధించిన పోర్టల్స్‌ను ఉత్పత్తి చేస్తుంది. అంతేకాకుండా విషయ నిర్వహణను సులభతరం చేస్తూ ఎన్‌పిసి సైట్లు మధ్య మార్పిడికి తోడ్పాటు నందిస్తుంది. ప్రతి పంచాయతీరాజ్ సంస్థ యొక్క పోర్టల్ సమాచారం మరియు సేవలనందించటానికి, వివిధ (PES) అప్లికేషన్‌ల ద్వారా ఉత్పత్తి చేయబడిన నివేదికలను ప్రచురించ

టానికీ అనువైన ఒక విండోగా ఈ అప్లికేషన్ ఉపయోగపడుతుంది.

### ఏరియా ప్రొఫైలర్

**(http://araprofiler.gov.in)**

స్థానిక సంస్థలకు సంబంధించిన సాంఘిక, ఆర్థిక సమాచారం, భౌగోళిక సమాభాగం, ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు, రోడ్లు, భవనాలు, ఎన్నికలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ సంస్థలలో పనిచేయుచున్న ఉద్యోగులకు సంబంధించిన మొత్తం వివరాలను నిర్వహించుటకు అవసరమైన రికార్డులను రూపొందించుటకు ఈ అప్లికేషన్ తోడ్పాటునందిస్తుంది. ఇతర ఇ-PRI అప్లికేషన్లను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి అవసరమైన సమాచారాన్ని అందించటంతోపాటు ఏరియాప్రొఫైలర్ ఒక కేంద్రీకృత డేటా బేస్‌గా పనిచేస్తుంది.

**ముఖ్యాంశాలు :**

- స్థానిక సంస్థల పరిధిలోని ఆర్థిక, సామాజిక అంశాలు, అవస్థాపనా సౌకర్యాలు, పర్యాటక ప్రదేశాలు, ప్రక్క స్థానిక సంస్థల వివరాలను అందించటంలో సహాయపడుతుంది.
- గ్రామ పంచాయతీ పరిధిలోని కుటుంబ రికార్డును నిర్వహించుటకు, ముఖ్యమైన అంశాల ఆధారంగా భౌగోళిక పరిస్థితులను పరిశీలించటానికి ఉపయోగపడుతుంది.
- రాష్ట్ర స్థాయి సాధారణ ఎన్నికలు, ఉపఎన్నికల విధానాన్ని నిర్వహించటంలో సహాయపడుతుంది.
- BSLLD డేటా సెట్లను రికార్డు చేయుటంలోను, నిర్వహించటంలోనూ సహాయకారిగా ఉంటుంది.

### నేషనల్ అసెట్ డైరెక్టరీ

**(NAD) (http : // assetdircetory.gov.in)**

గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు, వివిధ శాఖలు ఏర్పాటు చేసుకున్న, వారి అధికార నియంత్రణ క్రింద నున్న ఆస్తుల వివరాలను నిర్వహించటానికి అవసరమైన భాండాగారంలా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఆస్తుల సక్రమ నిర్వహణకు, సమర్థవంతంగా ఉపయోగించుకోవటానికీ వీలుగా ఒక్కొక్క ఆస్తికి వాటి ప్రత్యేకతను తెలియజేసే విధంగా ఒక్కో కోడ్‌ను కేటాయిస్తారు.

**ముఖ్యాంశాలు :**

- వివిధ పథకాల క్రింద లభ్యమౌతున్న వివిధ నిధులను ఒకచోట చేర్చి సక్రమమైన ప్రణాళిక తయారు చేసుకొనుటకు, గ్రామీణ, పట్టణస్థానిక సంస్థలు, వివిధ శాఖలకు చెందిన ఆస్తులకు సంబంధించిన రికార్డును నిర్వహించుటకు ఉపయోగపడుతుంది.
- ఒక ఆస్తి యొక్క జీవితకాలంలో జరిగిన మార్పులు, చేర్పులను సంగ్రహించి నిర్వహిస్తుంది.
- ఆస్తులకు సంబంధించిన వివిధ రిపోర్టులను ఉత్పత్తి చేస్తుంది.
- (PES) అప్లికేషన్స్‌లోని ఇతర మాడ్యుల్స్‌కు కూడా లోబడి పనిచేస్తుంది.
- వాడుకభాషలో కూడా ప్రజలు ఈ అప్లికేషన్‌ను ఉపయోగించే అవకాశముంది.

### సర్వీస్‌ప్లస్

**(http : // serivceonline.gov.in)**

ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధసేవలను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మరింత త్వరితంగా అందించటానికి నిర్దేశించబడినదే సర్వీస్ ప్లస్ అప్లికేషన్.

భారతప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక ప్రభుత్వాలు తమ తమ స్థాయి ప్రజలకు లబ్ధి చేకూర్చటానికి అందిస్తున్న G2C (ప్రభుత్వం నుండి ప్రజలకు) (Government to citizens) మరియు (G2B) ప్రభుత్వం నుండి వ్యాపారానికి) (Government to Business) సేవలను మరింత సమర్థవంతంగా ఈ అప్లికేషన్ ద్వారా అందించవచ్చు యిప్పటి వరకు అందిస్తు సేవలు ప్రజల అవసరాలకు తగినవి లేదా శాసనపరమైన సర్వీస్‌ప్లస్ క్రింద ప్రభుత్వాలు అందించే సేవలను ఈ దిగువ తెల్పిన విధంగా వర్గీకరించవచ్చును.

- శాసన పరమైనవి
- నిర్బంధించబడినవి
- అభివృద్ధి పరమైనవి.
- వినియోగదారులకు అవసరమైన సేవలు.

ఈ వెబ్ ఆధారిత అప్లికేషన్ ఏసేవైనా, ఎక్కడైనా, ఏస్థాయిలోని ప్రభుత్వం ద్వారా నైనా అనే నినాదం ఆధారంగా పనిచేస్తుంది. అంతేకాకుండా స్థానిక అవసరాలకు తగినట్లుగా ప్రజలకు అందించే సేవలను నిర్ణయించే అధికారం ఈ అప్లికేషన్ అడ్మినిస్ట్రేటర్‌కు కల్పిస్తుంది.

### సోషల్ ఆడిట్

**(http : // Social audit.gov.in)**

ఈ అప్లికేషన్ క్రింద వివిధ పథకాలను సామాజిక తనిఖీ నిర్వహించటంతో పాటు, ఆడిట్ నివేదికలను సమర్పించటం వరకు గల కార్యక్రమంలో ఉపయోగపడుతుంది. ఈ అప్లికేషన్ పంచాయతీలు వివిధ స్కీముల క్రింద చేపట్టిన పనులను కొలవటం, తనిఖీ చేయటం, అర్థం చేసుకోవడానికి ఉపయోగపడటమే కాక సంబంధిత పంచాయతీల సామాజిక పనితీరును పెంపొందించటానికి ఉపయోగపడుతుంది.

**- జి. సత్యవాణి, ఇ.ఒ.పి. & ఆర్.డి.**

# పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం



**ప్రజా మన్నన పొందుతున్న భారత్ నిర్మాణ్ వాలంటీర్ల సేవా కార్యక్రమాలు కీ-క్యాప్‌లో భాగంగా వై.యస్.ఆర్. జిల్లా, కొప్పోలు గ్రామంలో భారత నిర్మాణ్ వాలంటీర్ల బృందం ద్వారా తమ గ్రామ అభివృద్ధి సేవలో అమలవుతున్న సేవా కార్యక్రమాలు ప్రజా మన్ననలు పొందింది.**

పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమ సందర్భంగా కొప్పోలు గ్రామ ప్రజలు, అధికారులు, కొప్పోలు గ్రామ పంచాయతీ, భారత నిర్మాణ వాలంటీర్ బృందం సభ్యులు అందరు మరియు శ్రీ ఏ.వి.సురేష్ కుమార్, జిల్లా శిక్షణా మేనేజర్, జిల్లాప్రజా పరిషత్, కడప మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామంలోని వసతి గృహాలు వెనుక వైపు గల ముళ్లపొదలను, కంపచెట్లను పూర్తిగా తొలగించడం జరిగినది. అంగన్ వాడీ కేంద్రం వద్ద గల గుంతలను 10 ట్రాలీల ద్వారా ఇసుకను నింపి వెయ్యడం జరిగింది. బి.సి.మరియు యస్.సి. కాలనీలలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలోని చెత్తకుప్పలను తొలగించడం జరిగింది. ఇంటిలోని వ్యర్థపదార్థాలను, చెత్తను వేరు వేరుగా గ్రామంలోని సేకరించి గ్రామంలో దూరంగా వున్న ప్రదేశంలో వేసి కాల్చివేయడం జరిగింది.



కొప్పోలు గ్రామ ప్రజలు, భారత నిర్మాణ్ వాలంటీర్ బృందం సభ్యులు అందరూ హాజరై తమ గ్రామాన్ని పారిశుధ్యరహితంగా వుంచుకొందాం అని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందరి సమక్షంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా భారత నిర్మాణ వాలంటీర్ బృందం సభ్యులు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి ప్లాస్టిక్ కవర్ల మీద ప్రజలకు సులభమైన రీతిలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ బృంద నాయకుడు ధన కొండయ్య మరియు 20 మంది వాలంటీర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**- ఏ.పి.సురేష్ కుమార్, డి.టి.ఎం.**
**వై.ఎస్.ఆర్. కడప జిల్లా**

# 'ఉపాధిహామీ' ద్వారా పేదల ఆర్థిక స్థితి మెరుగు

**భారతదేశం బహుముఖ సంస్కృతికి, కులాలకు, భాషలకు బహువిజ్ఞాన సంపదలకు నిలయం. దేశం నలుమూల వనరులు ఉన్నా అందరికి అందుబాటులోకి రాలేదు. పశ్చిమదేశాల సంస్కృతిలో సంబంధాలు పెంచుకొన్నా మన కులవ్యస్థ, వృత్తులలో మార్పు రాలేదు. ఇంగ్లీషు విద్య, విదేశి సంస్కృతులతో సంబంధాలున్నా దేశీయ పద్ధతుల్లో మార్పురాలేదు కదా కులవ్యవస్థ మరింత గట్టి పడింది. విభేదాలు బాగా పెరిగాయి.**

**వ్యవస్థలలో ఏ విధమైన మార్పులు రాలేదు. కారణం మన సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు మరింత గట్టిపడింది. పేదరికం నిర్మూలన పేపర్లకు మాత్రమే  పరిమితమై అనేక మంది కనీస అవసరాలకు నోచుకోలేదు.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య 60 సంవత్సరాల అనంతరం కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం. రాష్ట్రాలలో స్థానిక ప్రభుత్వాల మధ్య సమన్వయం లేక పేదలకు ఆదుకొనేవారు కరువయ్యారు. అందువలన కేంద్ర ప్రభుత్వం తన పూర్తి నిధులతో పేదరికపు దిగువనున్న పేదలను సంవత్సరంలో కనీసం వంద రోజులు ఉపాధి కల్పించాలని నిర్ణయించింది. దేశంలో ఉన్న పలుపథకాలను సమన్వయం చేసి ఎమ్‌జిఎస్‌ఆర్‌ఇజిఎస్‌ను ప్రవేశపెట్టింది.

అంతకుముందు 1991లో సంస్కరణలు అమలులో పేదలను ఆదుకొనేందుకు పథకాలున్నా అవి అమలు కావడం లేదు. సంక్షేమ కార్యక్రమాలను అనేకం కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ నాయకత్వంలో ఐక్య ప్రగతిశీల కూటమి (యుపిఎ)1 విద్యాహక్కు, మధ్యాహ్న భోజన పథకం, మానవ హక్కుల సంఘాలు, సమాచార హక్కులు కల్పించి ప్రజలను సాధికారికతవైపు నడిపించింది. అదే విధంగా యుపిఎ2 ప్రభుత్వం ఆరోగ్యమిషన్ ద్వారా ప్రజలకు ఆరోగ్యసౌకర్యాలు కల్పించడం, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కిలోబియ్యం రూపాయికి, కిలోగోధుమలు రెండు రూపాయలకు పేదలకు పంపిణీచేయడం పేదలకు పౌష్టికాహారం సరఫరా ద్వారా ఆకలిచావులను అరికట్టేందుకు కృషి చేయడమేకాక ప్రతి కుటుంబంలో బిపిఎల్ గ్రూపుల వారికి ఒక వ్యక్తికి 100 రోజులు పని కల్పించి రోజుకు వేతనం 147 రూపాయలను వేతనంగా చెల్లించే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి గ్యారంటీ హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి దేశంలోని రాష్ట్రాలకు లక్షా యాభైవేల కోట్ల వరకు కేంద్రం ప్రత్యక్ష నిధులను మంజూరు చేస్తుంది.

మన రాష్ట్రానికి అదృష్టం కొద్దీ ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్‌ఎ వృద్యాప్య పెన్షన్ పథకం రాజీవ్ కిరణాలు యువతకు ఉద్యోగాలు కల్పన మన రాష్ట్రం నుండే ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్, యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీలు 2006, 2009లలో ప్రారంభించారు. దానితో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని లక్షలకోట్ల నిధులు అందాయి.

ఎమ్‌జిఎస్‌ఆర్‌ఇజి ఎస్‌ఎ పథకం అమలు చేయడం వలన పేదల కడుపు నిండడమే కాక వారిలో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగింది. దానితో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో అమలు చేసి దేశంలోనే ప్రథమరాష్ట్రంగా పేరునుగడించింది.

ఈ ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్‌ఎ పథకం ద్వారా ప్రతి పేదవాని బతుకుల్లో భరోసాను నింపింది. కూలిపని దొరకలేదు వస్తులుండాలి అనే చింత





Sthanika_Color_Dec13.indd 18 02/12/13 3:47 PM

తప్పింది. కూలికి ఒక రోజు వెళ్ళి పని చేస్తే 300 రూపాయలు దొరికిన కిలో బియ్యం రెండు రూపాయలకు, 15 కేజీల బియ్యం ఇస్తున్నారు. తమ పిల్లలను పాఠశాలలో చేర్పించితే మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడిల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం లభిస్తుంది. పేదలు, దళితలు కుటుంబాలలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే జాతీయ ఆరోగ్యమిషన్ విధులతో ప్రభుత్వమే 108, 104 అంబులెన్సుల ద్వారా ఆస్పత్రులలో బిపిఎల్ తెల్లకార్డు మీద ప్రత్యేక సదుపాయాలతో పాటు ఉచితంగా అందచేస్తున్నారు.

గ్రామాలలో ఉన్న ఉమ్మడి వసతులైన చెరువులను త్రవ్వడం, మరమ్మత్తులు చేయడం, నూతులు త్వవడం పూడికలు తీయడం కాలువలు మర్మత్తులు చేయడం, పూడికలు తీసి మంచినీటి శాశ్వత సదుపాయాలను కల్పించుకొని గ్రామంలో తాగునీటి సమస్యకు ఎమ్‌జిఎస్‌ఆర్‌ఇజిఎస్‌ఎ పథకం శాశ్వత పరిష్కారాన్ని చూపింది.

అదేవిధంగా పేదలంత భూములుగా మలచుకోవడం, పండ్లతోట పథకంను వృద్ధి చేయడం, వాటర్‌షెడ్ మేనేజ్ మెంట్ ద్వారా తాగునీరు కాల్వలను ఏర్పాటు చేయడం, ఎత్తిపోతల పథకాలను ప్రారంభించి శాశ్వతంగా వ్యవసాయ భూములుగా మార్చడం తదితర ఎన్నో పనులను ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్‌ఎ పథకం ద్వారా పొందుతున్నారు.

ఈ పథకం ద్వారా బిపిఎల్ కూలీలు బ్యాంకులు, తపాల శాఖల అకౌంట్స్ ద్వారా చెల్లింపులు పొందుతున్నారు. పనుల కాలంలో కూలీలు ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్‌ఎ వలన దొరకడం లేదు. దానితో వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పనులు చేయడం ఖర్చు ఎక్కువై సరైన అదాయం రాక అప్పులు పాలవుతున్నారని ఆత్మహత్యలకు రైతులు గురవుతున్నారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

యజమానులు, భూస్వాములు చేయడం పెరిగిందంటున్నారు. ఎమ్‌జిఎస్‌ఆర్‌ఇజిఎస్‌ఎ వలన గౌరవంగా కూలిపనులు చేసుకోవడానికి పేదలకు, దళితులకు, మహిళలకు, పేద మహిళలకు సవాళ్ళను ఎదర్కొని నిలబడి ఉపాధి పొందగలిగేందుకు ఈ పథకం వెసులుబాటు కల్పిస్తుంది.

*- సి.ఎం.పి.*



# స్థానిక పాలనలో ప్రజల భాగస్వామ్యంను పెంచాలి

**స్థానిక పాలనలో సర్పంచులు భాగస్వామ్యం పెంచేందుకు వారికి రాజ్యాంగం కల్పించిన సూత్రాలు, బాధ్యతలు తెలియచెబుతూ వారిని ప్రజావసారాలు తీర్చేందుకు కావలసిన శిక్షణను సర్పంచులకు మొదట్లోనే ఇస్తున్నాం. కనుక వారిని మరింత బాధ్యులుగా చేసేందుకు ఎం.ఓ.టి.ఎస్. జిల్లా శిక్షణా సంస్థల వారు కృషి చేయాలని పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ వి. నాగిరెడ్డి ఐ.ఎ.ఎస్. చెప్పారు. కాళహస్తీ ఇ.టి.సి. ప్రాంత ఎం.ఓ.టి.ఎస్. సభ్యులకు శిక్షణను నవంబరు 5 నుండి 9 వరకు ఎ.ఎం.ఆర్. -అపార్డ్‌లో నిర్వహించారు.**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న శ్రీ వి. నాగిరెడ్డి, ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ, జిల్లా శిక్షణా మండళ్ళు ట్రెయినర్స్ శ్రద్ధ తీసుకోని సర్పంచులు, వార్డు సభ్యులు నీతి నిజాయితీలతో పని చేయటానికి ప్రోత్సహించాలని కోరారు. ఈ ఎన్నికలలో విద్యావంతులైన యువతీ యువకులు సర్పంచులుగా ఎన్నికయ్యారు కనుక వారిని కార్యోన్ముఖులుగా చేసేందుకు గట్టిగా కృషి చేయాలని సూచించారు. ఎం.ఓ.టి. శిక్షణను ఫలదాయకంగా చేయాలని శ్రీ నాగిరెడ్డి ఆదేశించారు.

ఎ.ఎం.ఆర్.-అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ, గ్రామాలలో ముఖ్య సమస్యలైన త్రాగునీరు, పారిశుధ్యపు నిధులను సమకూర్చుకొనడం తదితర విషయాలను సర్పంచులకు, వార్డు మెంబర్లకు తెలిసేవిధంగా చెప్పాలని అన్నారు.

సర్పంచులను గ్రామ సభ నిర్వహణ ద్వారా కార్యోన్ముఖులుగా తీర్చిదిద్ది గ్రామీణుల సమస్యలను తీర్చిదిద్దే విధంగా వారిని మోటివేట్ చేయాలన్నారు. గ్రామాలలో భూముల పరిరక్షణకు తీర్చిదిద్దేలా చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎక్స్-ఎం.పి. శ్రీ సోలిపేట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గ్రామ సచివాలయం పేరుతో సర్పంచ్ కార్యాలయాలు పనిచేయాలని సూచించారు. ఈ ఎం.ఓ.టి.ఎస్. శిక్షణా కార్యక్రమంలో 60 మంది 5 రోజులు వివిధ విషయాల మీద శిక్షణను అపార్డులో పొంది వీరు వెళ్ళి జిల్లా మండల హెడ్ క్వార్టర్స్‌లో సర్పంచులకు, వార్డు మెంబర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. తద్వార స్థానిక పాలన లక్ష్యాలను నెరవేర్చేందుకు వీలుంటుంది.

*- సి.ఎం.పి.*



Sthanika_Color_Dec13.indd 19 02/12/13 3:47 PM



ఇగ్నో మరియు అపార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న డిప్లామా ఇన్ వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ కోర్సు పై అపార్డ్‌లో శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడుతున్న అపార్డ్ - సి.డి.ఎస్ డైరెక్టర్ జనరల్ శ్రీ కె. చంద్రమౌళి ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)



ది. 6-8 నవంబర్ 2013 వరకూ అపార్డ్ లో జరిగిన పంచాయితీ రాజ్ ఇంజినీర్లకు ఇంటిగ్రేటెడ్ పార్టిసిపేటివ్ డిసెంట్రలైజేషన్ ప్లానింగ్ పై జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా॥ సి. నాగరాజు



ది. 15-11-2013 తేదిన ప్రపంచ బ్యాంకు తరుపున మహారాష్ట్ర ఎస్.పి. జైన్ ఆఫ్ మేనేజ్‌మెంట్ & రిసెర్చ్ సంస్థ నుండి విచ్చేసిన బృంద సభ్యులకు అపార్డ్ ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలు గూర్చి వివరిస్తున్న అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని

Regd. No. HSE/929/2011-2013 Sthanika Palana RNI No. APTEL/27888/2009
No. AP/HSE-03/WPP/2013-2014



# క్రిస్మస్ శుభాకాంక్షలు

తాజా సమాచారం కోసం www.apard.gov.in
మరియు YouTube facebook లను దర్శించండి.
టోల్ ఫ్రీ నెం.: 1800 425 7070